ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

4-11-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 273 పేజీలు: 10+4 వెల: 6.50


పరిశోధనలే దేశ భవిష్యత్తు: ప్రధాని మోడీ

పాకిస్థాన్ అణ్వాయుధాలను పరీక్షిస్తోంది!: ట్రంప్

5లో

# 20 వేల కోట్ల పెట్టుబడులు



సోమవారం లండన్‌లో హిందుజా కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంటున్న దృశ్యం

## ముందుకొచ్చిన హిందుజా గ్రూప్

సిఎం చంద్రబాబు సమక్షంలో ఏపి ప్రభుత్వంతో ఎంవోయు

విశాఖలో పవర్ ప్లాంట్ సామర్థ్యం మరో 1600 మెగావాట్ల ఉత్పత్తికి పెంపు

రాయలసీమలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల ఏర్పాట్లు

కృష్ణాజిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్ ఏర్పాటు

**విజయవాడ, నవంబరు 3, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో వివిధ రంగాల్లో పెట్టుబడులకు హిందుజా గ్రూప్ పెట్టుబడులకు ముందుకు వచ్చింది. లండన్‌లో వ్యక్తిగత పర్యటన నిమిత్తం వెళ్లిన సిఎం చంద్రబాబు మరో వైపు ఎపికి పెట్టుబడులను ఆకర్షించే దిశలో అక్కడి పారిశ్రామిక వేత్తలతో విస్తృతంగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో ఆయన హిందుజా గ్రూప్ భారత చైర్మన్ అశోక్ హిందుజా, యూరప్‌లోని హిందుజా గ్రూప్ చైర్మన్ ప్రకాశ్ హిందుజా, హిందుజా రెన్యువబుల్స్ ఫౌండర్ శోమ్ హిందుజాలతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. రాష్ట్రంలో బలీయంగా ఉన్న ఉపరితల, రోడ్డు రవాణా, సముద్రయాన వ్యవస్థలను గురించి వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో ఎపిలో అందు బాటులోకి వస్తున్న విమానాశ్రయాలు, ప్రస్తుతం ఉన్న ఎయిర్‌పోర్టులు గురించి తెలిపారు. రహదారి రవాణా వ్యవస్థల గురించి వివరించారు. పోర్టుల అభివృద్ధిని గురించి వివరించారు. రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇతరంశాలపై వారికి వివరించారు. ఈ నేపథ్యంలో ఎపిలో >>2

## లండన్ ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో సిఎం భేటీ

రాష్ట్రంలో రెండు భారీ పరిశ్రమలకు ఈ నెలలో శంకుస్థాపన 2లో

## నెత్తురోడిన రోడ్లు



బాపట్ల జిల్లా కర్లపాలెం వద్ద కారు, లారీ ఢీ

నలుగురు దుర్మరణం, ఇద్దరికి గాయాలు

మృతులంతా ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు బంధువులే

**కర్లపాలెం,నవంబరు 3,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం సత్యవతి పేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు ఇరువురి తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. నరసాపూర్ నుంచి బాపట్ల వైపు వస్తున్న లారీని బాపట్ల నుంచి కర్లపాలెం వస్తున్న కార్ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మొత్తం నలుగురు వ్యక్తులు చనిపోగా ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. కర్లపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాసన సభ్యుని కుమార్తె పెళ్ళి సందర్భంగా నిర్వహించిన వేడుకల కార్యక్రమానికి హాజరై తిరిగి వెళుతూ ఉండగా సత్యవతి పేట వద్ద కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కర్లపాలెంకు చెందిన బేతాళం బలరామరాజు(65), ఆయన భార్య బేతాళం లక్ష్మీ(60), బలరామరాజు వీపరాలు గాదిరాజు పుష్పవతి (60). ముదుచారి శ్రీనివాసరాజు (54) అక్కడికక్కడే మృతి చెందారు వీరితో పాటు >>2

## చేవెళ్లవద్ద బస్సును ఢీకొన్న టిప్పర్





19 మంది మృతి, 20 మందికి పైగా గాయాలు

మృతుల్లో శిశువుతో సహా 10 మంది మహిళలు

రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం

ఎక్స్‌గ్రేషియా ప్రకటన

*అమ్మా వెళ్లొస్తా... నాన్న వెళ్తున్నా... ఇవే ఆ చిన్నారుల చివరి మాటలు... భేటీ... పాప జాగ్రత్త... ఇవే వాళ్ల ఆఖరి పలుకులు... చివరి చూపులు... అమ్మా చదువుకోవాలి... ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నాయి... వెళ్లొస్తానంటూ చెప్పిన ఆ కూతుళ్ల మాటలు ఆగిపోయాయి. ప్రేమానురాగాలతో భర్తను చూస్తాననే ఆశతో బయలుదేరిన మహిళ... మెట్టినింటికి చేరకుండానే ప్రాణాలు కోల్పోయింది. భార్యను ఆస్పత్రికి తీసుకెళ్తూ దంపతులు కన్నుమూశారు. ఇలా ఎన్నో ఆశలతో బయలుదేరి ప్రయాణికులు గమ్యం చేరకుండానే అనంత లోకాలకు వెళ్లిపోయారు. సోమవారం ఉదయం చేవెళ్ల రహదారిపై ఆర్‌టిసిబస్సు, టిప్పర్ ఢీకొన్న ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతులది ఒక్కొక్కరిది ఒక్కో గాధ. అంతా క్షేమం అనుకున్న సమయంలో బస్సు ప్రమాద సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబీకులు కన్నీరుమున్నీరయ్యారు.*

వివరాలు '8'లో



## జైపూర్‌లో టిప్పర్ బీభత్సం 2లో

పార్క్ చేసిన వాహనాలపై దూసుకెళ్లిన వైనం

14 మంది దుర్మరణం

50 మందికి పైగా గాయాలు



## ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా బొజ్జిరెడ్డి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ (ఎస్‌టి)ఛైర్మన్, మెంబర్లను నియమించింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం జిఒఆర్‌టి నెంబరు 155ను విడుదల చేసింది. కమిషన్ ఛైర్మన్‌గా రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన సొల్ల బొజ్జిరెడ్డిని నియమించారు. మెంబర్లుగా గొర్లె సునీత(రంపచోడవరం ఎస్‌టి), కద్రకమల్లేశ్వరరావు (కురుపాం), కాకిలక్ష్మీ (రంపచోడవరం), సాయిరాంకిల్లో (అరకువ్యాలీ) పి.వెంకటప్ప (గుంతకల్లు) నియమించారు. వీరందరూ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రెండేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు.

## జోగి బ్రదర్స్‌కు 13 వరకు రిమాండ్

నెల్లూరు జైలుకు తరలింపు

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో అరెస్ట్ అయిన మాజీ మంత్రి జోగి రమేష్‌కు న్యాయస్థానం ఈ నెల 13 వరకు రిమాండును విధించింది. రమేష్‌తో పాటు ఆయన సోదరుడు జోగి రాముకు కూడా న్యాయమూర్తి రిమాండు విధించారు. జోగి రమేష్, రామును పోలీసులు విజయవాడ జైలుకు తరలించారు. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తూర్పు ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో జోగి రమేష్‌ను సుమారు 12 గంటల పాటు సిట్ అధికారులు విచారిం >>2

# విశాఖ సమ్మిట్‌పై గంపెడాశలు

- రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలకు అవకాశాలు
- 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు వస్తున్నారు
- డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్ వల్లే భారీ పరిశ్రమల రాక
- విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసిపి... అన్నీ ప్రజల ముందు ఉంచుతున్నాం
- సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ సన్నాహక చర్యలపై మంత్రి లోకేష్



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

**అమరావతి, నవంబరు 3 ప్రభాతవార్త:** విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతోన్నాం. ఈ సదస్సులో పెద్దఎత్తున పెట్టుబడి చర్చలు జరుగుతాయి. పారిశ్రామికవేత్తలతో పాటు పాలసీ మేకర్లు హాజరై రాబోయే పదేళ్లలో పారిశ్రామిక రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి, అందులో భారత్, ఆంధ్రప్రదేశ్ పాత్ర ఏమిటి అనే అంశాలపై విస్తృతమైన చర్చలు జరుగుతాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ -2025 సన్నాహక ఏర్పాట్లపై మంత్రి లోకేష్ ఉన్నతస్థాయి సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎక్సైజ్, గనుల శాఖల మంత్రి కొల్లు రవీంద్ర, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... పార్టనర్ షిప్ సమ్మిట్‌కు నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్, అశ్వనీ వైష్టవ్ లాంటి కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు. ఇప్పటివరకు 45దేశాల నుంచి 300 మంది వివిధ రంగాల ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు వస్తున్నట్లు మాకు సమాచారంఉంది. సమ్మిట్‌లో 12 మల్టీ లాటరల్ ఆర్గనైజేషన్స్, 72 మంది ఇంటర్నేషనల్ స్పీకర్స్ పాల్గొంటారు. 48 స్పీకింగ్ సెషన్స్‌లో సెక్టార్లవారీగా వివిధ అంశాలపై విస్తృతంగా చర్చలు జరుపుతాం. ఈసారి పార్టనర్ షిప్ సమ్మిట్‌లో 410 ఎంవోయూలపై సంతకం చేయబోతున్నాం. వీటిద్వారా రూ.9.8లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5లక్షల ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాల వల్లే పరిశ్రమల రాక**

ఆంధ్రప్రదేశ్‌లో అవలంభిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే కంపెనీలు తమ పెట్టుబడులకు ఏపీని ఎంచుకుంటున్నాయి. పక్క రాష్ట్రాలు కూడా పోటీపడి ఇన్సెంటివ్స్ ఇస్తున్నా ఏపీ వైపు మొగ్గుచూపడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలే కారణం. టిసిఎస్, ప్రీమియర్ ఎనర్జీ, రెన్యుపవర్ వంటి భారీ కంపెనీలు అందువల్లే క్యూ కట్టాయి. ఏపీలో అద్భుతమైన సీ కోస్ట్ లైన్ ఉంది. గ్రాండ్ కానియన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన గండికోట ఉంది. సమర్థవంతమైన టాలెంట్ పూల్, పోర్టు లాజిస్టిక్ లింకేజి ఉంది. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తున్నాం. పర్యాటక రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి.

**అభివృద్ధి వికేంద్రీకరణే మా లక్ష్యం**

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వ లక్ష్యం అభివృద్ధి వికేంద్రీకరణ. క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిసారించాం. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం. అందుకు అనుగుణంగానే >>2



సోమవారం తాడేపల్లిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

## ధాన్యం కొనుగోలు షురూ!

తాడేపల్లిగూడెంలో ప్రారంభం

51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

కౌలు రైతులకు నూరు శాతం సబ్సిడీపై 50వేల తార్పాలిన్లు ఉచితంగా అందజేస్తాం

అభివృద్ధి, సంక్షేమం రెండు జరగాల్సిందే: మంత్రి నాదెండ్ల

**తాడేపల్లిగూడెం, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 51లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాందేడ్ల మనోహర్ వెల్లడించారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులో రాష్ట్రంలోనే మొట్ట మొదటి ఖరీఫ్‌ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులను నూటికి నూరు శాతం ఆదుకుంటామని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. కౌలు రైతులకు నూరు శాతం సబ్సిడీపై 50 వేల తార్పాలిన్లను ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు.

ఇప్పటికే అవసరమైన గన్ని బ్యాగులను సిద్ధం చేయడం జరిగిందని, ఎక్కడ గన్ని బ్యాగులు కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించేందుకు 34 వేల వాహనాలను ఏర్పాటు >>2



## అనిల్ అంబానీకి ఇడి షాక్

ఇల్లుతోపాటు రూ. 3,084 కోట్ల ఆస్తులు జప్తు

మనీ లాండరింగ్ కేసులో చర్య

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ప్రముఖ పారిశ్రామిక వేత్త అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) గట్టిషాక్ ఇచ్చింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్ఎఫ్ఎల్), రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌సిఎఫ్ఎల్) సంస్థల్లో ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారన్న ఆరోపణలతో ముడి >>2

## ఏనుగుల బెడద నివారణకు

# ఎఐ ఆధారిత వ్యవస్థ



చిత్తూరు జిల్లాలో సౌర శక్తి సాయంతోఏర్పాటుచేసిన ఎఐ ఆధారిత వ్యవస్థ

చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు

పంటల నష్టం నివారించడం లో కీలక పాత్ర

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వెల్లడి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** సౌరశక్తి సాయంతో పనిచేస్తూ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతోపాటు ఏనుగులని స్వల్పంగా భయపెట్టి సహజ సిద్ధమైన నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. పంటలను ధ్వంసచేస్తున్న ఏనుగుల తాకిడిని తట్టుకునేందుకు చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ఎఐ ఆధారితమై ఉంటుందని వివరించారు. ఇప్పటికే అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను ఎపికి తీసుకువచ్చామని గుర్తుచేశారు. ఇప్పటికే పలు సందర్భాల్లో గ్రామాల్లోకి చొరబడిన అడవి ఏనుగులను కుంకీలు విజయవంతంగా, సురక్షితంగా అడవిలోకి మళ్లించాయని చెప్పుకొచ్చారు పవన్ కల్యాణ్. ఏనుగుల బెడద నుంచి సరిహద్దు గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించే చర్యలను మరింత ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), మిషన్ లెర్నింగ్ విధానంతో పని చేసే సరికొత్త వ్యవస్థను ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈవ్యవస్థ ఏనుగుల సంచా >>2



## 20న తిరుమలకు రాష్ట్రపతి ముర్ము

**తిరుమల, నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి దర్శనార్థం ఈనెల 20న విచ్చేస్తున్నారు. రెండురోజుల పర్యటనలో భాగంగా ఆమె తొలుత 20వతేదీ సాయంత్రం తిరుచానూరు పద్మావతిఅమ్మవారిని దర్శించుకుంటారు. 21న ఉదయం తిరుమలేశుని సేవలో పాల్గొంటారు. రాష్ట్రపతి పర్యటనతో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపడుతోంది.


సోమవారం లండన్ ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో సిఎం చంద్రబాబు భేటీ దృశ్యం

## లండన్ ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో సిఎం భేటీ

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:**పెట్టుబడులకు ఏపీ అత్యంత అనుకూల ప్రాంతమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.విస్తారమైన కోస్టల్ తీరం,వివిధ వాణిజ్య అంశాల్లో ప్రభుత్వ పరమైన సహకారం అందిస్తామని తెలిపారు.రాష్ట్రంలో ఏఐ, క్వాంటం కంప్యూటర్ రంగంతో పాటు,పర్యాటక రంగంలోను, విద్యుత్తు రంగంలోను అభివృద్ధికి ప్రణాళికయుతంగా ముందుకు వెళ్తుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతున్నారు.

ఈ పర్యటనలో భాగంగా, ఆయన లండన్‌లోని అతిపెద్ద విద్యుత్ సరఫరా సంస్థ అయిన ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో భేటీఅయ్యారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్ల్డ్ తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ఈ సంస్థను సీఎం ఆహ్వానించారు. ముఖ్యంగా అమరావతి, విశాఖపట్నం వంటి నగరాల్లో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా, నియంత్రణ రంగంలో కలిసి పనిచేసేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.

క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధనానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వారికి తెలిపారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు, లక్ష్యాలను ఆయన వారికి వివరించారు. రాష్ట్రానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబు ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులను కోరారు.

లండన్ లోని వివిధ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరుస సమావేశాలు..

లండన్ లోని వివిధ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో ఆయన ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ రోల్స్ రాయస్ గ్రూప్ ప్రతినిధులతో సమావేశమైయ్యారు.

రోల్స్ రాయస్ సంస్థ సీటీఓ నిక్కి గ్రేడి స్మిత్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏరో ఇంజిన్స్, డీజిల్ ప్రొపెల్షన్ సిస్టమ్స్ తయారీలో అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్ గా రోల్స్ రాయస్‌కు ఏపీలో ఉన్న అవకాశాలను, వనరుల గురించి రోల్స్ రాయస్ ప్రతినిధులకు సీఎం వివరించారు. ఓర్వకల్లులో మిలటరీ ఎయిర్ స్ట్రిప్, విమానాల మెయింటెనెన్స్ రిపెయిర్స్ ఓవర్ హాలింగ్ (ఎంఆర్ఓ) యూనిట్ ఏర్పాటుకు అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎపిలో ఏరోస్పేస్ కాంపోనెంట్స్ ఉత్పత్తికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని రోల్స్ రాయిస్ సీటీఓ గ్రేడీ స్మిత్ కు సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖ, తిరుపతిలలో జిసిసి ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు భోగాపురం విమానాశ్రయం సమీపంలోనూ ఏవియేషన్ ఎకోసిస్టం, ఎమ్మార్వో ఫెసిలిటీ ఏర్పాటుకు అవకాశముందని సిఎం చంద్రబాబు వెల్లడించారు.. ఎస్ఆర్ఎం ,ఎంఆర్ఎం, గ్రూప్ చైర్మన్ శైలేష్ హిరనందానీతోను ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు.

## 20 వేల కోట్ల పెట్టుబడులు

>> ఉన్న పెట్టుబడుల అవకాశాలను వారికి ముఖ్యమంత్రి వివరించిన అనంతరం హిందూజా గ్రూప్‌తో ఎపి ప్రభుత్వ ఒప్పందం చేసుకుంది. హిందుజా గ్రూప్ పెట్టుబడులు కీలకం అవుతాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎపిలో పారిశ్రామిక ప్రగతి కోసం అత్యుత్తమ వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. హిందుజా గ్రూప్ ప్రతిపాదనలు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా ప్రత్యేకంగా ఫాస్ట్‌ట్రాక్ విండో ఏర్పాటు ద్వారా ట్రాక్ చేస్తామని హిందుజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. దశలవారీగా ఏపీలో రూ.20 వేల కోట్ల పెట్టుబడి పెట్టాలని హిందూజా గ్రూప్ నిర్ణయం తీసుకుంది. విశాఖలో ఉన్న హిందుజా పవర్ ప్లాంట్ సామర్థ్యాన్ని మరో 1,600 మెగావాట్ల ఉత్పత్తి పెంచేందుకు ఒప్పందం, రాయలసీమలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌లను ఏర్పాటు చేసే అంశంపై ఒప్పందం చేసుకుంది. కృష్ణా జిల్లా మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్వర్క్ ఏర్పాటు అంశంపై కుదిరిన అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఎపిలో గ్రీన్ ట్రాన్స్ పోర్ట్ ఎకో సిస్టంను అభివృద్ధి చేసేలా సహకరించనున్నట్లు హిందూజా గ్రూప్ వెల్లడించింది. హిందుజా గ్రూప్ ప్రాతినిధ్యాన్ని విశాఖలో జరిగే అంతర్జాతీయ సదస్సుకు సిఎం చంద్రబాబు ఆహ్వానించారు.

### రాష్ట్రంలో రెండు భారీ పరిశ్రమలకు
## ఈ నెలలో శంకుస్థాపన

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెండు భారీ పరిశ్రమలకు ఈ నెలలో భూమిపూజ నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. సీఎంవో వర్గాల సమాచారాన్ని అనుసరించి రెండు దశల్లో కలిపి రూ.1,37,400 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు.అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ ఉక్కు కర్మాగారం, శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో రక్షణ రంగానికి చెందిన కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్‌ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల నిర్మాణ పనులు ఒకే నెలలో ప్రారంభించడం ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఈ కార్యక్రమాలకు ఆయా శాఖల కేంద్ర మంత్రులు రానున్నారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ కేఎస్ఎస్ఎల్‌కు ఈ నెల 6న శంకుస్థాపన చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరుకానున్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. బ్రిటన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 5న రాష్ట్రానికి తిరిగి రానున్నారు. అందుకు అనుగుణంగా కార్యక్రమాన్ని రూపొందించారు. సైన్యానికి అవసరమైన రక్షణ పరికరాలను తయారు చేసే డిఫెన్స్ ఎనర్జిటిక్స్ యూనిట్‌ను సంస్థ ఏర్పాటు చేయనుంది. ఇక్కడ ఆయుధాల్లో మందుగుండు సామగ్రిని నింపడం, తుపాకీ తూటాలను కేఎస్ఎస్ఎల్ తయారు చేస్తుంది. దీనికి 1,000 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. మొదటి దశలో రూ. 1,000 కోట్లు, రెండో దశలో రూ. 1,400 కోట్లు పెట్టుబడిగా పెట్టనుంది. రక్షణ రంగానికి అవసరమైన ఆయుధ సామగ్రి తయారీ, పరీక్షించే యూనిట్‌నూ ఏర్పాటు చేయనుంది. ఇందుకు మరో 500 ఎకరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిత్తల్ నిప్పాన్ స్టీల్ (ఏఎంఎన్ఎస్) రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడితో భారీ ఉక్కు కర్మాగారానికి ఈ నెల 14న శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయెల్ హాజరవుతారని అధికారులు తెలిపారు. ఈ నెల 14, 15న విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు కేంద్రం తరఫున ఆయన రానున్నారు. ఇదే సమయంలో ఉక్కు కర్మాగారానికి భూమిపూజ కూడా చేస్తారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు మొదటి దశ 2029 నాటికి పూర్తి కానుంది. ఇక్కడ ఏటా 8.2 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో యూనిట్ అందుబాటులోకి వస్తుంది. రెండో దశను 2033 నాటికి పూర్తి చేయాలన్నది సంస్థ లక్ష్యం. ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు సొంతంగా పోర్టును సంస్థ నిర్మించనుంది. ఈ ప్రాజెక్టులకు 2,020 ఎకరాలను బుచ్చిరాజుపేట, చందనాడ, డీఎల్ పురం, రాజయ్యపేట, వేంపాడు గ్రామాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

## నెత్తురోడిన రోడ్లు



>> కారులో ఉన్న గాదిరాజు వైష్ణవి (11) చీరాల ఐకాన్ హాస్పిటల్‌లో, గాదిరాజు జయంత్ వర్మ, (13) గుంటూరు రమేష్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. . వీరు ప్రాణాపాయం నుంచి బయటపడి ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే కర్లపాలెం ఎస్సై రవీంద్ర సిఐ శ్రీహరి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరి క్షతగాత్రులను వెంటనే వైద్యశాలకు తరలించారు .అనంతరం నాలుగు మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. రెండు వాహనాలు కూడా అతివేగంగా రావటంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

## 13 వరకు రిమాండ్

>> చారు. ఆయనతో పాటు ఆయన సోదరుడు రాముని వేర్వేరుగా కలిపి ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జనార్ధనరావుతో సంబంధాలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల అనంతరం ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు ఆయన్ను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. అర్థరాత్రి దాటిన తర్వాత వాదనలు ప్రారంభమయ్యాయి. న్యాయమూర్తి సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు రిమాండు విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ క్రమంలో కల్తీ మద్యం కేసు లో అరెస్ట్ అయిన మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన బ్రదర్ రామును నెల్లూరు సెంట్రల్ జైలుకు పోలీసులు ఇవాళ (సోమవారం) తరలించారు. ఈ రోజు తెల్లవారుజామున న్యాయాధికారి రిమాండ్ విధించిన అనంతరం జోగి రమేష్ ఆయన సోదరుడు రామును విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. అయితే, కోర్టు ఆదేశాల మేరకు జోగి సోదరులని ఈ రోజు మధ్యాహ్నం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రత్యేక ఎస్కార్ట్‌తో జోగి బ్రదర్స్‌ను నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు పోలీసులు.

## సమ్మిట్‌పై గంపెడాశలు

>> అనంతపురం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో సీబీజీ, నెల్లూరులో డైవర్సిఫైడ్ ఇండస్ట్రీస్, అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్, ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా, రిఫైనరీ, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైస్, స్టీల్ సిటీ, డేటా సిటీలు ఏర్పాటవుతున్నాయి. ఇందుకు తగ్గట్లుగా ఆయా ప్రాంతాల్లో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, సిఫీ సంస్థ 500 మెగావాట్ల డాటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. మా టార్గెట్ రాష్ట్రంలో 6 గిగావాట్ల డాటా సెంటర్లు ఏర్పాటు చేయడం. అందుకు అవసరమైన గ్రీన్ ఎనర్జీ, ఎకో సిస్టమ్ తీసుకురావాల్సి ఉంది. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ కు ప్రాధాన్యత నిస్తున్నాం. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ డేటా సంస్థలు ఏపీకి వస్తున్నాయి, స్టీల్, అల్యూమినియం, ఏఐ, ఆగ్రిటెక్, డ్రోన్ తదితర అన్నిరంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలపాలన్నదే మాధ్యేయం. విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమాన్ని మేం త్రీవే పార్టనర్ షిప్‌గా భావిస్తున్నాం. ప్రభుత్వం, ప్రజలు, పారిశ్రామిక సంస్థలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే ఆంధ్రప్రదేశ్ అగ్రపథాన పయనిస్తుంది. నిన్న కూడా ముంబయిలో అనేకమంది పారిశ్రామికవేత్తలను కలిశాను. ఇప్పుడు ప్రతిఒక్కరూ ఏపీ వైపు చూస్తున్నారు. అయినా మేం సంతృప్తి చెందడం లేదు. అన్నిరంగాల్లో ఏపీని నెం.1 చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ**

విలేకరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇప్పటి వరకు 1.8లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. త్వరలో నైపుణ్యం పోర్టల్ ప్రారంభించబోతున్నాం. సప్లయ్‌డిమాండ్ ఆధారంగా ఏఐ ద్వారా ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెడుతున్నాం. మంత్రులంతా ఎకో సిస్టమ్ పై దృష్టిపెట్టాం, మా అందరి లక్ష్యం ఒక్కటే...20 లక్షల ఉద్యోగాల సాధన. అందరం ఫీల్డ్ కు వెళ్తున్నాం, నవంబర్‌లో చాలా కంపెనీల ఫౌండేషన్ స్టోన్స్, రిబ్బన్ కటింగ్స్ ఉంటాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే వస్తున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ 14నెలల్లో, గూగుల్ 13నెలల్లో, ప్రీమియర్ ఎనర్జీ 45రోజుల్లో రాష్ట్రానికి రప్పించాం. జీసీసీ క్వాలిటీ ఆఫీస్ స్పేసెస్ విశాఖకు వస్తున్నాయి. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ప్రభుత్వం, పెట్టుబడిదారులు, ప్రజలు కలిసి వస్తేనే అనుకున్నది సాధించగలం. కులం, మతం, ప్రాంతముసుగులో కొందరు విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. ఎవరేంచేస్తున్నారో మొత్తం ప్రజల ముందు ఉంచుతున్నాం.

**పరిశ్రమలకు అనుగుణంగా కరిక్యులమ్**

పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ బలోపేతం చేస్తున్నాం. టూవీలర్ మెకానిక్ నుంచి క్వాంటమ్ ఇంజనీర్ వరకు ఏఐ సాంకేతికతతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తాం. ఏఐ బేస్డ్ ప్లాట్ ఫాం ఏర్పాటుచేస్తున్నాం. అన్నీ అందులో ఇంటిగ్రేట్ చేస్తున్నాం. రాబోయే మూడేళ్లలో గూగుల్, 2028నాటికి ఆర్సెలర్ మిట్టల్, 2026 నాటికి ప్రీమియర్ ఎనర్జీ, ఏఎన్ఎస్ఆర్, ఇతర జీసీసీ సంస్థలు కార్యకలాపాలు ప్రారంభిస్తాయి. ప్రభుత్వాలు కొనసాగిన చోట రాష్ట్రాలు అభివృద్ధి చెందాయి. అందుకు తెలంగాణా, ఒడిశా రాష్ట్రాలు ఉదాహరణ. ప్రజలు కూడా ఆలోచించాలి. ఓవర్ నైట్ అద్భుతాలు జరగవు. మాకు అన్ని జిల్లాలు సమానం. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ ఉత్తరాంధ్ర అంతటినీ కవర్ చేస్తుంది. అనంతపురంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుచేశాం.

**క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపైనే మా దృష్టి**

మేము ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపైన, ముఖ్యంగా క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిపెట్టాం. ప్రతి క్లస్టర్ మాకు ముఖ్యమైనదే. సౌత్ ఆసియా ఫస్ట్ 158 క్యూబిక్ బిట్ కంప్యూటర్ జనవరిలో అమరావతి రాబోతోంది. తొలుత తాత్కాలికంగా విట్ లో ఏర్పాటు చేస్తున్నాం. క్వాంటమ్ కంప్యూటర్ ద్వారా విద్య, వైద్యరంగాల్లో చాలా మార్పులు వస్తాయి. పారిశ్రామిక ప్రగతిపై మాకు క్లియర్ రోడ్ మ్యాప్ ఉంది. విజనరీ లీడర్ చంద్రబాబుగారు 20 ఏళ్ల ముందుగా ఆలోచిస్తారు. గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను సమీక్ష చేస్తున్నాం. మంచి నిర్ణయాలను కొనసాగిస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటివి రద్దుచేశాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని మేం అడగడం వల్లే కేంద్రం రూ.13వేల కోట్ల రాయితీలు ఇచ్చింది. అయితే స్టీల్ ప్లాంట్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంది. ఏపీ గవర్నమెంట్ కూడా స్టీల్ ప్లాంట్‌లో షేర్ హోల్డర్ అన్న విషయాన్ని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

## ధాన్యం కొనుగోలు షురూ!

>> చేయడం జరిగిందని తెలిపారు. ఈరోజున 12 వేల సిబ్బందితో 34 వేల ట్రాక్టర్లు లారీలు తో దాదాపు నాలుగు వేల రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. భారతదేశంలోనే మొట్ట మొదటిసారి వాట్సాప్ ద్వారానే మీరు కోరుకొన్న మిల్లుకు, నచ్చిన తేదీల్లో దాన్ని అమ్ముకునేందుకు సాంకేతికతను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని అందరూ సహకరించాలని ఇంత భారీగా జరుగుతున్న ఈ ప్రక్రియలో చిన్న చిన్న ఉంటాయి దయచేసి క్షేత్రస్థాయిలోని అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ధాన్యం అమ్మిన రైతులకు ఏ విధమైన జాప్యం లేకుండానే 24 గంటల్లోనే వారికి డబ్బు జమ కావడం జరుగుతుందని అన్నారు.. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు వెంటనే ధాన్యం జమ చేయడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైంది అన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ విసి అండ్ ఎండి ఢిల్లీ రావు, డైరెక్టర్ ఆర్.గోవిందరావు, చైర్మన్ తోట మెహర్ సీతారామ సుధీర్, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, సిరి బాలరాజు, సొంగ రోషన్ కుమార్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జెఎస్పి జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, బిల్డింగ్ అసోసియేషన్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి, ఆరుగోలను సర్పంచ్ పి బుచ్చిబాబు, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, అగ్రికల్చర్ జెడి జెడ్ వెంకటేశ్వరరావు, డీఎస్ఓ సరోజ, డి సి ఓ ఎస్ మురళీకృష్ణ, ఏడిఏ ఆర్ గంగాధర్ రావు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

04-11-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి రా.10.33
రేవతి మ.12.31, స్వాతి కార్తె
వర్జ్యం : ఉ.6.08-7.32
దు.ఉ.8.25- 9.11
2) రా.10.14-10.59
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం:**శ్రమించి పనులు పూర్తి చేసు కుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

**వృషభం:** ఇతరుల విషయాలలో అతి జోక్యం వల్ల అబాసుపాలవుతారు. ఉద్యోగులకు అనుకోకుండా బదిలీలు ఉంటాయి.

**మిథునం:** బంధువుల నుండి వచ్చిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.ఉద్యోగాలలో స్వల్ప మార్పులు చోటు చేసుకుంటాయి.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఆభరణాలు కొనుగోలుచేస్తారు.కాంట్రాక్టులు దక్కుతాయి.

**కన్య :** వాహనాల విషయంలో కాస్త మెలుకువ అవసరం. కోపతాపాలకు దూరంగా వుండండి. ముఖ్యమైన పనులలో తొందరపాటు వద్దు.

**తుల :** అందివచ్చే అవకాశములను నేర్పుతో మీకు అనుకూలంగా మార్చుకొండి. ఉద్యోగులకు అనుకోకుండా బదిలీలు ఉంటాయి.

**వృశ్చికం:** వైరి వర్గం వలన ప్రయోజనాలు చేజారిపోవచ్చు. వాహనయోగం కలదు. జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి.

**ధనుస్సు:** సంతాన విద్యాభివృద్ధి బాగుంటుంది. స్థిరాస్తి వృద్ధి చెందుతుంది.నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది.

**మకరం:** జీవితభాగస్వామి నుండి సలహాలు స్వీకరిస్తారు. విందు, వినోదాలు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కుంభం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. బంధువుల కలయిక. దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**మీనం:**కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతారు. కొత్త కార్య క్రమాలకు శ్రీకారం చుడతారు.క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఉత్తరాఖండ్ సిల్వర్‌జూబ్లీ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## జైపూర్‌లో టిప్పర్ బీభత్సం

**జైపూర్, నవంబరు 3:** దేశంలో మరో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రాజస్థాన్ జైపూర్‌లో ఓ టిప్పర్ బీభత్సం సృష్టించింది. హర్మద ప్రాంతంలోనిరద్దీగా ఉండే సికార్ రోడులో వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. లోహమండీ ప్రాంతంలో మధ్యాహ్నం 1 గంట సమయంలో ఈ ఘటన జరిగింది. అతి వేగంతో వచ్చిన టిప్పర్ నియంత్రణ కోల్పోయి ఎదురుగా వస్తున్న పలు వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో ఆ వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సుమారు14మంది ప్రాణాలు కోల్పోయారు. 50 మందికి గాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. లోహామండిపెట్రోలు పంపునుంచి హైవేపైకి వసునతన్న డంపర్‌కు ఒక్కసారిగా బ్రేకులు విఫలం కావడంతో అదుపు తప్పి పార్కింగ్‌చేసి ఉన్న వాహనాలను ఢీకొట్టింది. ఈ వాహనాలను ధ్వంసంచేస్తూ సుమారు 300 మీటర్లవరకూ వాటిని ఈడ్చుకుని వెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బైకులు, ఆటో రిక్షాలు ఇతర చిన్నవాహనాలన్నింటినీ కూడా చిత్తుచేస్తూ ముందుకు పోయింది. లోపల చిక్కుకున్న వారిని ప్రత్యక్ష సాక్షులు బయటకు తీసుకువచ్చారు. ముగ్గురి పరిస్థితి మరింత విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

## యువతి కిడ్నాప్, గ్యాంగ్ రేప్!

**చెన్నై, నవంబరు 3:** తమిళనాడులోని కోయంబత్తూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ కళాశాల విద్యార్థినిని ముగ్గురు దుండగులు అపహరించి, సామూహిక అత్యాచారానికి పాల్పడిన అమానుష ఘటన ఆదివారం రాత్రి వెలుగులోకి వచ్చింది. నగరంలోని విమానాశ్రయం సమీపంలో ఈ ఘాతుకం జరిగింది. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. బాధితురాలు తన స్నేహితుడితో కలిసి ఉన్న సమయంలో ముగ్గురు వ్యక్తులు వారిపై దాడి చేశారు. ముందుగా ఆమె స్నేహితుడిని తీవ్రంగా గాయపరిచి, అనంతరం యువతిని బలవంతంగా అపహరించుకుపోయారు. ఈ ఘటనతో షాక్‌కు గురైన బాధితురాలి స్నేహితుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు, ఘటనా స్థలానికి సమీపంలో అపస్మారక స్థితిలో ఉన్న యువతిని గుర్తించారు. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈకేసును అత్యంత తీవ్రంగా పరిగణించిన పోలీసులు, నిందితులను పట్టుకోవడానికి ఏడు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. నిందితులను గుర్తించడానికి పోలీసులకు కీలకమైన ఆధారం లభించినట్లు తెలుస్తోంది. ఈ దారుణానికి పాల్పడటానికి ముందు నిందితులు ఒక బైక్‌ను దొంగిలించినట్లు కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కోణంలో కూడా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం బాధితురాలు ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతోంది. పరారీలో ఉన్న ముగ్గురు నిందితుల కోసం పోలీసులు నగరం మొత్తం జల్లెడ పడుతున్నారు.

## నాపై ఆరోపణలన్నీ రాజకీయ కుట్రలే!
### విమర్శలు కొట్టిపారేసిన ఎఫ్‌బిఐ డైరెక్టర్ క్యాష్ పటేల్

**న్యూయార్కు, నవంబరు 3:** ఎఫ్‌బిఐ డైరెక్టర్ కాష్ పటేల్ తన గర్ల్‌ఫ్రెండ్ ప్రదర్శనకు హాజరయ్యేందుకు ప్రభుత్వ విమానాన్ని ఉపయోగించారంటూ వచ్చిన ఆరోపణలపై స్పందించారు. ఇవి అసహ్యకరమైన, నిరాధారమైన ఆరోపణలని, రాజకీయంగా తనను లక్ష్యంగా చేసుకున్నారని మండిపడ్డారు. గతనెల 25న పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీలో జరిగిన ఓ రెజ్లింగ్ ఈవెంట్‌లో కంట్రీ సింగర్ అలెక్సిస్ విల్కిన్స్ ప్రదర్శన ఇచ్చారు. ఇందుకోసం ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ ఏకంగా 60 మిలియన్ డాలర్ల విలువైన ప్రభుత్వ జెట్‌లో వెళ్లారని ఎఫ్‌బీఐ మాజీ ఏజెంట్ కైల్ సెరాఫిన్ తన పాడ్‌కాస్ట్‌లో ఆరోపించారు. ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొంటే, ఈయన మాత్రం మన డబ్బుతో గర్ల్‌ఫ్రెండ్‌తో గడిపేందుకు విమానంలో వెళతారా అంటూ సెరాఫిన్ ప్రశ్నించడంతో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వివాదంపై ఎఫ్‌బీఐ స్పందించి వివరణ ఇచ్చింది. భద్రతా కారణాల దృష్ట్యా డైరెక్టర్ వ్యక్తిగత పర్యటనలకు కూడా బ్యూరో విమానాన్ని ఉపయోగించడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. అయితే, అధికారికేతర ప్రయాణాలకు అయ్యే ఖర్చును కాష్ పటేల్ ముందుగానే ప్రభుత్వానికి చెల్లిస్తారని, ఆయన ప్రయాణాలు నిబంధనలకు అనుగుణంగానే ఉంటాయని అధికారులు తెలిపారు. నన్ను ఎంతైనా విమర్శించండి, కానీ నా వ్యక్తిగత జీవితంపై, నా చుట్టూ ఉన్నవారిపై దాడి చేయడం సిగ్గుచేటు" అని ఆయన పేర్కొన్నారు.

## ఎఐ ఆధారిత వ్యవస్థ

>> రాన్ని గుర్తించడంతోపాటు వాటిని స్వల్పంగా భయపెడతాయని తెలిపారు. ఏనుగులను గుర్తించిన వెంటనే అటవీ శాఖ అధికారులకి హెచ్చరిక సంకేతాలు పంపుతాయని తెలిపారు. తద్వారా అటు మనుషులు, ఇటు వన్యప్రాణులకు రక్షణ వ్యవస్థలా ఉపయోగపడతాయని వివరించారు పవన్ కల్యాణ్. 120 మీటర్ల పరిధి నుంచి 60 మీటర్ల దూరం వరకు సున్నిత ప్రాంతాలను ఈ వ్యవస్థ నిరంతరం పర్యవేక్షిస్తుందని చెప్పుకొచ్చారు. పంటల నష్టాన్ని నివారించడంతోపాటు మనుషులు - ఏనుగుల మధ్య సంఘర్షణను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నొక్కిచెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల దార్శనిక నాయకత్వంలో ఒక స్థిరమైన లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఎఐ ఆధారిత వ్యవస్థ, సౌరశక్తి సాయంతో పనిచేస్తూ ఏనుగుల సంచారాన్ని గుర్తించడంతోపాటు ఏనుగులని స్వల్పంగా భయపెట్టి సహజ సిద్ధమైన నిరోధక వ్యవస్థను కలిగి ఉంటుందని వివరించారు. ఇప్పటికే అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను ఎపికి తీసుకువచ్చామని గుర్తుచేశారు. ఏనుగుల బెడద నుంచి సరిహద్దు గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించే చర్యలను మరింత ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ విధానంతో పని చేసే సరికొత్త వ్యవస్థను ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## అనిల్ అంబానీకి ఇడి షాక్

>> పడి ఉన్న మనీలాండరింగ్ కేసులో ఆయనకు చెందిన రూ.3,084 కోట్ల విలువైన 40కి పైగా ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు గతనెల31న ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇడి అధికారులు తెలిపారు. జప్తు చేసిన ఆస్తుల్లో ముంబైలోని పాలి హిల్‌లో ఉన్న అనిల్ అంబానీ కుటుంబ నివాసం, న్యూఢిల్లీలోని రిలయన్స్ సెంటర్‌తో పాటు పలు నివాస, వాణిజ్య భవనాలు, భూములు ఉన్నాయి. ఈ ఆస్తులు ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, ముంబై, పుణె, థానే, హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో విస్తరించి ఉన్నాయి. 2017-19 మధ్యకాలంలో యెస్ బ్యాంక్ ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌లో రూ.2,965 కోట్లు, ఆర్‌సిఎఫ్‌ఎల్‌లో రూ.2,045 కోట్లు పెట్టుబడిగా పెట్టింది. అయితే 2019 డిసెంబరు నాటికి ఈ పెట్టుబడులు నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పిఎ) మారాయి. ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుంచి రూ.1,353 కోట్లు, ఆర్‌సిఎఫ్‌ఎల్ నుంచి రూ.1,984 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. సెబీ నిబంధనల ప్రకారం రిలయన్స్ నిప్పాన్ మ్యూచువల్ ఫండ్ నేరుగా అనిల్ అంబానీ గ్రూప్ ఆర్థిక సంస్థల్లో పెట్టుబడులు పెట్టడంపై ఆంక్షలు ఉన్నాయి. ఈ నిబంధనలను అధిగమించేందుకు, మ్యూచువల్ ఫండ్లలోని ప్రజాధనాన్ని పరోక్షంగా యెస్ బ్యాంక్ ద్వారా ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్, ఆర్‌సిఎఫ్‌ఎల్ సంస్థలకు మళ్లించినట్లు ఇడి దర్యాప్తులో తేలింది. ఆ తర్వాత ఈ ఆర్థిక సంస్థలు, అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్‌కు చెందిన ఇతర కంపెనీలకు రుణాలుగా అందించాయి. చాలా సందర్భాల్లో ఎలాంటి తనిఖీలు లేకుండానే రుణాలను స్పీడ్‌ప్రాసెస్ చేశారని ఇడి గుర్తించింది. దరఖాస్తు, మంజూరు, ఒప్పందం అన్నీ ఒకే రోజు జరిగిపోయాయని, కొన్నిసార్లు దరఖాస్తు చేయడానికి ముందే నిధులు విడుదలయ్యాయని దర్యాప్తులో వెల్లడైంది. దీనిని ఉద్దేశపూర్వకమైన, స్థిరమైన నియంత్రణ వైఫల్యాలుగా ఈడీ వివరించింది. ఇడి తన దర్యాప్తును రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్)కు కూడా విస్తరించింది. ఇందులో రూ.13,600 కోట్లకు పైగా వ్యవస్థీకృత రుణ మోసాలు జరిగినట్లు గుర్తించింది. ఈ మొత్తంలో రూ.12,600 కోట్లను అనుబంధ సంస్థలకు మళ్లించగా, మరో రూ.1,800 కోట్లను ఫిక్స్‌డ్ డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్ల ద్వారా గ్రూప్ కంపెనీలకు తరలించారు. ఈ నేరంలో భాగమైన మరిన్ని ఆస్తులను గుర్తించే పని కొనసాగుతోందని, జప్తు చేసిన ఆస్తుల ద్వారా రికవరీ చేసిన మొత్తం చివరికి ప్రజలకే చెందుతుందని దర్యాప్తు సంస్థ స్పష్టం చేసింది.

# నీలకంఠాపురంలో ఎల్వి.ప్రసాద్ నేత్ర సంరక్షణా కేంద్రం

**మడకశిర, నవంబరు 3 ప్రభాతవార్త:** మారుమూల ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలోని నీలకంఠాపురంలో సిడబ్ల్యూసి మెంబర్ నీలకంఠాపురం డాక్టర్ రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎల్.వి.ప్రసాద్ నేత్ర సంరక్షణ కేంద్రం అతిరథుల మధ్య ఘనంగా ప్రారంభమైంది. సిడబ్ల్యూసి మెంబర్ మాజీ మంత్రి మాజీ పిసిసి అధ్యక్షుడు డాక్టర్ రఘువీరారెడ్డి ఒక్క ఆలోచనతో కంటి చూపుతో సతమతమవుతున్న ఐదు లక్షల మందికి ఆశ్రయం కల్పించేందుకు ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆసుపత్రి సహకారాన్ని కోరి పట్టుదలతో వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఎల్.వి. ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ నీలకంఠాపురం డాక్టర్ శాంత మరియు డాక్టర్ జయరాం నేత్ర వైద్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ జి.ఎన్ రావ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎల్వి.ప్రసాద్ ఆధ్వర్యంలో 24 ఆసుపత్రులను ప్రారంభించి వైద్య సేవలు అందిస్తూ 25వ కంటి ఆసుపత్రిని నీలకంఠాపురంలో నేడు ప్రారంభించామని అన్నారు. మాజీ ఎంపి కేవిపి. రామచంద్ర రావ్ మాట్లాడుతూ రఘువీరారెడ్డి గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలన్ని ప్రక్కన పెట్టి దేవాలయాల నిర్మాణాలలో ఉండిపోయారని అన్నారు. ఇప్పుడు ఎల్వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ఏర్పాటు విషయంలో రఘువీరారెడ్డి కృషి పట్టుదల కార్యదీక్షతో వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఈ కంటి ఆసుపత్రి ఏర్పాటు చేశారని ఇది ప్రపంచ ఖ్యాతి గాంచిన ఆసుపత్రి అని అన్నారు. రఘువీరారెడ్డి మాట్లాడుతూ నీలకంఠాపురంలో ఓ దేవాలయం వెలసిందని, మనము ఏదేవాలయానికైనా వెళితే కళ్ళు మూసుకుని దేవున్ని ప్రార్థిస్తాము దేవాలయంలో కళ్ళు మూసుకుంటాము కానీ ఈ దేవాలయం మూసుకున్న కళ్లను తెరిపించే దేవాలయం ఇది అన్నారు. దేవాలయం నిర్మాణ సమయంలో దేవాలయం ఒక్కటే కాదు వైద్యం మరియు విద్య కూడా అవసరమని కుటుంబ సభ్యులు తెలియజేయడంతో అప్పటితో ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో మొదలు చేసి ఈవిషయాన్ని కేవిపి.రామచంద్రరావుకు తెలియజేసి అతని ద్వారా ఎల్.వి.ప్రసాద్ వారి సహకారంతో అత్యాధునికి వైద్య పరికరాలతో ప్రపంచ స్థాయి సమగ్ర కంటి ఆరోగ్య వైద్య సేవల కోసం నీలకంఠాపురంలో నేడు ప్రారంభించామని అన్నారు. మాజీ ఎంపి అనంతవెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపి తలారి రంగయ్య, మాజీ ఎంపి. మాజీ ఎంపి అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ పిసిసి గిడుగు రుద్రరాజు, సిడబ్ల్యూసి మెంబర్ కొప్పులరాజు, మాజీ కేంద్ర మంత్రి జేడి.శీలం, మాజీ ఎమ్మెల్యేలు నరసేగౌడు, వైటి.ప్రభాకర్‌రెడ్డి, కె.సుధాకర్, డాక్టర్ జి.తిప్పేస్వామి, కె.ఈరణ్ణలు మాట్లాడుతూ నీలకంఠాపురం లో ఎల్వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రజలందరికి ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఇది పేద ప్రజల పాలిట ఒక గొప్ప వరంగా అభివర్ణించారు. రఘువీరారెడ్డి ఎంతో ముందు చూపుతో కంటి ఆసుపత్రి నిర్మాణం చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్వీపిఈఐ ఛైర్మన్ జిఎన్.రావు, వైస్ ఛైర్మన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, డాక్టర్ తార ప్రసాద్‌దాస్. డాక్టర్ రోహిత్‌ఖన్నా, హోట్టేబెట్ట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గోవిందరాజు, పావగడ జపానంద స్వామి,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దమయంతి, తుంకూర్ రాజన్న, మహేష్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గౌతమ్, దాదాగాంధీ, అనంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, హిందూపురం కాంగ్రెస్ నాయకుడు కేటీ శ్రీధర్, మాజీమంత్రి రఘువీరారెడ్డి సతీమణి సునీత రఘువీర్, కుమార్తె అమృత రఘువీర్, ఇతర కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆసుపత్రి ప్రారంభోత్సవానికి రాజకీయ ప్రముఖులు హాజరు



నీలకంఠాపురంలో ఎల్వీప్రసాద్ నేత్ర సంరక్షణకేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## తిరుమల సమాచారం



### రేపు కార్తీక పౌర్ణమిగరుడసేవ

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** కొండలరాయుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకుని 5వతేదీ బుధవారం కార్తీక పౌర్ణమి గరుడసేవ జరగనుంది. ప్రతినెలా పౌర్ణమికి తిరుమలలోఅత్యంత వేడుకగా గరుడసేవ నిర్వహించడం ఆనవాయితీ. బుధవారం సాయంత్రం మలయప్పస్వామిని సర్వాలంకారభూషితుడ్నిచేసి అర్చకులు వాహనమండపం వద్దకు వేంచేపుచేస్తారు. అక్కడ గరుడవాహనంపై అధిరోహింపజేసి ఆలయ మాఢవీధుల్లో రాత్రి 7గంటలకు మలయప్పస్వామిని ఊరేగిస్తారు. బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు అత్యంత విశిష్టత ఉంది. 108 వైష్ణవ దివ్యదేశాల్లో గరుడసేవను వైఖానస ఆగమోక్తంగా నిర్వహింపజేస్తారు.



### శ్రీవారి ఆశీస్సులతో లోకం సుభిక్షం

#### వనమామలి జీయర్‌స్వామి

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మానవాళి సుభిక్షంగా ఉండాలని,అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని శ్రీమద్ పరమహమ్‌సేథాయంతి మధురకవి వానమామలి జీయర్‌స్వామి ఆకాంక్షించారు. పవిత్రమైన కార్తీక సోమవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా మహాద్వారం వద్ద స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు.ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### శ్రీవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. కార్తీకమాసం రెండవ సోమవారం ఉదయంనైవేద్యాల విరామసమయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు కుటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా ఉదయం ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జీరో యాక్సిడెంట్‌జోన్‌గా రాష్ట్రం

## కఠిన చర్యలతోనే ప్రమాదాల నివారణ: తిరుపతిలో రాష్ట్ర మంత్రి మండిపల్లి

**తిరుపతి రవాణ,నవంబరు 3ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌ను జీరో యాక్సిడెంట్ జోన్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్రర వాణాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. నిబంధనలు పాటించని, సామర్థ్యం లేని బస్సులను సీజ్ చేస్తున్నామని, ప్రతి విషయంలో చొరవచూపి కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మానవతప్పిదాలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంద న్నారు. స్లీపర్ బస్సులు, దూరప్రాంతాలకు ప్రయా ణించే బస్సులకు కొత్త నిబంధనలు,అలారం సిస్టమ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో రోడ్డుప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. తిరుపతి జిల్లాలో అలిపిరి డిపో ప్రాంతంలో నూతనంగా నిర్మించిన ఆర్టీసి డిస్పెన్సరీని రాష్ట్రమంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఆర్టీసి ఎండి ద్వారకతిరుమలరావు, తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాసులు, ఆర్టీసి జోనల్ ఛైర్మన్ కొనకళ్ల సత్యనారాయణతో కలసి సోమవారం డిస్పెన్సరీని ప్రారంభించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అందుకు డ్రైవర్ల నైపుణ్యం, మెలకువలు అవసరమన్నారు. వైసిపి నేత జోగిరమేశ్ అరెస్ట్ కక్షపూరితం కాదన్నారు. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి చట్టం తనపనితాను చేసుకుంటూ పోతుందన్నారు. ఆర్టీసి ఉద్యోగుల కోసం తిరుపతిలో 1.92కోట్ల రూపాయలతో అలిపిరి డిపో సమీపంలో 0.12ఎకరాల విస్తీర్ణంలో డిస్పెన్సరీ, విశ్రాంతి గదులు ఏర్పాటుచేశామన్నారు.

### మీర్జాగూడ దగ్గర బస్సు ప్రమాదంపై సిఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ దగ్గర బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రయాణికుల మృతి తనను తీవ్రంగా కలచివేసిందని, మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు సిఎం తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు. అయితే, చేవెళ్ల రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య 24కి చేరుకుంది. ఈ ప్రమాదంలో 40 మంది గాయపడగా వారిలో సుమారు 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.

### పవన్ ప్రగాఢసానుభూతి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలోని చేవెళ్ల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఆర్టీసీ బస్సును కంకర లారీ ఢీకొనడంతో 17 మంది మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

### స్పెయిన్‌లో జరిగే స్మార్ట్ సిటీ ఎక్స్‌పో వరల్డ్ కాంగ్రెస్‌కు సురేష్ కుమార్

**విజయవాడ, నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** స్పెయిన్ లోని బార్సిలోనాలో ఈ నెల 4 నుంచి రెండు రోజుల పాటు జరగనున్న 14వ స్మార్ట్ సిటీ ఎక్స్‌పో వరల్డ్ కాంగ్రెస్‌లో రాష్ట్రానికి చెందిన 4 స్మార్ట్ సిటీల అభి వృద్ధిలో చేపట్టిన ప్రదర్శిం చనున్నట్లు

### కలిచివేసిందన్న మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలోని చేవెళ్ళ దగ్గర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు మృత్యువాత పడటంపై మాజీ సిఎంవైఎస్ జగన్ తీవ్రదిగ్రాంతిని వ్యక్తం చేశారు. ఆర్టీసి బస్సును కంకర లారీఢీకొట్టడంతో పలువురుమృతిచెందడం తీవ్రంగా కలిచివేసింది.

### ప్రభుత్వం అనే పదానికే అర్థం మారిపోయింది

#### వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,నవంబరు 3,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం అనే పదానికే అర్థం మారిపోయిందని వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.

### ఇన్‌పుట్ సబ్సిడీ ఎకరాకు రూ.25వేలు చెల్లించాలి: వడ్డే శోభనాద్రీశ్వరరావు



**విజయవాడ,నవంబరు 3,ప్రభాత వార్త ప్రతినిధి:** మొంథా తుపాన్ రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచిందని, ప్రభుత్వం తక్షణమే రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ఎపి సంయుక్త కిసాన్‌మోర్చా (ఎపికెఎస్‌ఎం) కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. విజయవాడ లో పాత్రికేయ సమావేశ ప్రాంగణంలో రైతు, కార్మిక సంఘాల రాష్ట్ర నాయకుల సమావేశం జరిగింది. సమావేశా నంతరం ఆయన మాట్లాడుతూ పంటల నష్టాన్ని సక్రమంగా ఎన్యు మరేషన్ చేయించాలని, రైతులను ఆదుకునేందుకు ఇన్‌పుట్ సబ్సిడీ ఆహార పంటలకు ఎకరాకు రూ.25వేలు, వాణిజ్య పంటలకు రూ.50వేలు, ఉద్యానపంటలకు రూ.75వేలు చొప్పున రైతు, కౌలు రైతులకు పంటభీమా వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు సుధీర్ మాట్లాడుతూ విశాఖపట్టణం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరించేందుకు కుట్రలుసాగుతున్నాయన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా, కేటాయిస్తున్నారని ఆయన విమర్శించారు. ఎపిరైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్‌మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలు అమలుపరచడంలో ముందువైపు నిలబడుతుందన్నారు. కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు మాట్లాడుతూ నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని,13 గంటల పనివిధానం జీఓని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కౌలురైతులు, చేతివృత్తిదారుల రుణాలు మాఫీ చేయాలని కోరారు. కిసాన్‌సభ రాష్ట్రనాయకులు డి.హరినాథ్ మాట్లాడుతూ పనికి ఆహార పథకాన్ని 200రోజులకు వర్తింపజేయాలని రో.ఉ వారీ, వేతనంరూ.700లకు పెంచాలన్నారు. పత్తి,,ధాన్యం,శనగ.మొక్కజన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. సీనియర రైతుసంఘంనాయకులు చుండూరు రంగారావు మాట్లాడుతూ ఈనెల26 అన్నిజిల్లాకేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక విధానాలను నిరశిస్తూ నిరసన, ప్రదర్శనలు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందించాలని కోరారు. మీడియాసమావేశంలో నల్లమడరైతుసంఘంరాష్ట్ర నాయకులు డాక్టర్ రాజమోహన్, ఇఫ్టూ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్‌బాబు, రైతుకూలీ సంఘం రాష్ట్రకార్యదర్శి కెఎన్‌రాజు, పలుసంఘాల నేతలు పాల్గన్నారు.

### మారికవలసలోని ట్రైబల్ హాస్టల్ శిక్షణా కేంద్రాన్ని పునః ప్రారంభించండి: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,నవంబరు 3,ప్రభా తవార్తప్రతినిధి:** వెనుకబడిన గిరిజన ప్రాంతాల విద్యార్థుల ఉన్నత విద్యా వకాశాల అభివృద్ధి కోసం మారిక వలసలోని ట్రైబల్ హాస్టల్ శిక్షణా కేంద్రాన్ని పున:ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేందుకు నిధులు కేటాయించాలన్నారు. ఈమేరకు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబనాయుడికి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో 2017లో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పేరుతో విశాఖ ఏజెన్సీలో ఉన్న ఐదు రెసిడెన్షియల్ జూనియల్ కాలేజీలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉత్తమంగా రాణించిన వారిని ఎంపిక చేసి ఉత్తమ శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. దీనికి ప్రత్యేకంగా ఉమ్మడి విశాఖపట్నం మధురవాడ ప్రాంతం లోని మారికవలస రెసిడెన్షియల్ కాలేజీలో శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు 80 నుండి 100 మంది విద్యార్థులకు ప్రత్యేక సిబ్బంది ద్వారా శిక్షణ ఇస్తు న్నారని వివరించారు. 2017 నుండి ఇప్పటి వరకూ 356 మంది విద్యా ర్థులు శిక్షణ పొందారని, వీరంతా ఐఐటి, ఎన్ఐటి, నీట్, లాసెట్ వంటి ఉన్నత స్థాయి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి వాటిల్లో ప్రవేశాలు పొం దారని పేర్కొన్నారు.

### ఫేస్‌బుక్‌లో పరిచయంతో రూ.17.99లక్షలు దోపిడీ

**తిరుపతి,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** ఫేస్‌బుక్‌లో ప్రియ అనే పేరుతో పరిచయం అయిన వ్యక్తి నకిలీ ఉద్యోగ ఆఫర్‌లతో తిరుపతినగరంలోని ఓ వ్యక్తిని సైబర్‌మోసగాళ్ళుభారీ మోసం చేశారు. ఏకంగా 17.99లక్షలు రూపాయలు దోచుకున్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం. DRM/పనులు/BZA/34/2025**
**తేది: 31.10.2025**
PUB/1377

భారత రాష్ట్రపతి తరపున క్రింది సంతకందారులు ప్రతిదానికి ఎదురుగా పేర్కొన్న తేదీ మరియు 15.00 గం. వరకు క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.: 01, టెండర్ నం.: E-40-East-BZA-2025, పని వివరణ:- పని పేరు: SW-I: రాయనపాడు, వేగన్ వర్క్‌షాప్ కాలనీ వద్ద క్రికెట్ స్టేడియం సరిహద్దు గోడకు మరమ్మతులు. SW-II: రాయనపాడు, వేగన్ వర్క్‌షాప్ కాలనీ వద్ద పిచ్‌తోసహా రైల్వే ఇనిస్టిట్యూట్ క్రికెట్ స్టేడియంకు మరమ్మతులు. SW-III: RYPS-ప్రాథమిక శిక్షణా కేంద్రం వద్ద మౌలిక వసతుల ఏర్పాటు. పూర్తి చేయు కాలం: 06 (ఆరు నెలలు), టెండర్ విలువ: రూ.1,25,54,116.00, బయానా: రూ. 2,12,800.00, ముగింపు తేది: 25.11.2025.

క్ర.సం.: 02, టెండర్ నం.: E-41-EAST-BZA-2025, పని వివరణ:- పని పేరు: GDV-BVRM సెక్షన్‌లో కిమీ.87/8-10 వద్ద LC నం.95, కిమీ.76/29-31 వద్ద LC నం.86, 47"45@44 @ కిమీ. 73 వద్ద LC నం.83 కిమీ.66/42-44 వద్ద LC నం.77 మ్యాన్డ్ మిడ్-సెక్షన్ యొక్క ఇంటర్‌లాకింగ్ ప్రతిపాదన. పూర్తి చేయు కాలం: 06 (ఆరు నెలలు), టెండర్ విలువ: రూ.1,37,91,824.00, బయానా: రూ. 2,19,000.00, ముగింపు తేది: 25.11.2025.

క్ర.సం.: 03, టెండర్ నం.: E-32-Central-BZA-2025, పని వివరణ:- పని పేరు: BZA-డివిజన్. BZA-GDR సెక్షన్: DEN/Central/BZA పరిధి క్రింద ADEN/BPP సబ్ డివిజన్‌లో SSE/Works/BPP సెక్షన్‌లో PF 4&5-350×15m, మరియు PF 2&3-180×15m, PF 1-310×8m యొక్క CLX స్టేషన్ వద్ద COP షెల్టర్ల నిర్మాణం. పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు నెలలు), టెండర్ విలువ: రూ. 8,35,90,917.00, బయానా: రూ. 5,68,000.00, ముగింపు తేది: 25.11.2025.

క్ర.సం.: 04, టెండర్ నం.: E-42-EAST-BZA-2025, పని వివరణ:- పని పేరు: SW-I: GDV-BVRM సెక్షన్: SSE/P.Way/KKLR పరిధి: వివిధ వార్డుల వద్ద ప్రతిపాదన భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధి, స్థాయి పెంపుదల పనులు. SW-II: BVRM-NDD సెక్షన్: SSE/P.Way/ TNKU పరిధి: వివిధ వార్డుల వద్ద ప్రతిపాదన భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధి, స్థాయి పెంపుదల పనులు. SW-III: BVRM-NS సెక్షన్: SSE/P.Way/BVRM పరిధి: వివిధ వార్డుల వద్ద ప్రతిపాదిత భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధి, స్థాయి పెంపుదల పనులు. SW-IV: GDV-MTM సెక్షన్: SSE/P.Way/MTM పరిధి: వివిధ వార్డుల వద్ద ప్రతిపాదిత భద్రతా సంబంధిత యార్డ్ అభివృద్ధి, స్థాయి పెంపుదల పనులు. పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు నెలలు), టెండర్ విలువ: రూ. 6,70,24,658.00, బయానా: రూ. 4,85,100.00, ముగింపు తేది: 25.11.2025.

1) "www.ireps.gov.in" వద్ద వెబ్‌సైట్‌లో పొందుపరచబడిన టెండర్ డాక్యుమెంట్లలో [illegible]
2) [illegible] www.ireps.gov.in [illegible]
3) టెండర్ నోటీసు విజయవాడ డివిజన్‌లోని డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), S.C. రైల్వే మరియు ADEN [illegible]
4) ఎటువంటి టెండరు కూడా [illegible]

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ
A1748
తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్, దయచేసి వెబ్‌సైట్లు http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద చూడవచ్చును.



**కెనరా బ్యాంక్ Canara Bank**
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ టవర్స్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్: 8331011695. ఇ-మెయిల్ :

**ఋణగ్రహీత/ హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు: ఋణగ్రహీత: శ్రీ గుట్ట ని ఎస్ ఆర్ కె బెనర్జీ, తండ్రి: బలరామమూర్తి, హెచ్.నెం.3-90, ఓసి పేట, తిమ్మాపురం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534426.
డియర్ సర్ / మేడమ్,
విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, ఏఆర్ఎమ్ విజయవాడ బ్రాంచ్ నుండి శ్రీ గుట్ట ఎస్ఆర్కె బెనర్జీ గారు పొందిన ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం & లోన్ పొందిన తేదీ | తేదీ.23.10.2025 నాటికి వడ్డీతో కలిపి మొత్తం బకాయి |
|---|---|---|
| KCCS 3721840000171 | రూ.30,00,000/- తేది.11.04.2017 | రూ.71,53,290.34 పై + అన్ని వ్యయాలు, ఛార్జీలు [illegible] |

[illegible] తేది.12.04.2019న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. [illegible] రూ.71,53,290.34 పై [illegible]

SARFAESI [illegible]

స్థిరాస్తి: పశ్చిమగోదావరి జిల్లా, భీమడోలు [illegible]

తనఖాదారు/టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ గుట్ట వెంకట శివ రామకృష్ణ బెనర్జీ, తండ్రి: బలరామమూర్తి
గమనిక : గతంలో జారీ చేయబడిన SARFAESI నోటీసులు ఉపసంహరించుకోబడినవి.
తేది : 23-10-2025, స్థలం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**కెనరా బ్యాంక్ Canara Bank**
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ టవర్స్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్: 8331011695. ఇ-మెయిల్ :

**ఋణగ్రహీత/ హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు: ఋణగ్రహీత: శ్రీ ఉండపల్లి బాలానందం, తండ్రి: యు.భూపత్రరావు, డి.నెం.1-50, కుర్రెల్లగూడెం, చింతలపూడి మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534 401.
డియర్ సర్ / మేడమ్,
విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, ఏఆర్ఎమ్ విజయవాడ బ్రాంచ్ నుండి శ్రీ ఉండపల్లి బాలానందం గారు పొందిన ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం & లోన్ పొందిన తేదీ | తేదీ.23.10.2025 నాటికి వడ్డీతో కలిపి మొత్తం బకాయి |
|---|---|---|
| KCCS 3721840000087 | రూ.27,50,000/- తేది.14.02.2014 | రూ.27,39,907.61 పై + అన్ని వ్యయాలు, ఛార్జీలు [illegible] |

[illegible] తేది.25.06.2024న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. [illegible] రూ.27,39,907.61 పై [illegible]

SARFAESI [illegible]

ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు
స్థిరాస్తి: ఆస్తి-1: పశ్చిమగోదావరి జిల్లా, భీమడోలు సబ్-డిస్ట్రిక్ట్, ద్వారకాతిరుమల మండలం, ఎం.నాగులపల్లి [illegible] 808.33 [illegible]
ఆస్తి-2: [illegible] 151.78 [illegible]

తనఖాదారు/టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ ఉండపల్లి బాలానందం, తండ్రి: భూపత్రరావు
గమనిక : గతంలో జారీ చేయబడిన SARFAESI నోటీసులు ఉపసంహరించుకోబడినవి.
తేది : 23-10-2025, స్థలం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



అసాధారణం
పార్ట్ -II సెక్షన్ 3 సబ్ సెక్షన్ (ii)
**రైల్వే మంత్రిత్వ శాఖ**
(దక్షిణ మధ్య రైల్వే)
**ప్రకటన**
సికింద్రాబాదు, 25 అక్టోబర్ 2025
PUB/1381

S.O.4891(E):- రైల్వే చట్టం, 1989 (24 ఆఫ్ 1989) (ఇక పై నుండి సదరు చట్టంగా రిఫర్ చేయబడుతుంది)లోని సెక్షన్ 20 (ఎ)లోని సబ్ సెక్షన్ (1) ప్రసాదించిన అధికారాలను వినియోగిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఆ భూమి ప్రజా ప్రయోజనం కొరకు అని సంతృప్తిచెందిన తర్వాత, దీనితోని అనుబంధ షెడ్యూల్‌లో దేని సంక్షిప్త వివరణ ఇవ్వబడిందో ఆ భూమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లాలో భీమడోలు మండలం యొక్క పూళ్ళ మరియు కోడూరుపాడు గ్రామాలలో (ఎకరాలు 6.763) విస్తీర్ణానికి లెవెల్ క్రాసింగ్ (LC) No.363B బదులుగా రోడ్ ఓవర్ బ్రిడ్జి యొక్క నిర్మాణానికి అవసరమై ఉన్నదని, ఆ భూమి సేకరణకు దాని ఉద్దేశం ఇందుమూలముగా ప్రకటిస్తోంది.

అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి ముప్పై (30) రోజులలో సదరు భూమిపై ఆసక్తివున్న ఏవ్యక్తి అయినా సదరు చట్టం యొక్క సెక్షన్ 20-D యొక్క ఉప-సెక్షన్(1) క్రింద పైన పేర్కొనబడిన ప్రయోజనం కొరకు ఆట్టి భూమి వినియోగం మరియు సేకరణకు అభ్యంతరం లేవనెత్తవచ్చును.

అటువంటి ప్రతి అభ్యంతరం సమర్థ ప్రాధికారి అనగా రెవిన్యూ డివిజనల్ అధికారి ఏలూరు జిల్లా వారికి స్వయంగా గానీ లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా లిఖితపూర్వకంగా కారణాలతో సహా తెలియచేయాలి. మరియు సమర్థ ప్రాధికారి అయిన ఏలూరు జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి, అభ్యంతరకారునికి స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్‌చే వినే అవకాశం ఇవ్వాలి మరియు అటువంటి అన్ని అభ్యంతరాలు విన్నతర్వాత, తదుపరి ఆట్టి విచారణ చేసిన తర్వాత, సమర్థ ప్రాధికారి, ఏదైనా అవసరమని భావిస్తే, ఉత్తర్వుచే అటువంటి అభ్యంతరాలను అనుమతించవచ్చు లేదా అనుమతించకపోవచ్చు. సదరు చట్టం యొక్క 20(D) సెక్షన్ యొక్క ఉప సెక్షన్(2) క్రింద సమర్థ ప్రాధికారి చేసిన ఉత్తర్వు ఏదైనా అది ఫైనల్ అవుతుంది.

ఈ నోటిఫికేషన్ పరిధిలోకి వచ్చే భూమి ప్లాన్‌లు మరియు ఇతర వివరాలు అందుబాటులో ఉన్నాయి. మరియు ఆసక్తి గల వ్యక్తులు సమర్థ ప్రాధికారి యొక్క పైన పేర్కొన్న కార్యాలయంలో తనిఖీ చేసుకొనవచ్చును.

**షెడ్యూల్**

సేకరణలోని భూముల యొక్క వివరణ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లాలో భీమడోలు మండలం యొక్క పూళ్ళ మరియు కోడూరుపాడు గ్రామాలలో లెవెల్ క్రాసింగ్ (LC) No.363B కు బదులుగా రోడ్ ఓవర్ బ్రిడ్జి యొక్క నిర్మాణం.

గ్రామాల పేర్లు : పూళ్ళ మరియు కోడూరుపాడు : భీమడోలు మండలం: ఏలూరు జిల్లా.

| మండలం పేరు | గ్రామం పేరు | క్ర. నెం. | సర్వే నెం. | ఏరియా విస్తీర్ణం (భూమి ప్రకారం ఎకరాలలో) | ఏరియా విస్తీర్ణం (హెక్టార్లలో) | భూమి రకం (ప్రభుత్వ/ప్రైవేట్) | భూమి స్వభావం (తరి/మెట్ట) |
|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| భీమడోలు | పూళ్ళ | 1 | 135 | 0.128 | 0.052 | ప్రభుత్వ. భూమి | చెరువు |
| | | 2 | 133-1 | 0.118 | 0.048 | పట్టా | తరి |
| | | 3 | 133-1 | 0.127 | 0.051 | పట్టా | తరి |
| | | 4 | 133-2 | 0.222 | 0.090 | ప్రభుత్వ.భూమి | రైల్వే |
| | | 5 | 134-1B | 0.209 | 0.085 | ప్రభుత్వ.భూమి | రైల్వే |
| | | 6 | 134-2 | 0.002 | 0.001 | పట్టా | తరి |
| | | 7 | 134-2 | 0.008 | 0.003 | పట్టా | తరి |
| | | 8 | 134-3A | 0.370 | 0.150 | పట్టా | తరి |
| | | 9 | 134-3A | 0.743 | 0.301 | పట్టా | తరి |
| | | 10 | 134-3A | 0.114 | 0.046 | పట్టా | తరి |
| | | 11 | 137-3A | 0.849 | 0.344 | పట్టా | తరి |
| | | 12 | 137-3A | 0.205 | 0.083 | పట్టా | తరి |
| | | 13 | 138-3 | 0.059 | 0.024 | ప్రభుత్వ.భూమి | రైల్వే |
| | | | మొత్తం | 3.154 | 1.276 | | |

| మండలం పేరు | గ్రామం పేరు | క్ర. నెం. | L.P.M నెం. | కరెస్పాండింగ్ పాత ఆర్.ఎస్.నెం. | ఏరియా విస్తీర్ణం (భూమి ప్రకారం ఎకరాలలో) | ఏరియా విస్తీర్ణం (హెక్టార్లలో) | భూమి రకం (GD/GP) | భూమి స్వభావం |
|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| భీమడోలు | కోడూరుపాడు | 1 | 90 | 18-1A | 0.015 | 0.006 | పట్టా | తరి |
| | | 2 | 89 | 18-1B | 0.160 | 0.065 | పట్టా | తరి |
| | | 3 | 88 | 18-2 | 0.902 | 0.365 | పట్టా | తరి |
| | | 4 | 65 | 18-4C | 0.005 | 0.002 | పట్టా | తరి |
| | | 5 | 66 | 18-4A,19,20 | 0.088 | 0.036 | పట్టా | తరి |
| | | 6 | 71 | 69-2 | 0.157 | 0.064 | పట్టా | మెట్ట |
| | | 7 | 72 | 18-3 | 0.056 | 0.023 | పట్టా | తరి |
| | | 8 | 73 | 23-1 | 0.299 | 0.121 | పట్టా | మెట్ట |
| | | 9 | 606 | 74 | 0.039 | 0.016 | పట్టా | తరి |
| | | 10 | 79 | 22-1A, 22-1C | 0.402 | 0.163 | పట్టా | తరి |
| | | 11 | 80 | 24 | 0.401 | 0.162 | పట్టా | మెట్ట |
| | | 12 | 81 | 41 | 0.156 | 0.063 | ప్రభుత్వ.భూమి | వాగు |
| | | 13 | 504 | 44 | 0.385 | 0.156 | పట్టా | మెట్ట |
| | | 14 | 505 | 44 | 0.019 | 0.008 | పట్టా | మెట్ట |
| | | 15 | 316 | 42-2 | 0.154 | 0.062 | పట్టా | మెట్ట |
| | | 16 | 363 | 171-1A1A, 171-1A2, 172-1A1B, 173-2B2A, 173-2C, 171-1A1B, 171-1A3, 172-1A2, 173-2D, 172-1A1A, 173-2B1, 174-1B, 173-2A, 173-2B2B, 174-1A | 0.252 | 0.102 | పట్టా | మెట్ట |
| | | 17 | 466 | 198-1, 198-2b | 0.119 | 0.048 | | |
| | | | | మొత్తం | 3.609 | 1.461 | | |
| | | | | పూర్తి మొత్తం | 6.763 | 2.737 | | |

[ఫైల్ నెం.: RSP/Gazette/20A/LC.No.363B/BZA-VSKP/BZA]
(మనోజ్ కుమార్)
చీఫ్ ఇంజనీర్/C/RSP, సికింద్రాబాద్
A1753

వార్త

ఏ కాలంలోనైనా, ఏ జాతికైనా దాని భవిష్యత్తు ఇరవై ఐదేళ్లలోపు వయసున్న యువకుల భావాలపైనే ఆధారపడి ఉంటుంది.

-కార్లయిల్

# ఈ చావులను ఆపలేరా?

ఎవరి చావు ఎప్పుడొస్తుందో ఎవరికీ తెలియదు, ఎలా వస్తుందో అసలే తెలియదు.కానీ ఎందుకనో తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్యచావులు కట్టకట్టుకుని వస్తున్నాయి. అదేమిటో కానీ మొన్న రాయలసీమలో, నిన్న ఉత్తరాంధ్రలో, ఇవాళ్ల ఉదయం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడలో ఓటిప్పర్ ఢీకొని ఆర్టీసీ బస్సులోని 24 మంది మృతులైనారు. తెల్లవారు జామున 4.45కి తాండూరులో బయలుదేరిన పల్లెవెలుగు బస్సులో ప్రమాదం జరిగే సమయానికి 70 మంది ప్రయాణికులున్నారు. 50 టన్నుల కంకరతో వస్తున్న టిప్పర్ బస్సును ఢీకొనగా కుడిచేతి వైపు భాగాన్ని బలంగా ఢీకొని అటువైపు కూర్చున్న 21 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు చనిపోయారు. మరికొంత మంది పరిస్థితి విషమంగా ఉంది. ప్రయాణం జరిగిన తీరు బాగా విచిత్రంగా ఉంది. బస్‌ను టిప్పర్ ఢీకొని ముందు భాగాలు ధ్వంసం అవడం మామూలే. కానీ టిప్పర్ అతివేగంతో వస్తున్నట్లుంది.అదుపు తప్పి నేరుగా బస్సు కుడివైపు అర్థభాగంలో టిప్పర్ కుడివైపు భాగాన్ని చీల్చేసింది. ఆ సందర్భంలోనే టిప్పర్ బస్సు మీద వాలిపోగా కుడివైపు ప్రయాణికుల మీద కంకర రాళ్లు జారిపడ్డాయి. కంకర కింద చాలా మంది ప్రయాణికులు ఉండిపోయారు. ఇంతటి ఘోరం కనీవినీ ఎరుగని విషాదంగానే పరిగణించాలి. కొన్నాళ్ల క్రితం బోయింగ్ విమాన ప్రమాదంలో లెక్కకు మించి ప్రయాణికులు తనువు చాలించారు. ఆ తరువాత ఎన్నో విమాన ప్రమాదాలు వినవచ్చాయి. చిన్నవైనా, పెద్దవైనా ప్రమాదాలు, వాటి తాలూకు చేదు స్మృతులు చూసి చూసి జనం విసుగెత్తిపోయారు.చావులు లెక్కల నమోదు వారికీ చిరాకు వేసింది. ఆ తర్వాత కుంభకోణం నుంచి భక్తజన సందోహంతో తొక్కిసలాటలు మితిమీరిన వేగం, నిర్లక్ష్యం, నియమనిబంధనలు పాటించకపోవడంతో బస్సులు, వామనాల ప్రమాదం, అవాంఛనీయ సంఘటనలు. వాటి మీద వచ్చే కథనాలతో ఆత్మీయుల ఆక్రోశమేకాదు, మానవతావాదుల్లో అనుకోని అలజడి. ఇవన్నీ మామూలే అని సరిపెట్టుకోలేం. గత యేడాదిలో జరిగిన ప్రమాదాల జాబితా చూస్తే కొల్లేటి చాంతాడంత. నిర్లక్ష్యానికి నిర్లక్ష్యానికి మధ్య, ప్రమాదానికి ప్రమాదానికి మధ్య, విషాదానికి విషాదానికి మధ్య ఎలాంటి గ్యాప్ లేకుండా తరచు ప్రమాదాల బారిన పడి అమాయకులు బలౌవుతున్నారు. ఇండియాలో గతంలో జరిగిన పెద్ద ప్రమాదాలు, భారీ సంఖ్యలో ప్రాణనష్టం వంటి అంశాలు చూస్తే ఏ ప్రమాద ఘటన మరో ప్రమాద ఘటన నకలు కాదు. దేని ప్రత్యేకత దానిదే. ఈ కారణాలను విశ్లేషించుకుని అలాంటి మరో ప్రమాదం జరగకుండా చూడడం ప్రభుత్వాల బాధ్యత. ప్రమాదం జరిగిన వెంటనే బాధ్యతగల అధికార్లు చేస్తున్న ప్రకటనలతో జనంలో ఇంకా అనుమానాలు పెరిగిపోతున్నాయి. కేవలం పరిహారాలు ప్రకటించి సరిపెట్టుకోమంటే ఎవరూ ఊరుకోవడం లేదు. అయినా మళ్లీ మామూలే. ఇండియాలో గతంలో ఇలాంటి ప్రమాదాలు ఎందుకు ఎలా జరిగాయో తెలిసికూడా మరోసారి అలాంటి ప్రమాదం జరగకుండా ప్రభుత్వాలు తీసుకున్న చర్యలేవీ కనపడవు. ఎక్కడ ప్రమాదం జరిగినా ప్రమాద దృశ్యాలు మనసును కలిచివేస్తాయి.ప్రమాద సమయంలో టిప్పర్ డ్రైవర్ తాగిఉన్నాడని, మితిమీరిన వేగంతో బండి నడుపుతున్నాడని, ప్రమాదాన్ని గమనించినా టిప్పర్‌ను కంట్రోలు చేసుకోలేక బస్సును ఢీకొన్నాడని సమాచారం. అతను, బస్ డ్రైవర్ మరో 4 పురుష ప్రయాణికులు, 12 మంది మహిళా ప్రయాణికులు, ఒక పసిపాప చనిపోయిన వారిలోఉన్నారు.వారిని కబళించేందుకు ఓ మృత్యు శకటం అమిత వేగంతో వస్తున్నట్లు వారిలో ఎవరికీ తెలియదు. ప్రమాద ఘటనపై పాలకుల దిగ్భ్రాంతులు, సంతాపాలు, పరిహారాలు, ప్రకటనలు, ఘటనపై విచారణ వంటివన్నీ కంటితుడుపు చర్యలే! మృతుల్లో అధికులు తాండూరు వాసులే. ఓవర్‌లోడ్, ఓవర్ స్పీడ్‌లు ఇక్కడ వారిప్రాణాలు తీసాయి. కేవలం 33 టన్నుల మేరకే లోడ్ పరిమితి ఉండగా 50 నుంచి 60 టన్నుల సరుకు రవాణా చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘన స్పష్టంగా కనబడుతోంది. ఇలా అధిక లోడ్ చేయడం ఇదే మొదటిసారేమీ కాదు. అధికారులు పూర్తిస్థాయిలో చెక్ పెడితే తప్ప వాహనదారుల్ని నియంత్రించడం కష్టం. ప్రమాదం ఎంత తీవ్రత ఉన్నా దానికి కారణం అతివేగం. నిర్లక్ష్యమేనని వేరే చెప్పనవసరం లేదు. డ్రైవర్ల మద్యపాన ప్రభావానికి లోనయ్యాడా, లేదా! అనే విషయాలను పోలీసులు క్రమం తప్పకుండా చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ యేడాది ఇంతవరకు జరిగిన ప్రమాదాల్లో 353మంది మరణించారు. తెలంగాణ ప్రయాణికులు 104 మంది మృతి చెందినవారిలో ఉన్నారు. తాజా ప్రమాదానికి కారణం షాద్‌నగర్ నుంచి బయలుదేరిన టిప్పర్ అధికలోడ్‌తో వెళ్తూ స్టీరింగ్‌ను అదుపు చేయలేకపోవడం,ఎదురొచ్చే వాహనాల తాకిడికి తొందరపాటు నిర్ణయం, తీసుకోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగింది. ఈ బస్సులోనే తాండూరుకు చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు కూడా మృతిచెందారు. ఇటువంటి ఘోర విషాద సంఘటనలో ఒకే కుటుంబం వారు చనిపోవడం మరీ హృదయవిదారకం. రహదారుల్లో తిరిగే వాహనాలు వేగ నియంత్రణ ప్రభుత్వం కర్తవ్యం. చిత్తశుద్ధితో ముందుకు సాగాలి. అదేమిటో కానీ గతుకుల గుంతల రోడ్డుల్లో వెళ్లే వాహనాలకు మరిన్ని అవస్థలు తోడై చివరికి చావు అంచుకు తీసుకెళ్తుంది.అధిక లోడు, అమిత వేగంతో వెళ్లేవాహనాలను ప్రాథమిక దశలోనే కట్టడిచేయడం అవసరం.

యుద్ధానికి ఎవరూ కారణాలను అన్వేషించరు. ఫలితం ఏమిటనే అందరూ ప్రశ్నిస్తారు.



సెనెకా

మీరు తప్ప మీకు శాంతిని ఎవరూ ప్రసాదించలేరు. సిద్ధాంతాలు పాలనలో విజయాన్ని సాధించినప్పుడే మీకు మానసిక శాంతి లభిస్తుంది.



ఎమర్సన్

# దేశాల మధ్య యుద్ధం కాదు.. శాంతి కావాలి

*ప్రస్తుతం కృత్రిమ మేధస్సు ఉద్భవించి భవిష్యత్తుతో పరిస్థితులు, పరిణామాలు ఏరూపు దిద్దుకుంటాయో అన్న ఆలోచనతో కూడిన భయాన్ని కలిగి స్తున్నాయి. సైన్యాలతో ఆయుధాలతో భౌతికంగా దేశాలను ఆక్రమించుకొనే స్థితి ఇప్పుడు లేదు. కాలు కదపకుండా, ఆయుధం బయటపెట్టకుండానే ఆక్రమణ సాగించే పరిస్థితులు వస్తాయా అన్న ఆందోళనలో దేశాలు ఉలిక్కి పడుతున్నాయి. అందుకనే ఏ దేశమైనా కాలానుగుణంగా, విపత్కర పరిస్థితుల నేపథ్యంలో సమదృష్టితో సమతుల్యత పాటించే నేర్పులో చాకచక్యంగా దేశాల మధ్యశత్రుత్వ భావాలను రూపుమాపి స్నేహభావాన్ని పటిష్టం చేసే నాయకుడు రావాలని కోరుకోవటంలో తప్పులేదు.శాంతి సందేశంతో, ప్రేమానురాగాలు స్నేహ, సుహృద్భావ వాతావరణం ఏర్పరిచే నాయకుడి కోసం ఎదురుచూస్తున్నాయా గ్లోబల్ వ్యవస్థకు ఎక్కడినుంచి ఎప్పుడు వస్తారో ఎదురు చూడక తప్పదేమో!*



రావులపాటి సీతారాంరావు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పెద్ద పజిల్‌గా మారారు. మాటలకూ, చేతలకూ పోలికే ఉండదు. చెప్పేదానికీ, చేసే దానికీ, ఎంత ప్రయత్నించినా లంకె అందటంలేదు. అగ్రదేశంగా భావిస్తున్న అమెరికా అధ్యక్షుడే ఈ విధంగా అంతర్జాతీయ అవగాహనకు అతీతంగా వివిధ దేశాలతోటి సంబంధాలు నెరుపుతుంటే ఎవరు ఏం చేయగలరు? ఒకప్రక్కన లెక్కకు మించిన సుంకాల బరువు భారత్‌నెత్తిన పెడ్తూనే మరోపక్క ప్రధాని మోడీని ప్రాణ మిత్రుడు, ఇంద్రుడు, చంద్రుడు అని ప్రకటనలు చేస్తుంటే దౌత్యసంబంధాలు చూసి భారతీయ విదేశాంగ శాఖ నిపుణులు తలలు పట్టుకుంటున్నారు. ఈ రకమైన విదేశాంగ విధానాన్ని అర్థం చేసుకోలేక, జవాబు ఇవ్వలేక సతమతమవుతున్నారు. ఆసియా, పసిఫిక్ ఎకనామిక్ కోపరేషన్ సమ్మిట్ సౌత్ కొరియాలోని జిమొంజోలో ఈ మధ్య జరిగిన సమావేశంలో మాట్లాడిన తీరు వింతగా ఉంది. మీడియా కథనాల ప్రకారం ప్రధాని మోడీ మంచివాడు, గట్టివాడు, ఆయనకు ఫోన్‌లో చెప్పాను, మీతో వాణిజ్య ఒప్పందం (ట్రేడ్ డీల్)కు దూర్చుకోలేను. కాదు, కాదు చేయలేం! పాకిస్థాన్‌తో యుద్ధం మొదలు పెట్టున్నారు. అందుకనే చేయలేం అన్నట్లు వచ్చాయి. ఈ సందర్భంలోనే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌ను గొప్ప పోరాట యోధుడిగా పొగిడారు. అంతేకాదు 'గ్రేట్ గై' అని కూడా కితాబ్‌ఇచ్చారు. పాకిస్థాన్‌కు కాల్ చేసి చెప్పాను. మీతో ట్రేడ్ చేయలేం! మీరు ఇండియాతో పోరాడుతున్నారుగా అందుకని. మీ రెండు దేశాలలోనూ అన్యదేశాల వాళ్లేఉన్నారు. లేదు,లేదు. మమ్మల్ని పోట్లాడుకోనివ్వండి అని రెండు దేశాలు అన్నాయి అనికూడా చెప్పి ద్వంద్వనీతిని ప్రదర్శించారు. ఇన్ని అలవోకగా చెప్పిన ప్రసిడెంట్ ట్రంప్ క్రితం రోజు టోక్యోలోరెండు దేశాల మధ్య యుద్ధాన్ని 24 గంటల్లోనే ఆపేసానని చెప్పటం ఎవర్నీ ఆశ్చర్యపర్చలేదు. ఆయన ఇప్పటికే చాలాసార్లు ఆ విషయాన్ని చెప్పారు కాబట్టి. భారత్, అమెరికాల మధ్య సంబంధాలు 50శాతం సుంకంతో ఇబ్బందుల్లో పడ్డాయి. రష్యా నుంచి క్రూడాయిల్ దిగుమతుల మీద 25 శాతం లేవీ కూడా విధించటంతో మరింత జటిలమయ్యాయి. ట్రేడ్ ఒప్పందాలు జరిగాయని అంటున్నా ఏ విధంగా ఇలాంటి ప్రకటనల మధ్య అవి అమలు కాబడతాయో ఎవరూ చెప్పలేకపోతున్నారు.పరిస్థితులు భారత్ అమెరికాల మధ్య ఈ విధంగా ఉన్న సమయంలోనే నిన్నగాక మొన్న రెండు దేశాలూ 10 సంవత్సరాల కాలపరిమితితో డిఫెన్స్ ఒప్పందం కౌలాలంపూర్‌లో చేసుకోవటం గమనార్హం. ముందస్తుగా డిఫెన్స్ ఇండస్ట్రీ అభివృద్ధి సాధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడటంలో సహకరించుకోవాలని ఒప్పందం ఇరు దేశాల రక్షణ శాఖ మంత్రులు చేసుకున్నారు. రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు మరింతగా పెంచుకోవాలని కూడా నిర్ణయించుకున్నారు. అటువైపు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తికమక సందేశాలు ప్రకటిస్తున్న తరుణంలోనే ఈరక్షణ ఒప్పందాలు జరగటం విశేషంగా చెప్పుకోవాలి. రక్షణ అనేది మన సంబంధాలకు మూలస్తంభం లాంటిది అని రాజ్‌నాథ్‌సింగ్ భారత్ రక్షణ శాఖమంత్రి అనటం కూడా విశేషంగానే చెప్పుకోవాలి. ఈ విధంగా పరస్పర విరుద్ధ ప్రకటనల మధ్య అమెరికా, భారత్ స్నేహసంబంధాలు కొనసాగుతున్నాయి.



ఏ దేశం అయినా స్నేహసంబంధాలు కొనసాగించడంలో తప్పుపట్టే అవకాశం ఉండదు.కానీ 'నమ్మకం' ఆ సంబంధం కలిగించే విధంగా ఉంటేనే ఇరు దేశాలనూ, ప్రపంచ దేశాలు నమ్ముతాయి. గ్లోబల్‌గా ఆలోచించటం ప్రతి దేశానికీ అలవాటయింది. కష్టదాటు వ్యవహారం తేలిగ్గానే కనుక్కొనే సమయం ఇది.సాంకేతిక పరిజ్ఞానంతో ముడిపడిఉన్న ఈ కాలంలో మాటల మూలాలు ఎవరికీ అక్కర్లేదు. అగ్రరాజ్యంగా భాసిల్లటానికి అనేక రంగాల్లో విజయాన్ని సాధించి చూపించక తప్పదు. హుంకరింపులతో ఏ దేశాన్ని ఎంత చిన్నదైనా, బలహీనదేశమైనా లొంగటానికి సిద్ధంగా లేదు. అంతర్జాతీయ రాజకీయాలు మారాయి. గతించిన కాలంలో అగ్ర దేశాలు పేరుపడిన యు.యస్.ఎ, యు.యస్.యస్.ఆర్ ఆర్థిక బలంతోపాటు అంగబలం, ఆయుధబలం సమకూర్చుకొని తాము చెప్పిందే వేదం అన్న రీతిలో ఇతర దేశాలను అదుపులో ఉంచుకున్నాయి.కుటమూలు కట్టి చెరికొన్నిరాజ్యాలను తమ గుప్పిట్లో ఉంచుకొనే ప్రయత్నం చేశాయి.భారత్ మరికొన్ని దేశాలు జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో స్వతంత్ర ఆలోచనలతో ఈ కూటముల నాయకత్వాన్ని సవాలు చేసే రీతిలో కాకుండా సమన్యాయం, సమదృష్టి సమాన దూరం పేరుతో అలీన విధానానికి ప్రాణప్రతిష్ట చేసి బలహీనంగా కనపడిన దేశాలకు నైతికబలం చేకూర్చాయి. కాలక్రమేణా వైవిధ్య భరితమైన పరిస్థితుల్లో అనేకరంగాల్లోచిన్నా, పెద్దా తేడా లేకుండా సాంకేతిక పరిజ్ఞానం,నైపుణ్యత సాధించి 'మేమూ ఉన్నాం' అన్నట్లుగా పెద్ద అని చెప్పుకొనే దేశాలను సవాలు చేస్తున్నాయి.ఇజ్రాయిల్ చిన్న దేశమే కానీ మతం పేరిట సమిష్టి బలాన్ని ఏర్పరుచుకుంటున్న దేశాలకు ముకుతాడు వేయగలిగింది. మెరుపు వేగంతో యుద్ధ పటిమను ప్రదర్శించి లొంగకుండా ప్రపంచ చిత్రపటంలో మెరుస్తున్నది. ఉక్రెయిన్ రష్యా నుంచి విడిపోయిన తర్వాత సవాల్‌కు ప్రతి సవాల్ విసిరే స్థాయికి ఎదిగింది. అమెరికా, రష్యాలు ఈ రెండు దేశాలను లొంగదీసే ప్రయత్నంలో సామ, దాన, భేద, దండోపాయాలు ప్రయోగించినా, ఎదురొడ్డి చాకచక్యంగా పోరాడి, ఇంకా బలపటిమకు ప్రతిరూపంగా నిలుస్తూనే ఉన్నాయి.చైనా,పాకిస్థాన్ దేశాలు భారత్‌కు అనేక రకాలుగా సరిహద్దు సమస్యలు సృష్టించి పైచేయి సాధించాలని ప్రయత్నించినా 'ఆపరేషన్ సిందూర్'తోభారత్ ఆటకట్టించింది. చైనా, భారత్‌తో 'భాయీ-భాయీ'అనటమే మేలు అని భావించిందో ఏమో స్నేహ హస్తాన్ని చాపుతున్నది. స్నేహ హస్తాన్ని శత్రువు చూపినా అందుకోవటం భావ్యమే అని యుద్ధనీతి చెప్తుందని విజ్ఞులు వల్లిస్తుంటారు. భారత్ అందుకనే చైనాతో, తాను అన్నిరంగాల్లో అగ్రస్థాయిని సాధించిన తర్వాతనే సమఉజ్జీగా స్నేహ హస్తాన్ని అంగీకరించింది. చైనా, ఇండియాల కలయిక ఇతర అగ్రదేశాలను కూడా కలవరపెడ్తున్నాయి. భారత్ సరిహద్దు దేశాలైన శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్థాన్, మయన్మార్‌లకు ఈ రెండు సరిహద్దు దేశాలు బలంగా ఉంటేనే, భవిష్యత్తు ఉంటుంది. రెండు దేశాల మధ్య శత్రుత్వం ఉంటే వాటికి లేగదూడల పరిస్థితి ఏర్పడుతుంది. కాల మాన పరిస్థితులానుసారం అనేక రంగాల్లో మార్పులు సంభవిస్తున్నాయి. సాంప్రదాయ యుద్ధరీతులు మారి అణుయుద్ధాలు కూడా ఒక సమయంలో చోటు చేసుకొనే ప్రమాదాన్ని సూచించాయి. అదీ మారి డిజిటలైజేషన్‌తో దేశాల మధ్య భౌతిక దూరాలు కనుమరుగయ్యాయి. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు ఉద్భవించి భవిష్యత్తుతో పరిస్థితులు, పరిణామాలు ఏరూపు దిద్దుకుంటాయో అన్న ఆలోచనతో కూడిన భయాన్ని కలిగిస్తున్నాయి. సైన్యాలతో ఆయుధాలతో భౌతికంగా దేశాలను ఆక్రమించుకొనే స్థితి ఇప్పుడు లేదు. కాలు కదపకుండా, ఆయుధం బయటపెట్టకుండానే ఆక్రమణ సాగించే పరిస్థితులు వస్తాయా అన్న ఆందోళనలో దేశాలు ఉలిక్కిపడుతున్నాయి. అందుకనే ఏ దేశమైనా కాలానుగుణంగా, విపత్కర పరిస్థితుల నేపథ్యంలో సమదృష్టితో సమతుల్యత పాటించే నేర్పులోచాకచక్యంగా దేశాల మధ్యశత్రుత్వ భావాలనురూపుమాపి స్నేహభావాన్ని పటిష్టం చేసే నాయకుడు రావాలని కోరుకోవటంలో తప్పులేదు.శాంతి సందేశంతో, ప్రేమానురాగాలు స్నేహ,సుహృద్భావ వాతావరణం ఏర్పరిచే నాయకుడి కోసం ఎదురుచూస్తున్నాయా గ్లోబల్ వ్యవస్థకు ఎక్కడినుంచి ఎప్పుడు వస్తారో ఎదురు చూడక తప్పదేమో! ●

# మన రూపాయితో యూకె 'వర్సిటీ'ల సోకు

బి.మధుపాళి

దూరపు కొండలు నున్నగా కనిపిస్తాయి. పొరుగింటి పుల్ల కూర రుచిగానే ఉంటుంది. విదేశీ చదువులు ఆకర్షణీయంగా తోస్తాయి. సొమ్మొకడిది, సోకొకడిది లాగా ఉంది విదేశీ యూనివర్సిటీల తీరు. మన యూనివర్సిటీలు అంటే అంత ఇష్టం ఉండదు. మధ్య తరగతితో పాటు పేద విద్యార్థులు కూడా రుణాలు తీసుకొని విదేశీ చదువులకు క్యూ కడుతున్నారు.తీరా చదువులు పూర్తి అయ్యాక ఉద్యోగ ఉపాధులు దొరక్క, చేసేదేమీ లేక నిరాశానిస్పృహలతో మూట ముల్లె సర్దుకొని వెనుదిరుగుతున్నారు. యూకె (యునైటెడ్ కింగ్‌డమ్) లేదా గ్రేట్ బ్రిటన్ అంటే ధనిక దేశమని ఓ అపోహ మన తల్లితండ్రులు, యువతలో కనిపిస్తున్నది. మన బలహీనతను ఆసరాగా చేసుకొని విదేశీ యూనివర్సిటీలు,ముఖ్యంగా యూకె లాంటి దేశాల ఉన్నత విద్యా సంస్థలు మన యువత చెల్లించే అపరిమిత ఫీజులతో మనుగడ సాగించడం, నాణ్యత కొరవడిన విద్యను అందించడం, కోర్సు పూర్తి కాగానే మీ దేశం వెళ్లమని గెంటేయడం అనాదిగా కొనసాగుతున్నది. దాదాపు 33 శాతం బ్రిటన్ లేదా యూకె విశ్వవిద్యాలయాలు నిధుల కొరతతో లోటు బడ్జెట్ నడుమ నత్తనడకతో కొనసాగుతున్నాయని, ఈ యూనివర్సిటీల మనుగడ విదేశీ విద్యార్థులు, ముఖ్యంగా భారతీయ యువత అధిక మొత్తంలో చెల్లించే ఫీజులతో ఆధారపడుతున్నట్లు తాజా విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి. యూకె పౌరుల నుంచి అతి తక్కువ ఫీజులు వసూలు చేస్తూ, విదేశీ విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ముక్కు పిండి వసూలు చేస్తూ తమ పబ్బం గడుపుతుంటున్నాయి. భారతీయ విద్యార్థులు 49శాతం యూకెలోని తక్కువ ర్యాంకులు/నాణ్యత కొరవడిన కోర్సులు కలిగిన యూనివర్సిటీల్లో, మామూలు ర్యాంకులు పొందిన యూనివర్సిటీల్లో 41 శాతం మంది,10శాతం మంది ఏ ర్యాంకు పొందని యూని



వర్సిటీల్లో చేరుతున్నట్లు తెలుస్తున్నది. తొలి పది అత్యుత్తమ ర్యాంకులు పొందిన యూనివర్సిటీల్లో 4శాతం మంది భారతీయ యువత మాత్రమే అడ్మిషన్లు పొంది చదువులు కొనసాగిస్తున్నారు. ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు, అధిక ఫీజులు చెల్లించి కోర్సులు పూర్తి చేసిన భారతీయ యువత వీసా గడువులు ముగియడంతో ఉద్యోగాలు దొరక్క బలవంతంగా వెనుదిరగడం జరుగుతున్నది. 2021-22 విద్యా సంవత్సరంలో 60 శాతం యూకె యూనివర్సిటీలు లోటు బడ్జెట్‌లో పడ్డాయని, 2022-23 నాటికి వీటి సంఖ్య 33 శాతానికి చేరిందని విశ్లేషించబడింది. రోజురోజుకు విదేశీ విద్యార్థుల సంఖ్య, వారు చెల్లించే ఫీజుల మొత్తం క్రమంగా పెరగడంతో యూకెలోని విఫలమైన యూనివర్సిటీల మనుగడకు వరంగా మారడం గమనించారు. 2022-23లో విదేశీ విద్యార్థులు 23.7 శాతం అడ్మిషన్లు పొందగా, వారు చెల్లించే ఫీజులు మాత్రం 53శాతం వాటాను పొందడంతో బ్రిటన్ యూనివర్సిటీలు విదేశీ విద్యార్థుల ఫీజులతోనే నడుస్తున్నట్లు తెలుస్తున్నది. 2023-24లో 1,11,329 మంది భారత యువత అడ్మిషన్లు పొందారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2022-23లో ప్రపంచ దేశాల్లోనే (చైనాను కూడా అధిగమించి) అత్యధికంగా 1.25 లక్షల భారతీయ యువత యూకె యూనివర్సిటీల్లో చేరారని, వీరు చెల్లించే ఫీజులు అధిక మొత్తంలో ఉంటున్నాయని తెలుస్తున్నది. భారతీయ యువతకు ఐదేళ్ల కాలపరిమితులతో యూకె వీసాలు ఇస్తున్నారని, గడువు పూర్తి కాగానే 70 -80 శాతం యువత తిరుగు ప్రయాణం చేస్తున్నారని, కేవలం 24 శాతం మంది మాత్రమే వర్క్‌వీసాలకు అర్హత పొందుతున్నారని తెలుసుకోవాలి. యూకెలో కాల పరిమితులు లేని వీసాలు పొందడం భారతీయ యువతకు అసాధ్యంగానే తోస్తున్నది. ఈ విషయాలన్నింటినీ క్షుణ్ణంగా విశ్లేషించుకొని నాణ్యతా ప్రమాణాలు కలిగిన యూకె యూనివర్సిటీల్లో మాత్రమే అడ్మిషన్లు పొంది తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తల్లితండ్రులకు, విద్యార్థులకు సూచిస్తున్నారు. ●



# ప్రజావాక్కు

### భక్తి ఉత్సాహం కాదు - జాగ్రత్తే జీవం

ఆంధ్రప్రదేశ్‌లోని కాశీబుగ్గ దేవాలయంలో జరిగినరద్దీ ఘటనలో ఎనిమిది మంది మహిళలు, ఒకచిన్నారి మృతి చెందడం ఎంతో విషాదకరమైనసంఘటన. భక్తి భావంతో దేవాలయానికి వచ్చిన వారుప్రాణాలు కోల్పోవడం మనందరినీ కలచివేస్తోంది. ఇటువంటి ఘటనలు సాధారణంగా సరైన ప్రణాళికల లోపం, భద్రతా చర్యల తక్కువతనం, జనసందోహ నియంత్రణలో విఫలం వంటి కారణాలతో జరుగుతుంటాయి. ప్రభుత్వం, దేవాలయ నిర్వాహకులు ముందుగానే పెద్ద సంఖ్యలో భక్తులు చేరుతారని అంచనా వేసి, తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలి. బారికేడ్లు, ఎమర్జెన్సీ మార్గాలు, తగిన వైద్య సదుపాయాలు, పోలీసులు, వాలంటీర్ల సమన్వయం తప్పనిసరి. అంతేకాదు, భక్తులు కూడా క్రమశిక్షణ పాటిస్తూ, నెమ్మదిగా కదలాలి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### మితిమీరిపోతున్న వాగ్దానాలు

బీహార్ రాష్ట్రఅసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో పలు పార్టీలవాగ్దానాలుమితిమీరిపోతున్నాయి.ముఖ్యంగా ఇండియా కూటమిఅభ్యర్థి మహాగట్‌బంధన్‌పార్టీనాయకుడు, ముఖ్యమంత్రి పదవిని ఆశించే తేజస్వియాదవ్ ప్రతీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇస్తామని ప్రజలను మభ్యపెడుతూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు.అదీకాక మరెన్నో సంక్షేమపథకాలనుప్రకటిస్తూపోతున్నారు.దీనికయ్యే ఖర్చు రాష్ట్ర వార్షిక బడ్జెట్‌కు రెట్టింపుపైనే అని ఆర్థిక నిపుణులు లెక్కలు వేసి చెప్పారు. ఈ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారువస్తే ఆప్రభావం రాబోయే తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల మీద బి.జె.పి. ప్రభావం గట్టిగా ఉండవచ్చు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సెలవులు మంజూరు చేయాలి

రాష్ట్రంలోని వివిధగురుకులలో పేదవిద్యార్థులకు విద్యతో పాటుగా రుచికరమైన వంటల కోసం ప్రభుత్వం ఆహార మేనును పెంచడం చాలా సంతోషకరం. డిప్యూటీ వార్డెన్ ఇచ్చిన సరుకులు పిల్లలసంఖ్యను బట్టివంట మనుషులకు ఇవ్వడం జరుగుతుంది.కానీ వంట సిబ్బంది ఆహార పదార్థాలుసంచులు,బ్యాగ్స్ లలోఇంటికితీసుకొనిపోవడం వలన కొన్నిఇబ్బందులు జరుగుతున్నాయి.డిప్యూటీ వార్డెన్ పర్యవేక్షణలోవంట వర్కర్స్ సెలవులు మంజూరు కావాలి.

- రాపాక రవీందర్, జనగాం

### భాషపై వ్యతిరేకత

తమిళనాడులో ఇతర రాష్ట్ర భాషఅమలుపై వ్యతిరేకత దేశవ్యాప్తంగా చర్చలకు కారణమైంది. ఈ వ్యతిరేకత కేవలం భాషా సమస్యకాదు,ఇది రాష్ట్రపు సాంస్కృతిక, భౌగోళిక, సామాజిక, చరిత్రాత్మక అస్తిత్వానికి సంబంధించినది. తమిళనాడు ప్రజలు తాము పుట్టిన భాష,సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడానికి పదేపదే పోరాటంచేస్తున్నారు.వారిపై హిందీ భాషను బలవంతంగా రుద్దడంపై వారు వ్యతిరేకిస్తున్నారు. భాషా పరిరక్షణకు చట్టాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, కేంద్రప్రభుత్వం ఒక భాషకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రాష్ట్రానికి అమలు పరచాలని ప్రయత్నించడం బాధాకరం. ఇది స్థానిక జీవనశైలిని, భిన్నత్వాన్ని, సామాజిక సమన్వయాన్ని దెబ్బతీస్తుంది.భాషకేవలం సంభాషణపద్ధతికాదు,అది గుర్తింపు. భావప్రవాహం, చరిత్ర, సాంప్రదాయాల ప్రతిబింబం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అమెరికాను నమ్మకూడదు

ఆసియాన్ తూర్పు దేశాలకూటమి, మొత్తంగా ఆసియాన్ కూటమిలలో భారత్ ప్రముఖపాత్ర పోషించే అవకాశంఉంది. ఎందుకని ఇంతకు ముందు అవలంబించిన తూర్పు దేశాల వైపు చూపు.ఇప్పుడుఅవలంబిస్తున్న నీబర్‌దేశాలను బలంగ తయారు చేసుకోవడం వంటి అంశాలు ఇప్పుడు మనముందు ఉన్న అంశాలుగా ఉన్నాయి. అందుకే అమెరికా కూడా ఆసియా పసిఫిక్ కాకుండా ఇండోపసిఫిక్‌గా పెరు మార్చడంచూసాం. బలహీనమైన మూడో ప్రపంచ దేశాలను చెయ్యి చాచడం కూడా మనం గమనిచవచ్చు. జీ20 కూటమిలోకి ఆఫ్రికన్ దేశాల కూటమిని చేర్చడంలో భారత్ ముఖ్యపాత్ర పోషించింది. అయితే అమెరికాను నమ్మదగ్గ మిత్రునిగా ఎప్పుడు పరిగణించకూడదు.

- భారత అవినాష్, జనగామ

### శ్రీకాకుళం ఘటన బాధాకరం

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకన్న ఆలయంలో ఏకాదశి సందర్భంగా భక్తులు విపరీతంగా వస్తారని ముందే సమాచారం ఉన్నా, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడం వల్ల తొమ్మిది మంది భక్తుల ప్రాణాలు పోయాయి. ఇప్పుడు ఈ ఘటనను ప్రైవేట్ ఆలయం పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఘటన అందరినీ కలచి వేస్తుంది. మృతుల కుటుంబాలకు కనీసం రూ.25 లక్షల పరిహారంఇవ్వాలి. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించాలి.

- కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రైతు గెలుపుతోనే దేశాభివృద్ధి సాధ్యం

డా. చిటికెన కిరణ్ కుమార్

మట్టి తడిగా ఉన్నంతవరకు మన జీవితం తడిగా ఉంటుంది. ఆ మట్టిని తడిపేది వాన కాదు, రైతు చెమట. రైతు పొలం మనిషి ఉనికికి మూలం, ఆ మూలం ఎండిపోతే ప్రపంచం నిర్జీవమవుతుంది. రైతు కేవలం పంట పండించే వ్యక్తి కాదు,భూమిని ఊపిరిగా మార్చే జీవశక్తి.మనం తినే అన్నంలో, మనం పీల్చే గాలిలో, మనం నడిచే నేలలో ఆయన కష్టానికి ముద్ర ఉంటుంది. రైతు చేతిలో మన భవిష్యత్తు ఉందని చెప్పడం కేవలం నినాదం కాదు. అది నిస్సందేహ సత్యం. రైతు చెమటతో పుట్టిన ధాన్యం మన జీవితంలోని ప్రతి వేళకు ఆధారం. ఆ చెమటలో సువాసన ఉంది, ఆ సువాసనలో జీవం ఉంది. రైతు ఉదయించే సూర్యుడికి ముందు లేస్తాడు, సాయంత్రం అస్తమించే సూర్యుడితో కలిసి ఆగుతాడు. ప్రతి విత్తనంలో ఆయన ఆశ ఉంటుంది, ప్రతి వానలో ఆయన ప్రార్థన ఉంటుంది. వానలు ఆలస్యమైనా, భూమిని వదిలిపెట్టడు. భూమి ఆయనకు అమ్మలా ఉంటుంది, పంట ఆయనకు పిల్లలా ఉంటుంది. ఆ బంధం మాటల్లో కాదు, హృదయంలో ఉంటుంది. రైతు చేతిలో భవిష్యత్తు అనగానే మనకు గుర్తొచ్చేది పంట కాదు, పరంపర. ఆ పరంపరలో సహనం, సత్యం, శ్రమ ఉంటాయి. రైతు కష్టపడితే దేశం నిలుస్తుంది, రైతు వెనుకబడితే జీవనం నిలవదు. మన పంటల వలెనే మన సమాజం కూడా రైతు భుజాల మీదే పెరుగుతుంది. ఆయన ఉనికి అంటే దేశపు ఆర్థిక ధమనిలో రక్తం ప్రవహించడం. రైతుపడే కష్టాలు బయటికి కనిపించకపోవచ్చు.కానీ ఆయన ప్రతి చెమట చుక్క మన జీవితానికి ఆక్సిజన్. వానలు ఎగతాళి చేసినా, మార్కెట్ ధరలు ఆడినాట్లు చేసినా, ఆయన ఆగడు. ఎందుకంటే ఆయన నమ్మకం మట్టి మీదే, ఆ మట్టి కృతజ్ఞతతో తిరిగి పంట ఇస్తుంది. రైతు ఆశలు బియ్యం గింజల్లా చిన్నవైనా, వాటి విలువ ప్రపంచానికీ పెద్దదే. రైతు సంతానం నగరాలకు వెళ్ళి ఉద్యోగాలు వెతికినా, ఆయన మనసు మాత్రం పొలంలోనే ఉంటుంది. మట్టి వాసన మానవ రక్తంలో కలిసిపోయినది. ఆ వాసనను మరచిపోవడం అంటే మన మూలాన్ని కోల్పోవడం. మనం ఎన్ని యంత్రాలు వాడినా, రైతు చేతిలోని మట్టి ముద్దే నిజమైన జీవం. భవిష్యత్తు రైతు చేతిలో ఉందనే మాటలో లోతైన అర్థం ఉంది. రైతు నిలబడితే దేశం నిలుస్తుంది. పంట పండితే మనం తింటాం, రైతు పడిపోతే మనం నిలువలేము. అందుకే రైతు ఉనికి అంటే మన ఉనికే. రైతు కేవలం ఆర్థిక వ్యవస్థకు కాదు, జీవన వ్యవస్థకూ హృదయం. ఆయన శ్రమను గౌరవించని సమాజం భవి



ష్యత్తును కోల్పోతుంది. రైతు తన పొలంలో విత్తనాలు వేస్తాడు, కాని ఆ విత్తనాలు భవిష్యత్తును పండిస్తాయి. ప్రతి విత్తనం జీవితం, ప్రతి మొలక ఆశ. ఆయన బలహీనంగా ఉన్నా, ఆయన ఆశ బలంగా ఉంటుంది. ఆ ఆశే మన భవిష్యత్తు. రైతు తినకపోయినా, ఇతరులు తినాలని కోరుకునే మనిషి. ఆ నిస్వార్థతే ఆయన గొప్పతనం. పొలంలో మడుసుకుంటున్న గడ్డి మధ్య ఆయన కాళ్లు నడుస్తున్నప్పుడు, ప్రపంచం ఆయన భుజాలపై ఉందని మనకు తెలియదు. కరువు, వరద, అప్పులు, తిప్పలు ఇవన్నీ ఆయన జీవనంలో భాగం. అయినా ఆయన నవ్వుతాడు. ఆ నవ్వులో గెలుపు లేదు, గెలుపుకు నమ్మకం ఉంది. రైతు గెలిస్తే, దేశం గెలుస్తుంది. రైతు పడిన చేతులు దేశానికి భద్రతా గోడలు. ఆ చేతులు మురికిగా కనిపించవచ్చు కానీ అవి మన భవిష్యత్తును మలుస్తాయి. నగరాల వెలుగులు ఆయన చెమట వెలుగుతోనే వెలుగుతాయి. ఒక రైతు తన భూమిలోపడే శ్రమను మనం గౌరవిస్తే, మనం భవిష్యత్తును కాపాడుతున్నట్టే. రైతు కేవలం పంట పండించడమే కాదు, సంస్కృతిని పండిస్తాడు. పంటతో పాటు ఆయన విలువలను కూడా పెంచుతాడు. సహనం, సమానత, త్యాగం, కృతజ్ఞత. ఆయన జీవితం కష్టాల నుంచి పుట్టిన కవితలా ఉంటుంది. ప్రతి గాలి, ప్రతి మబ్బు, ప్రతి విత్తనం ఆయనకు తోడు. ప్రకృతితో ఆయన స్నేహం వందల సంవత్సరాల పాతది. రైతు చెమట మట్టి తడిపితే, ఆమట్టి మన పాదాల కింద పసిడిగా మారుతుంది. ఆయన కష్టాన్ని గుర్తించని మనిషి మనుగడను మర్చిపోతాడు. రైతు జీవితం మనకే అద్దం. ఆయన ప్రతి శ్వాసలో భూమి రాగం ఉంటుంది. ఆ రాగాన్ని వినగలిగితేనే మనం నిజమైన భారతీయులం అవుతాం. పొలాల్లో పంటలు పెరిగేటప్పుడు,రైతు ముఖంలో ఆ వెలుగు పండుతుంది. ఆ వెలుగు ఎటువంటి దీపంతోనూ వెలగదు అది చెమటతో వెలిగే దీపం. ఆదీపం కాంతి మన ఇంటి అన్నపాత్రలో నిండిపోతుంది. రైతుఒక్క చుక్క చెమట విలువను మనం గుర్తించకపోతే, రేపటి భవిష్యత్తు మన చేతుల్లో ఉండదు.రైతు ఆశలు పెద్దవి కావు సరైన వానలు, సరైన ధరలు, సరైన గౌరవం ఇవే అతనికి కావలసిన భవిష్యత్తు. ఆయన మౌనం మన సమాజానికి అద్దం. ఆయన కష్టాన్ని గమనించి చూపే మనిషి మానవత్వానికి ప్రతీక. రైతు సంతోషంగా ఉంటే దేశం ప్రశాంతంగా ఉంటుంది. రైతు కష్టానికి ప్రతిఫలం విత్తనం పుట్టిన క్షణంలోనే మొదలవుతుంది.కానీ ఆవిత్తనం పంటగా మారేంతవరకు అతని హృదయంలో వంద ఆశలు మొలుస్తాయి. ఒక్కోమొలక ఎదుగుతుంటే ఆయన కళ్లలో వెలుగు పెరుగుతుంది. పంట పండకముందే ఆయన మనసులో భవిష్యత్తు పండుతుంది.ఇది కేవలం జీవన పోరాటంకాదు,అది ఆత్మతో మట్టికి మధ్య బంధం. మట్టిలో పుడుతూనే మనిషి రైతుగా మారడు. కానీ భూమిని మనసుతో చదివిన వాడే నిజమైన రైతు.ఆయన కాళ్లు పంటమధ్య నడుస్తున్నప్పుడు ఆ భూమి ఊపిరి పీలుస్తుంది. విత్తనాలు మొలకెత్తిన ప్రతిసారి భూమి నవ్వుతుంది. ఆ నవ్వు ఆయనకే వినిపిస్తుంది. ●

# పరిశోధనలే దేశ భవిష్యత్తు



## ఎస్టిక్ 2025లో ప్రధానిమోడీ

### రూ.లక్ష కోట్ల ఆర్ అండ్ డి నిధి జాతికి అంకితం

**న్యూఢిల్లీ, నవంబరు 3:** దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాలకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రోత్సాహం అందిస్తూ ముందడుగు వేశారు. సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో ఎమర్జింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ కాంక్లేవ్ (ఎస్టిక్) 2025ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ శాస్త్ర, సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేసే లక్ష్యంతో రూ. లక్ష కోట్ల పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల పథకం నిధిని కూడా ఆయన జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ దేశంలో పరిశోధన, అభివృద్ధికి కొత్త అవకాశాలు కల్పించేందుకే రూ. లక్ష కోట్ల ఆర్‌డిఐ ఫండ్‌ను ప్రారంభించామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఆధునిక ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించేందుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ రీసెర్చ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం ఇప్పటికే ఆర్థిక నియమాలు, సేకరణ విధానాల్లో సంస్కరణలు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధాని మోడీ దార్శనికత వల్లే శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రోత్సాహం లభిస్తోందన్నారు. దశాబ్దాలుగా ప్రతిభ ఉన్నప్పటికీ మన శాస్త్రవేత్తలకు సరైన సౌకర్యాలు లేవని, కానీ మోడీ నాయకత్వంలో ఇప్పుడు వికసిత్ భారత్ దిశగా పయనిస్తున్నామని చెప్పారు. స్టార్టప్‌లు, గగన్‌యాన్, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో సాధించిన ప్రగతితో భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 3 నుంచి 5 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ఎస్టిక్ 2025 సదస్సులో విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగాల నుంచి 3,000 మందికి పైగా ప్రతినిధులు, నోబెల్ గ్రహీతలు, శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత సహా 11 కీలక అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. యువఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశోధకులను పరిశ్రమలతో అనుసంధానం చేయడానికి, వారి ఆలోచనలకు సరైన వేదికను అందించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటనలో పేర్కొంది.

తొలుత భారత మహిళల క్రికెట్ జట్టు సాధించిన చారిత్రక విజయం గురించి ప్రస్తావించారు. వారి అద్భుత ప్రదర్శనకు దేశం గర్విస్తోందని, యావత్ జట్టుకు తన అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే, నిన్న ఇస్రో ప్రయోగించిన జీశాట్7ఆర్ కమ్యూనికేషన్ ఉపగ్రహం విజయవంతం కావడంపై శాస్త్రవేత్తలను అభినందించారు.



## వారణాసిలో కార్తీక పౌర్ణమికి 'దేవ్‌దీపావళి'

**వారణాసి, నవంబరు 3:** కార్తిక పౌర్ణమి సందర్భంగా పవిత్ర వారణాసి క్షేత్రంలో 'దేవ్ దీపావళి' వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 5న జరగనున్న ఈ ఉత్సవాలకోసం గంగానది తీరంలోని ఘాట్‌లను లక్షలాది దీపాలతో అలంకరించేందుకు సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ వేడుకలు భక్తులకు, పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి. ఈ ఏర్పాట్ల గురించి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జైవీర్ సింగ్ ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. "దేవ్ దీపావళి కోసం రాష్ట్ర పర్యాటక శాఖ, వారణాసి మహోత్సవ్ సమితి సంయుక్తంగా దాదాపు 10 లక్షల మట్టి ప్రమిదలను సిద్ధం చేశాయి. కాశీలోని ప్రధాన ఘాట్‌లతో పాటు గంగా నది తీరంలోని మరో 20 ప్రాంతాల్లో ఈ దీపాలను వెలిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. పనుల పర్యవేక్షణ కోసం ప్రతి సెక్టార్‌కు ఒక నోడల్ అధికారిని నియమించినట్లు చెప్పారు. కార్తిక పౌర్ణమి సాయంత్రం వారణాసి నగరం దీపాల వెలుగులతో జిగేల్ మననుందని మంత్రి వివరించారు. ఈసారి వేడుకల్లో భాగంగా పలు ప్రత్యేక ఆకర్షణలు కూడా ఉన్నాయని తెలిపారు. కాశీ కథ పేరుతో 25 నిమిషాల పాటు సాగే 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ షోను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు, కాశీ మరియు అయోధ్యల గొప్పతనాన్ని, చారిత్రక వైభవాన్ని చాటిచెప్పేలా 500 డ్రోన్లతో ఓ ప్రత్యేక ప్రదర్శన, లేజర్ షోకూడా నిర్వహించనున్నట్లు జైవీర్ సింగ్ పేర్కొన్నారు.



## అఫ్ఘాన్‌లో భూకంపం

### ఏడుగురు మృతి, 150 మందికిపైగా గాయాలు

### భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదు

**కాబూల్, నవంబరు 3:** అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. సోమవారం తెల్లవారుజామున ఉత్తర అఫ్ఘాన్ నగరం మజార్-ఎ-షరీఫ్ సమీపంలో రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.3గా నమోదైంది. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ విపత్తు కారణంగా ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. 150 మందికిపైగా గాయపడ్డారని స్థానిక అధికారులు పేర్కొన్నారు. అనేక మంది శిథిలాల్లో చిక్కుకున్నారన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. యుఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడైంది. 28 కిమీ లోతులో అది కేంద్రీకృతమైఉంది. దీంతో సమీప ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఘోర విపత్తు కారణంగా మజార్-ఎ-షరీఫ్ సహా ఇతర ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు సమాచారం. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు.

# ఎల్లుండి బీహార్ తొలిదశ పోలింగ్

### నేడు ప్రచారం సమాప్తం

### ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, యుపిసిఎం యోగిల విస్తృత ప్రచారం

### మహాకూటమినుంచి రాహుల్, తేజస్వి, ప్రియాంక గాంధీల ఎన్నికల ర్యాలీలు



**పాట్నా, నవంబరు 3:** బీహార్‌లోమొదటి దశ ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగుస్తుండటంతో ప్రధాన రాజకీయ పార్టీల అధినేతలందరూ బీహార్‌లోనే తిష్టవేసారు. ప్రధానిమోడీ ఓవైపు,యుపి సిఎం యోగి ఆదిత్య నాథ్, హోంమంత్రి అమిత్‌షాలు బీహార్‌లో విస్తృతంగా ప్రచారంచేస్తూ గూండారాజ్యానికి తెరదించాలని, ఇండియా కూటమికి ఓటువేస్తే బీహార్‌లో మళ్లీ గూండారాజ్ తప్పదంటూ తమతమ ప్రచారాల్లో ఆర్జేడి, కాంగ్రెస్‌లే లక్ష్యంగా ప్రచారంచేసారు. ఎన్డీయే వికసిత్ లక్ష్యంతో వెళుతుంటే ఆర్జేడి కాంగ్రెస్ పార్టీలు వినాశ్ సిద్ధాంతమే లక్ష్యంగా వెళుతున్నాయన్నారు. ఎన్డీయే పాండవుల మాదిరిగా ఐక్యంగా ఉంటే కౌరవుల తరహాలో మహాకూటమి ముక్కలు చెక్కలయిందని అన్నారు. అలాగేయూపి సిఎం కూడా తన ప్రచారాన్ని హోరెత్తించారు. ఆర్జేడి, కాంగ్రెస్‌ల మాఫియా సామ్రాజ్యాలను తాము బుల్‌డోజర్‌తో అణిచివేసామని బీహార్‌లో కూడా అదే పునరావృతం అవుతుందని జోస్యం చెప్పారు. ఈనెల 14వ తేదీతో బీహార్‌లో రాహుల్, లాలూ శకం ముగుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పార్టీలకు ఓటువేస్తే జంగిల్ రాజ్ తథ్యమని ఓటర్లు అప్రమతంగా ఉండాలంటూ మోడీ హితవు పలికారు. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ భాగల్పూర్‌లో ఎన్నికల ర్యాలీలో మాట్లాడారు. ఇక విపక్ష పార్టీలపరంగా ఎఐసిసి నాయకుడు, రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ, ఆర్జేడి చీఫ్ లాలూప్రసాద్ యాదవ్, ఆయన తనయుడు తేజస్వియాదవ్‌లు తమతమ ప్రచారంతో ఎన్డీయే కూటమిపై విమర్శలహోరుతో దూసుకుపోతున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ కూడా రాష్ట్రంలోని సోన్‌బర్సా, రోసేరా, లఖిసరాయ్ నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహించారు. ప్రధానిమోడీ అయితే ప్రతి నియోజకవర్గాన్ని చుట్టివచ్చే ర్యాలీలు చేస్తున్నారు. అయితే సోమవారం నిర్వహించిన ర్యాలీల్లో ఆయన వెంట సిఎం నితీష్‌కుమార్ పాల్గొనలేదు. ఆయన వేరొక ప్రాంతంలోప్రచారంలో నిమగ్నం అయ్యారు. మోడీవెంట కేంద్ర మంత్రి రాజీవ్‌రంజన్ కొనసాగారు.

**తొలివిడత 121 నియోజకవర్గాల్లో...**

అయితే తొలివిడతగా 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. మిగిలిన 122 సీట్లకు రెండోదశలో జరుగుతుంది. మొత్తం 243 నియోజకవర్గాల్లో 203 జనరల్‌సీట్లు, 38ఎస్సీలకు, ఎస్టీలకు రెండు రిజర్వుచేసారు. మొదటి విడత ఎన్నికల్లోనే డిప్యూటి సిఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్‌కుమార్ సిన్హా, ఆర్జేడి నేత తేజస్వియాదవ్‌లు ఉన్నారు. మొత్తం 1314 మంది అభ్యర్థులు మొదటి విడత పోలింగ్‌లో పోటీలో ఉన్నారు. తేజస్వితోపాటు ఆయన సోదరుడు తేజ్‌ప్రతాప్ యాదవ్, జెడియు చీఫ్ ఉమేష్ కుష్వాహా, ఆర్జేడి నేత భోలా యాదవ్‌లు కూడా తొలివిడతలోనే ఉన్నారు. ముజఫరాపూర్; కుర్హని, మహ్‌నార్, బహాదుర్‌జిల్లాల్లోనే అత్యధికసంఖ్యలో అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కుర్హని, ముజఫర్‌పూర్‌లలో 20 మంది చొప్పున నిలుచుంటే అలౌలి, పర్బట్టా జిల్లాలో తక్కువ మంది అంటే కేవలం ఐదుగురుచొప్పున పోటీలో ఉన్నారు. పాట్నాలో 149 మంది అభ్యర్థుల ఎన్నికల బరిలో నిలుచున్నారు. అయితే తొలివిడతలోనే కొన్ని హైప్రొఫైల్ నియోజకవర్గాలున్నాయి. తారాపూర్ అంటే ముంగేర్ జెడియుకు పట్టున్నప్రాంతం. రాఘోపూర్‌లో తేజస్వి మళ్లీ ఎన్నికవుతామన్న ధీమాతో ఉన్నారు. మహువాలో తేజ్‌ప్రతాప్‌యాదవ్ జనశక్తి జనతాదళ్‌నుంచి పోటీలోఉన్నారు. ఆలినగర్‌లో బిజెపి మైథిలి ఠాకూర్, ఆర్జేడి వినోద్‌మిశ్రాల మధ్య పోటీ ముఖాముఖి జరుగుతోంది. హాసన్‌పూర్‌లో జెడియు రాజ్ కుమార్‌రే ఆర్జేడి మాలా పుష్పమ్‌తో పోటీలో ఉన్నారు.

## డిజిటల్ అరెస్టులపై సుప్రీం సీరియస్

### సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపాలి

### నిందితులకు కఠిన శిక్షలు విధించాలి

### త్రిసభ్య ధర్మాసనం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, నవంబరు 3:** డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3,000 కోట్లు కోల్పోవడం పల్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు తమకు తాము భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వాధికారులుగా పరిచయం చేసుకుని బెదరింపులకు పాల్పడుతున్నారు. ఆడియో, వీడియో కాల్స్‌తో బాధితులను పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌తో బందీలుగా చేసి.. డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, ఉజ్వల్‌భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం డిజిటల్ అరెస్టు కేసులపై విచారణ చేపట్టింది. ఈ విషయంలో కోర్టుకు సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని నియమించారు. కేంద్ర హోం శాఖ, సిబిఐ సమర్పించిన రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది. డిజిటల్ అరెస్టుతో బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు మూడు వేల కోట్ల వసూల్ చేయడం షాకింగ్‌గా ఉందని, బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఉన్నారని, ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జఠిలంగా తయారు అవుతుందని ధర్మాసనం పేర్కొన్నది. జుడిషియల్ ఆదేశాలతో భద్రతా ఏజెన్సీలను బలోపేతం చేయాలని, ఇలాంటి కేసులపై ఉక్కుపాదం మోపాలని కోర్టు పేర్కొన్నది. డిజిటల్ అరెస్టుల కేసులపై ఈ నెల 10న మళ్లీ విచారణ చేపట్టనున్నారు. అమికస్ క్యూరీ ఇచ్చే సూచనల ఆధారంగా కొన్ని ఆదేశాలు ఇవ్వనున్నట్లు కోరింది. సిండికేట్ నేరగాళ్ల ఆఫ్‌షోర్ లోకేషన్ల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సిబిఐ తన రిపోర్టులో చెప్పినట్లు జస్టిస్ కాంత్ పేర్కొన్నారు. కేంద్రం, సిబిఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కేంద్ర హోంశాఖకు చెందిన సైబర్ డివిజన్ ఇలాంటి కేసుల్ని డీల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## వైరల్ అవుతున్న విడియోలపై ఎరికా కిర్క్ ఉద్వేగం

**వాషింగ్టన్, నవంబరు 3:** తన భర్త, ప్రముఖ కన్జర్వేటివ్ కార్యకర్త చార్లీ కిర్క్ హత్యకు గురైన తర్వాత తీవ్రమైన మీడియా నిఘాలో ఉన్న ఆయన భార్య ఎరికా కిర్క్ తొలిసారి బహిరంగంగా స్పందించారు. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్‌ను ఆలింగనం చేసుకున్న వీడియో వైరల్ అయిన నేపథ్యంలో, ఆమె తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. నా ప్రతి కదలికను, ప్రతి చిరునవ్వును, ప్రతి కన్నీటి చుక్కను కెమెరాలు విశ్లేషిస్తున్నాయి అంటూ తన ఆవేదనను వ్యక్తం చేశారు. యూఎస్‌ఎ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఇంటర్వ్యూలో ఎరికా మాట్లాడుతూ తన భర్త హత్య కేసు విచారణను కూడా కెమెరాల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. నా భర్తను హత్య చేసినప్పుడు అక్కడ కెమెరాలు ఉన్నాయి. మేము దుఃఖంలో ఉన్నప్పుడు నా కుటుంబం, స్నేహితులపై కెమెరాలు ఉన్నాయి. ఇప్పుడు నాపై కెమెరాలు ఉన్నాయి. అలాంటప్పుడు కోర్టులో ఎందుకు ఉండకూడదు దాచడానికి ఏమీ లేదు. నిజమైన చెడు అంటే ఏమిటో అందరూ చూడాలని ఆమె అన్నారు. మిసిసిపీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్‌ను వేదికపైకి ఆహ్వానిస్తూ, చార్లీ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు, కానీ వాన్స్‌లో నా భర్త పోలికలు కొన్ని చూస్తున్నానని వ్యాఖ్యానించారు. అనంతరం వేదికపైకి వచ్చిన వాన్స్‌ను ఆమె ఆలింగనం చేసుకున్నారు. ఈ సమయంలో ఆమె వాన్స్ జుట్టులోకి వేళ్లు పోనివ్వగా, అతను ఆమె నడుముపై చేతులు వేయడం వివాదానికి దారితీసింది.

## సంక్షిప్తంగా..

### భూ అయస్కాంత తయారీలో చైనాకు చెక్‌పెడుతున్న భారత్!

**న్యూఢిల్లీ,నవంబరు 3:** అరుదైన భూఅయస్కాంతాల (రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్) తయారీ రంగంలో చైనా ఆధిపత్యానికి గండికొట్టేందుకు భారత్ ఓ భారీ వ్యూహంతో ముందుకొస్తోంది. ఈ కీలక రంగంలో తయారీని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన పథకం విలువను మూడు రెట్లు పెంచి రూ. 7వేల కోట్లకు అంటే సుమారు 788 మిలియన్ డాలర్లు పైగా చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన వనరులు, రక్షణ పరికరాల తయారీలో రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ అత్యంత కీలకం. ప్రపంచవ్యాప్తంగా 90 శాతం రేర్ ఎర్త్ ఖనిజాలను చైనాయే ప్రాసెస్ చేస్తోంది. ఇటీవల ఏప్రిల్‌లో ఈ ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు కఠినతరం చేయడంతో ప్రపంచ దేశాలు ఉలిక్కిపడ్డాయి. ఈ అంశంపై తుది కేటాయింపులు మారే అవకాశం ఉన్నప్పటికీ, తాజా ప్రతిపాదన ప్రస్తుతం కేబినెట్ ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. అయితే, చైనా ఆధిపత్యాన్ని సవాలు చేయడం భారత్‌కు అంత సులభం కాదు. నిధుల కొరత, సాంకేతిక నైపుణ్యం లేకపోవడం, రేడియోధార్మిక వ్యర్థాల కారణంగా తవ్వకాలలో పర్యావరణ సమస్యలు వంటి సవాళ్లు ఎదురుకానున్నాయి. ఇదే సమయంలో, మ్యాగ్నెట్ రహిత ప్రత్యామ్నాయాలపై కూడా భారత్ దృష్టి సారిస్తోంది. రేర్ ఎర్త్ ఖనిజాలపై ఆధారపడటాన్ని తగ్గించే సింక్రోనస్ రిలక్టెన్స్ మోటార్ల సాంకేతికతపై పరిశోధనలకు ప్రభుత్వం నిధులు సమకూరుస్తోంది. దేశీయంగా తవ్వకాలు లాభసాటిగా లేకపోవడంతో, విదేశాల్లో మైనింగ్ భాగస్వామ్యాల కోసం ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి.

### రష్యా అణుసంపత్తి శరవేగంగా పెంపు

**మాస్కో, నవంబరు 3:** ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తూ రష్యా తన అణ్వాయుధ సంపత్తిని నిరంతరం పెంచుకుంటోంది. తాజాగా ఖబరోవ్స్క్ అనే మరో శక్తిమంతమైన అణు జలాంతర్గామిని జలప్రవేశం చేయించింది. దీనికి అత్యంత ప్రమాదకరమైన పోసిడాన్ అణు డ్రోన్‌ను అమర్చడం గమనార్హం. యావత్ తీరప్రాంత దేశాలను నాశనం చేయగల సామర్థ్యం దీనికి ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే దీనిని 'డూమ్స్‌డే క్షిపణి' అని పిలుస్తున్నారు. ఈ జలాంతర్గామిని రష్యా రక్షణ మంత్రి ఆంద్రీ బెలౌసోవ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేవీ చీఫ్ అడ్మిరల్ అలెగ్జాండర్ మొయిసేవ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెలౌసోవ్ మాట్లాడుతూ, రష్యాకు ఇది చాలా ముఖ్యమైన రోజని, ఈ కొత్త జలాంతర్గామి దేశ సముద్ర సరిహద్దుల భద్రతను మరింత పటిష్ఠం చేస్తుందని తెలిపారు. రష్యా ఇటీవల నీటి అడుగున పోసిడాన్ డ్రోన్‌ను విజయవంతంగా పరీక్షించింది. ఇది సాధారణ జలాంతర్గాములు, టార్పెడోల కంటే చాలా వేగంగా ప్రయాణించగలదు. ఖబరోవ్స్క్‌తరగతి జలాంతర్గాములపై మోహరించడానికే రష్యా ఈ డ్రోన్లను ప్రత్యేకంగా అభివృద్ధి చేసింది. ఈ జలాంతర్గామిని రూబిన్ సెంట్రల్ డిజైన్ బ్యూరో ఆఫ్ మెరైన్ ఇంజినీరింగ్ రూపొందించింది. భారత నౌకాదళానికి చెందిన విమాన వాహక నౌక ఐఎన్‌ఎస్ విక్రమాదిత్యను పునరుద్ధరించిన సెవ్‌మాష్ షిప్‌యార్డ్ లోనే దీనిని నిర్మించారు. గత 12 రోజుల్లో రష్యా మూడు ప్రధాన ఆయుధ పరీక్షలు నిర్వహించడం గ్లోబల్ భద్రతా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### కరూర్ తొక్కిసలాటపై దర్యాప్తు ముమ్మరంచేసిన సిబిఐ

**కరూరు, నవంబరు 3:** తమిళనాడును కుదిపేసిన కరూర్ తొక్కిసలాట ఘటనపై సిబిఐ దర్యాప్తును వేగవంతంచేసింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టివికె) పార్టీ నిర్వహించిన సభలో జరిగిన ఈ దుర్ఘటనకు సంబంధించి 306 మందికి విచారణకు హాజరుకావాలంటూ సమన్లు జారీ చేసింది. సెప్టెంబర్ 27న వేలుచామీపురంలో జరిగిన ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, 60 మందికి పైగా తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి, ఏడీజీపీలు సోనాల్ మిశ్రా, సుమిత్ శరణ్ పర్యవేక్షణలో సీబీఐ అధికారి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోని బృందం కరూర్‌లో తాత్కాలిక క్యాంపు ఏర్పాటు చేసుకుని విచారణ జరుపుతోంది. ఇప్పటికే ఘటనా స్థలాన్ని పలుమార్లు పరిశీలించిన అధికారులు, ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడి వివరాలు సేకరించారు.

సభ జరిగిన ప్రదేశం సామర్థ్యాన్ని కొలిచి, నిర్వాహకులు భద్రతా నిబంధనలు పాటించారా లేదా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా దుకాణాలు నడిపే వ్యాపారులను కూడా విచారించి వారి వాంగ్మూలాలను నమోదు చేసుకున్నారు. ఈ ఘటనలో నిర్వాహకుల వైఫల్యం, జన నియంత్రణలో లోపాలు, సభకు అనుమతులు ఇచ్చిన అధికారుల పాత్రపై సీబీఐ ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సభకు అనుమతి ఇచ్చిన కరూర్ సిటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మణివన్నన్‌ను అధికారులు రెండు గంటలకు పైగా ప్రశ్నించారు. భద్రతా ఏర్పాట్లు, ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం, నిర్వాహకులతో సమన్వయం వంటి అంశాలపై ఆయన్ను విచారించారు. తాజాగా సిబిఐ 306 మందికి సమన్లు జారీ చేసింది.

# పాకిస్థాన్ అణ్వాయుధాలను పరీక్షిస్తోంది!

**• అదే బాటలో రష్యా, చైనా, ఉత్తర కొరియాలు • బాంబు పేల్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్**



**వాషింగ్టన్, నవంబరు 3:** మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచానికి కొత్త సవాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సిబిఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలాకాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలిపోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం' అని ట్రంప్ వెల్లడించారు. 'రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మా వద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ,అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చర్చించా' అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు.

**చైనా, రష్యాలతో ముప్పే**

చైనాతో వాణిజ్య సంధికి పిలుపునిచ్చిన కొన్ని రోజులకే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనాకు అమెరికా కూడా ఒక ముప్పేనని ఆయన అంగీకరించారు. ఇరు దేశాల మధ్య తీవ్రమైన పోటీ ఉందని, ఒకరినొకరు నిరంతరం గమనించుకుంటూ ఉంటారని తెలిపారు. అమెరికా పవర్‌గ్రిడ్, నీటి సరఫరా వ్యవస్థల్లోకి చైనా చొరబడిందని, మేధో సంపత్తిని దొంగిలిస్తోందని అమెరికన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మీడియా ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "మేము కూడా వాళ్లకు ముప్పుగా మారాం. మేం వాళ్లనుఎప్పుడూ గమనిస్తుంటాం,వాళ్లు మమ్మల్ని ఎప్పుడూ గమనిస్తుంటారు అనిఅన్నారు. అయితే, చైనాతో ఘర్షణ పడటం కంటే కలిసి పనిచేస్తేనే ఇరుదేశాలు మరింత బలంగా ఎదుగుతాయని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. చైనా అణ్వాయుధ సామర్థ్యంగురించి ట్రంప్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చైనా తన అణ్వాయుధాలను చాలా వేగంగా తయారు చేస్తోందని, రాబోయే ఐదేళ్లలో ఈ విషయంలో రష్యా, అమెరికాలతో సమానంగా నిలుస్తుందని అంచనా ఆర్థికంగా చైనాపై తాము పైచేయి సాధిస్తున్నామని చెబుతూనే, రేర్‌ఎర్త్ మినరల్స్ (అరుదైన భూమిఖనిజాలు) విషయంలో చైనాకు తమపై ఆధిపత్యం ఉందని ట్రంప్ అంగీకరించారు. ఆరేళ్లతర్వాత గతనెల 30న దక్షిణ కొరియాలో జరిగిన 32వ అపెక్ ఆర్థిక మంత్రుల సమావేశంలో ఇరు దేశాల నేతలు ముఖాముఖిగా భేటీ అయిన విషయం తెలిసిందే.

**తైవాన్ జోలికెళ్లొద్దు: చైనాకు ట్రంప్ వార్నింగ్**

అమెరికా-చైనా ఇటీవల తమ ట్రేడ్ వార్‌కు కాస్త బ్రేక్ ఇచ్చాయి. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొద్దిమేర సద్దుమణిగాయని అనుకుంటున్నలోపే.. అగ్రదేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాకు వార్నింగ్ ఇచ్చారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తోపాటు ఆ దేశ ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. ఇటీవల దక్షిణ కొరియా వేదికగా డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్ మధ్య జరిగిన భేటీ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. జిన్‌పింగ్‌తో భేటీ తర్వాత ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనాపై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్యకూడా పరిష్కారమైందని చెప్పారు. చైనానుంచి అమెరికా అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. త్వరలోనే వాణిజ్య ఒప్పందం కూడా కుదరనున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఇలా సానుకూల ప్రకటనలు చేసిన ఆయన ఇప్పుడు వార్నింగ్‌లు ఇవ్వడం గమనార్హం.

**నైజీరియాపై అమెరికా సైనిక చర్య: అధ్యక్షుడు ట్రంప్ సంకేతాలు**

నైజీరియాలో క్రైస్తవులపై జరుగుతున్న దాడుల విషయంలో అమెరికా తీవ్రంగా స్పందించింది. ఆ దేశంలో ఉగ్రవాదులను ఏరివేసేందుకు అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వైమానిక దాడులులేదా నేరుగా అమెరికా బలగాలను పంపే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన కీలక సంకేతాలు ఇచ్చారు. ఫ్లోరిడా నుంచి వాషింగ్టన్‌కు ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో తిరిగి వస్తూ ఆయన విలేకరులతో మాట్లాడారు. నైజీరియాలో రికార్డు స్థాయిలో క్రైస్తవులను చంపుతున్నారని, దీనిని తాము ఎంతమాత్రం అనుమతించబోమని అన్నారు. నా మదిలో చాలా ప్రణాళికలుఉన్నాయి. వారు నైజీరియాలో క్రైస్తవులను రికార్డు సంఖ్యలో హత్య చేస్తున్నారు. అలా జరగడానికి మేము అంగీకరించమని ట్రంప్ స్పష్టం చేశారు. ఇటీవల అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రత్యేక ఆందోళన కలిగించే దేశాల జాబితాలో నైజీరియాను చేర్చినట్లు ట్రంప్ గుర్తుచేశారు. నైజీరియా ప్రభుత్వం క్రైస్తవులను రక్షించడంలో విఫలమైతే కఠిన చర్యలు తప్పవని గతంలోనే ఆయన హెచ్చరించారు. అమెరికా హెచ్చరికలపై నైజీరియాకూడా స్పందించింది. ఇస్లామిక్ ఉగ్రవాదులతో పోరాడటానికి అమెరికా సహాయాన్ని స్వాగతిస్తామని, అయితే తమ దేశ ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కోరింది. నైజీరియాలో క్రైస్తవులు, ముస్లింల మధ్య ఘర్షణలు 1950ల నుంచి కొనసాగుతున్నాయి. ముఖ్యంగా 2009 తర్వాత బోకో హరామ్, ఫులానీ పశువుల కాపరులు వంటి రాడికల్ ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు క్రైస్తవ గ్రామాలను, చర్చిలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నాయి. నివేదికల ప్రకారం, ఈ హింసలో ఇప్పటివరకు 45వేల మందికి పైగా క్రైస్తవులు ప్రాణాలు కోల్పోగా, వేలాది చర్చిలు ధ్వంసమయ్యాయి.

# జిపియస్ డివైజ్ సిస్టంతో 3,803 వేలు వాహనాలు సిద్ధం



ఏలూరు ప్రభాతవార్త జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులు, రైసు మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు లారీ అసోసియేషన్ ప్రతినిధులతో రెండు వేర్వేరు సమావేశాల్లో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 108 రైసు మిల్లులు, 234 రైతుసేవా కేంద్రాలలో 85 లక్షలు గోనే సంచులు సిద్ధం చేశామని, వచ్చేవారం నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం అవుతుందని, గత అనుభవాలను జోడించి ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 1 లక్ష మెట్రిక్ టన్నులు టార్గెట్ అదనమని, ప్రతి రైతుకు అవగాహన కల్పించి, తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా సమిష్టిగా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చిన్నచిన్న పొరపాట్లను ముందుగానే సవరించుకుని ముందుకు సాగాలన్నారు. ప్రతి రైతుసేవా కేంద్రంల్లో గోనె సంచులు, టార్పాన్లు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ధాన్యం అమ్మిన 48 గంటల్లోగా రైతులు వారి వారి బ్యాంకుల ఖాతాలో జమ అవుతుందని, ఏవరికైనా సమస్యలు, ఆలస్యం అయిన యెడల టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించవచ్చునని తెలిపారు.

# 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తాం

## ఆరుగొలను ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో సివిల్ సప్లై శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటన

**తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామంలో సోమవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఈ కేంద్రాన్ని ప్రారంభించడం ప్రాముఖ్యతను సంతరించుకుంది. తొలుత గ్రామానికి చెందిన బత్తిరెడ్డి ఏడుకొండలు కు చెందిన ధాన్యాన్ని మొదటిసారిగా ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి కొనుగోలు చేసి దానిని మిల్లుకు






తరలించారు. అయితే ఈ సందర్భంగా జరిగిన సభ పూర్తయ్యేలోగా ఏడుకొండల బ్యాంక్ అకౌంట్లోకి ధాన్యం అమ్మిన సొమ్ము జమ అయ్యింది. దీంతో సభలో చప్పట్లతో ఈ విషయాన్ని వెల్లడించారు ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ ఆరుగాలం పండించే రైతులు కౌలు రైతులు పరిస్థితి ఆవేదనగా ఉంటుందన్నారు గడచిన ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పాలు చేసిందని విమర్శించారు స్వార్థం కోసం వైసిపి ప్రభుత్వం పని చేసిందని ఆరోపించారు. తాను సివిల్ సప్లై శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడానని రైతులకు కష్టం లేకుండా కొత్త టెక్నాలజీతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం 41 వేల కోట్లు సీన్ సప్లై శాఖను అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి గతంలో ధాన్యం సొమ్ము ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే 1470 కోట్ల రూపాయలు రైతులు ఖాతాలో జమ చేసావని చెప్పారు అదేవిధంగా 400 కోట్ల రూపాయలు మిల్లర్లకు ఇచ్చామని వెల్లడించారు. గత ఖరీఫ్ రబీ సీజన్లో ఐదు లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు చేశామని మనోహర్ వివరించారు. గతంలో మిల్లుకు తోలిన ధాన్యం లారీల కింద పడుకుని ఇబ్బందులు పడే వారిని తేమశాస్త్రంలో మోసం జరిగిందని ప్రస్తుతం వైసీపీ నాయకులు ఏ విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో 29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 34 లక్షల బెట్టింగ్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని మంత్రి వెల్లడించారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం 12,000 మంది సిబ్బందిని నియమించమని 34 వేల ట్రాక్టర్లను, 4,000 లారీలను కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచమని తెలిపారు. రైతులు ధాన్యం మిల్లుకు చేరిన వెంటనే 24 గంటల్లోగా వారి ఖాతాలో సొమ్ము జమ అవుతుందని తెలిపారు. రైతులు బిపిటి, సోనా మసూరి ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్మాలని కోరారు ఈ బియ్యం రాష్ట్రంలో ఉన్న 40 వేల ప్రభుత్వ పాఠశాలకు 3600 గురుకుల పాఠశాలలకు సరఫరా చేస్తున్నామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఏమి మిల్లుకు అమ్ముకోవాలో తెలియక కనీస మద్దతు ధర రాక ఇబ్బందులు పడ్డారని అన్నారు. వాట్సాప్ ద్వారా 14,000 మంది రైతులు ధాన్యాన్ని అమ్ముకున్నారని ధాన్యం కొనుగోలు విషయంలో తేమ విషయంలో ఇబ్బందులు తలెత్తితే అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం హయాం లో 9,000 1600 కోట్ల రూపాయలతో వ్యాన్లు కొనుగోలు చేశారని ఇంటింటికి రేషన్ ఇస్తామని చెప్పి వీధి చివర ఉంచి రేషన్ ఇచ్చే వారిని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న 29700 రేషన్ షాపులు ఉన్నాయని ప్రతి నెల ఒకటో తేదీ

7వ పేజీలో

# సమస్యలను నాణ్యతతో పరిష్కరించి, పెండింగు లేకుండా చూడాలి.

## జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



ఏలూరు, ప్రభాతవార్త :జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, ఎస్సి కార్పొరేషన్ ఇడి యం. ముక్కంటి, డిఆర్డీఏ పిడి ఆర్.విజయరాజులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజలు సమర్పించిన అర్జీలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. శాఖలు వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. అర్జీలు పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేదని అధికారులు కలసికట్టుగా పనిచెయ్యాలని సూచించారు. అర్జీలు రీ-ఓపెన్‌కు ఆస్కారం లేకుండా పరిష్కారం చూపాలని, అదే ఫిర్యాదు రెండవ సారి వచ్చినట్లయితే ఆయా అధికారి వైఫల్యం చెందినట్లేనని అటువంటి అధికారులను శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రతి

7వ పేజీలో

# ఎస్పీ అద్నాన్ నయీం అస్మి కి జాతీయస్థాయి అవార్డు

## - అభినందించిన కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం నవంబర్ 3 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి నేర పరిశోధన దర్యాప్తు రంగంలో ఎస్పీ అద్నాన్ నయీం అస్మి కి జాతీయస్థాయి అవార్డు వచ్చినందుకు పూల మొక్కను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్యేక ఆపరేషన్, దర్యాప్తు మరియు ఫోరెన్సిక్ సైన్స్ రంగంలో 2025 సంవత్సరానికి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జరుపుకునే రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా "కేంద్రీయ గృహమంత్రి దక్షత పదక్" అవార్డులను కేంద్ర ప్రభుత్వం ఈ గౌరవాన్ని ప్రకటించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క పశ్చిమగోదావరి జిల్లాకు మాత్రమే దర్యాప్తు రంగంలో అవార్డులను గెలుచుకోవడం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా దర్యాప్తు రంగంలో అవార్డులకు ఎంపికైన వారిలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, అదనపు ఎస్పి వి.భీమారావు, డి.ఎస్.పి ఆర్.జి జయ సూర్య, ఎస్ఐ ఎండి నసిరుల్లా ఉన్నారు. ఉండి మండలంలోని యండగండి గ్రామంలో సంచలనాత్మక కేసుకు సంబంధించిన దర్యాప్తు సందర్భంగా ఈ అవార్డును గెలుచుకోవడం జరిగింది. తులసి అనే మహిళ మృతదేహాన్ని పార్శిల్ రూపంలో అందుకోవడం, దిగ్భ్రాంతికరమైన సంఘటన దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది. జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి నేతృత్వంలో పశ్చిమ గోదావరి పోలీసులు అత్యంత ప్రొఫెషనల్ దర్యాప్తును నిర్వహించి కేసును విజయవంతంగా ఛేదించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుండి స్పెషల్ ఆపరేషన్ అవార్డును అక్టోబర్ 31న పశ్చిమ గోదావరి పోలీసు అధికారులకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమ గోదావరి పోలీసులకు లభించిన ఈ జాతీయ గుర్తింపు భవిష్యత్తులో మరింత గొప్ప సేవ మరియు శ్రేష్ఠతకు ప్రేరణగా



నిలుస్తుందని అన్నారు.

# ప్రతి ఏటా ఇకపై ఉచిత కంటి వైద్య శిబిరాలు

## ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ



తణుకు, నవంబర్ 3 ( ప్రభాత వార్త): తణుకు నియోజకవర్గంలో అంధత్వ నివారణ కోసం ఏడాదికి రెండు, మూడు పర్యాయాలు కంటి వైద్య శిబిరాలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. ఇటీవల తణుకులో ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న వారందరికీ సోమవారం తణుకు కూటమి కార్యాలయంలో ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 228 మంది కాట్రాక్ట్ శస్త్రచికిత్సలు చేయాల్సిన పరిస్థితి ఉందని వారందరికీ త్వరలోనే శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 96 మందికి కంటి చూపు మందగించడంతో వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేసినట్లు తెలిపారు. మరో 125 మందికి కళ్ళజోళ్ళను అందజేశామన్నారు. వైద్య శిబిరం జరిగిన రోజే మరో 380 మందికి కళ్ళజోళ్ళు అందజేశామని వెల్లడించారు.మొత్తం మీద 1127 మందికి కాట్రాక్ట్ శాస్త్ర చికిత్సలతో పాటు కళ్ళజోళ్లను అందించామని వివరించారు. తణుకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పేద ప్రజలందరూ ఈ శిబిరాన్ని వినియోగించుకొని ఫలితాలను పొందడం సంతృప్తినిచ్చిందని అన్నారు. చాలామంది కంటికి సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. దీనిని నివారించడానికి రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో కంటి వైద్య శిబిరాలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెల్లడించారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# మంత్రిగారూ నాటి లేఅవుట్లపై విచారణ జరిపించండి


## - 1800 లేఅవుట్లు 60 ఇళ్లే నిర్మాణం!
## - గ్రామస్థాయిలో అర్హుల వివరాలు సేకరించండి
## - గతంలో అనర్హులకే పెద్ద పేట



ప్రభాతవార్త, చాట్రాయి : గత ప్రభుత్వ హయాంలో వేసిన లే అవుట్లపై విచారణ జరిపించి అర్హులను ఎంపిక చేసేందుకు మంత్రి పార్థసారథి ఉత్తర్వులు జారీ చేయాలని చాట్రాయి మండల ప్రజలు కోరుతున్నారు. జగనన్న కాలనీల పేరుతో చాట్రాయి మండలంలో 18 గ్రామ పంచాయతీలు గాను1800 లేఅవుట్లు వేయగా కేవలం 60 మంది లబ్ధిదారులు మాత్రమే ఇల్లు నిర్మాణం చేశారు. ఇళ్ల స్థలాలు కేటాయించిన అనర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం వల్లే లేఅవుట్లు ఖాళీగా ఉన్నాయని పలువురు తెలియచేస్తున్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రిగా నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి బాధ్యతలు చేపట్టడంతో పేదలందరికీ ఇల్లు మంజూరు అవుతాయని ఆశ ప్రతి ఒక్కరిలో ఉండగా లేఔట్ ల పై విచారణ జరిపించి అర్హులకు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. పేదలకు కొన్ని గ్రామాలలో ప్రభుత్వ భూములను కేటాయించగా మరికొన్ని గ్రామాలలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మరీ ఇళ్ల స్థలాలను కేటాయించారు. ఇళ్ల స్థలాలు కోసం వందలాది మంది దరఖాస్తులు చేసుకోగా అసలైన అర్హులైన వారికి మాత్రమే ఇళ్లస్థలాలు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికి ఆచరణలో అమలు కాలేదు అనే చెప్పాలి. అర్హులకు కేటాయింపు చేస్తే ఎందుకు ఇల్లు ఎందుకు కట్టడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. అవసరం లేని వారికి కూడా ఇళ్ల స్థలాలను కేటాయించటం వల్లే ఇళ్ల నిర్మాణం జరగ లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పార్టీలకతీతంగా నిజమైన లబ్దిదారులకు స్థలాలు కేటాయింపు చేస్తున్నట్లు ప్రచారం జరిగినప్పటికీ వాస్తవ రూపంలో దానికి భిన్నంగా జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందువల్లే అన్ని గ్రామాలలో లేఅవుట్లు నిరుపయోగంగా మారాయని ప్రజలు అంటున్నారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ చాట్రాయి మండలంలో మాత్రం ఏ కాలనీలో సౌకర్యాలు కాన వచ్చిన దాఖలాలు లేవు. కొందరు అర్హులు కూడా ఇల్లు కట్టుకోవాలంటే ముఖ్యంగా నీరు, కరెంటు సౌకర్యం లేదని అందువల్లే వెనుకాడినట్లు తెలుస్తోంది.ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ఇల్లు,ఇళ్ల స్థలాల కార్యక్రమం వాస్తవ రూపంలో ఆ స్థాయిలో కనబడ లేదనేది ప్రజల వాదన.ఊరికి దూరంగా ఉన్నప్పటికీ ఇల్లు కట్టుకుందామని ఆలోచన ఉన్నా కరెంటు నీరు లేకుండా ఏ విధంగా నిర్మాణం చేసుకోవాలని పలువురుఇల్లు కట్టలేదు. జగనన్న కాలనీలో బోరు వెయ్యాలన్నా, పైపులైన్లు వేయాలన్నా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు అనటంలో అతిశయోక్తి లేదు.లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కేటాయించిన ఇళ్ల స్థలాలు నిరుపయోగంగా మారేయని దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని అప్పట్లో ప్రతిపక్షాలు విమర్శలు చేయగా నేడు తెదేపా అధికారపక్షం కావడంతో పేదల ఇంటి నిర్మాణ కల నెరవేరుతుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఇక కరెంట్ విషయానికొస్తే ట్రాన్స్ కో అధికారులు అంచనాలు తయారు చేసి పైకం కట్టాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించినప్పటికీ పైసా కట్టకపోవడంతో ఒక స్తంభం కూడా వెయ్యని పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఇప్పటికైనా మంత్రి పార్థసారథి స్పందించి ఉన్నతాధికారులకు పేదలు ఇల్లు కట్టుకునేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఇల్లు ఉండి స్థలం పొందిన వారి వివరాలు సేకరించి వారి పట్టాలను రద్దుచేసి నిజమైన అర్హులకు అందజేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కన్నుల పండుగగా స్వామివారి కల్యాణోత్సవం

ఆగిరిపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త : శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవం కృత్తికా దీపోత్సవం లో భాగంగా సోమవారం మూడు గుళ్ళ వద్ద స్వయం వ్యక్త శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీనరసింహస్వామి వారి కీ నవ కలిస పంచామృత స్నపన విశేషాలంకరణ సహస్రనామార్చన శ్రీ లక్ష్మీనరసింహ సుదర్శన మూలమంత్ర హోమము శాంతి కల్యాణము పూర్ణాహుతి కార్యక్రమంలో కన్నుల పండుగ నిర్వహించారు. సాయంత్రం నిత్య హోమము బలిహరణ నీరాజన మంత్ర పుష్ప తీర్థప్రసాద వినియోగములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలకు ఉభయ దాతలుగా ఎండురి చంద్రశేఖర్ రావు మిత్ర బృందం మిథెన్ దంపతులు తవ్వా మురళీధర దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమాలు ఆలయ ఈవో సిహెచ్ సాయి





పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం శేషుబాబు అర్చకులు జి రామ అనంత కృష్ణ వేదాంతం లీలా మనోహర్ ప్రసాద్ నిర్వహించబడి నాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# నిత్యవసరసరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయకర్

మొగల్తూరు నవంబర్ 3 (ప్రభాతవార్త) మొగల్తూరు పంచాయితీ పరిధి గరువు పల్లవపాలెంలో సోమవారం ముంతా తుఫాన్ ప్రభావం కారణంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిత్యవసర సరుకులు పంపిణీలో భాగంగా చేపల వేట నిషేధం వలన ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు 50 కేజీలు బియ్యం కేజీ ఉల్లిపాయలు కేజీ బంగాళాదుంపలు కేజీ వంటనూనె కేజీ పంచదార కేజీ కందిపప్పు, ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు వారి చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల్ తాసిల్దార్ కే రాజ్ కిషోర్, గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, సిరిగినీడి రాజ్యలక్ష్మి, కొల్లాటి గోపికృష్ణ, మైల వసంతరావు, తదితరులు



టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నర్సాపురం లో పేరొందిన కపిలమల్లేశ్వర ఆలయం (పెద్ద శివాలయం) ట్రస్ట్ బోర్డు చైర్మెన్ గా వాసవి క్లబ్ మెంబెర్ ఉద్దగిరి అచ్యుత రామయ్య ను,మెంబెర్ గా కనగళ్ల లీల ప్రమాణ స్వీకారం చేసారు. వారిని వాసవి క్లబ్ ప్రెసిడెంట్ నూలి శ్రీనివాస్,సెక్రటరీ బాబ్జీ,ట్రెజరర్ బాలకృష్ణ జోన్



చైర్మెన్ బదరి మరియు ఇతర సభ్యులు కలిసి అభినందనలు తెలియజేశారు.వాసవి క్లబ్ మెంబర్స్ కి ఇంత మంచి అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ప్రభాత వార్త నరసాపురం





**నరసాపురం వీవర్స్ కాలనీలో తుఫాను సహాయంగా కిట్స్ పంపిణీ ఎమ్మెల్యే నాయకర్ కొత్తపల్లి సుబ్బారాయుడు రామరాజు జక్కం శ్రీమన్నారాయణ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు నరసాపురం ప్రభాతవార్త**

## వైద్య సహాయం అందించిన అంజిబాబు, త్రిమూర్తులు



భీమవరం నవంబర్ 3 (ప్రభాతవార్త) : ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల మండలానికి చెందిన కోలా త్రిమూర్తులు భార్య కోలా దేవి గుండె సమస్యతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయాల్సిన అవశ్యకత ఏర్పడింది. ఈ నేపథ్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 35,000/-లను ఆంధ్రప్రదేశ్ కృష్ణ బలిజ పూసల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ గంటా త్రిమూర్తులు అందించారు. ఈ సహాయాన్ని పి ఏ సి చైర్మన్, భీమవరం శాసనసభ్యులు శ్రీ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) చేతుల మీదుగా కోలా కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ "ప్రజలు ఎక్కడ ఉన్నా – వారి ఆరోగ్యం, వారి జీవితం ముఖ్యమైనదే. కష్టసమయంలో అండగా ఉండటం నాయకుని నిజమైన బాధ్యత. కృష్ణ బలిజ పూసల సమాజ అభ్యున్నతికి గంటా త్రిమూర్తులు చేస్తున్న సేవలు ప్రశంసనీయం. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలకు అందరికీ చేదోడు కావాలి. కోలా దేవి త్వరగా కోలుకోవాలని మనసారా కోరుకుంటున్నాను" అన్నారు. చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ "సమాజం మనకు ఇచ్చింది ఎంతో. అప్పుడు తిరిగి సమాజానికి ఉపయోగపడే విధంగా నిలబడటం నా ధర్మం. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఖర్చుల భారం కుటుంబాలను కృంగదీస్తుంది. అలాంటి పరిస్థితుల్లో మనం చేయగలిగినది చేయడం సమాజ సేవ మాత్రమే" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దుల రాము, కార్యదర్శి చాలాబోయిన గోవింద్, జాయింట్ సెక్రెటరీ యలమంచిలి శ్రీనివాసరావు, విస్సకోట వినాయక్ బాబు, ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, కృష్ణ బలిజ రాష్ట్ర డెలిగేట్ దుర్గా బాబాల ప్రసాద్, సంఘ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చూపు కోల్పోయిన దివ్యాంగుడికి 'మానవత' చూపిన వెలుగు

పోడూరు,నవంబర్ 03,(ప్రభాత వార్త): మండలం లో కంటి చూపు కోల్పోయి అంధత్వంతో బాధపడుతున్న విల్లూరు గ్రామానికి చెందిన తమ్మినీడి కేశవరావు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కేశవరావు కంటి చికిత్స చేయించుకోలేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న సంగతి మానవత సభ్యుల దృష్టికి వచ్చింది. మానవత భావంతో స్పందించిన వారు చొరవ తీసుకుని ఆయనకు పాలకొల్లులోని అమరావతి ఐ హాస్పిటల్‌లో ఉచిత కంటి ఆపరేషన్ చేయించే ఏర్పాట్లు చేశారు. ఆపరేషన్ విజయవంతమై కేశవరావు తిరిగి చూపు పొందినప్పుడు ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మానవత సభ్యులు ఆనందానికి హద్దుల్లేవు. ఈ సందర్భంగా కేశవరావు భావోద్వేగంగా మాట్లాడుతూ చూపు లేకుండా జీవితం చీకటిలో కూరుకుపోయింది. కానీ మానవత సభ్యులు నాకు కంటి ఆపరేషన్ చేయించి కొత్త వెలుగును నింపారు. నేను జీవితాంతం వారికి రుణపడి ఉంటానని అన్నారు. మానవత సంస్థ చేసిన ఈ సేవను గ్రామ ప్రజలు, స్థానికులు అభినందించారు. కేవలం సహాయం కాదు, మానవత్వం ఎలా ఉంటుందో చూపించారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ కదలి సుబ్రహ్మణ్యం, ప్రెసిడెంట్ శిరం విశ్వనాథం, జిల్లా మెంబర్ కొత్త సత్యనారాయణమూర్తి, సెక్రెటరీ బండి ప్రసాద్, చిర్ల శ్రీనివాస రెడ్డి, కర్రి కృష్ణారెడ్డి, బాబాల శ్రీనివాసరావు, పదాల జగన్నాథ్ రెడ్డి,ఎ.సత్యనారాయణ, వదలపు వెంకట నరేంద్ర, శ్రీనివాసుల మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హొటళ్ల ను తనిఖీ చేసిన ఆహార తనిఖీ అధికారులు





అత్తిలి –నవంబర్ 3( ప్రభాత వార్త ): కుళ్ళిన నిల్వ ఉన్న మాంసాన్ని హొటళ్ళలో విక్రయిస్తున్నారనే ఆరోపణపై ఆహార తనిఖీ అధికారులు కోనా వెంకట్,శ్రీధర్ రెడ్డి అత్తిలిలోని హొటళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తనిఖీ అధికారి వెంకట్ మాట్లాడితే అత్తిలిలోని శ ర్వ ణా గ్రాండ్ హొటల్ ను తనిఖీ చేయగా అక్కడ ఉన్న రంగు డబ్బాల నుండి శాంపిల్స్ సేకరించినట్లు తెలిపారు. వాటి పరీక్ష నిమిత్తం హైదరాబాద్ పంపినట్లు తెలిపారు. ప్రజారోగ్యానికి భంగం కలిగించే విధంగా ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. హొటళ్ల వారు ఆహార భద్రత నియమాలను పాటించాలని, సురక్షితమైన నీటిని వాడాలని,టేస్టీ సాల్ట్ ను వాడ రాదని, హొటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఆహార పదార్థాలను విక్రయించేవారు ఆహార భద్రతా పరిరక్షణ చట్టం ప్రకారం లైసెన్స్ పొందాలని, రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. లేకుంటే పది లక్షల వరకు జరిమానా విధిస్తారని తెలిపారు. కొన్ని హొటల్ లో పరిశుభ్రత లోపం కనిపించిందని అన్నారు.

## స్టూడెంట్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థిని



మొగల్తూరు నవంబర్ 3 (ప్రభాతవార్త) ఈనెల 26వ తేదీన అమరావతిలో జరిగే స్టూడెంట్ అసెంబ్లీకి మొగల్తూరు మండలం ముత్యాలపల్లి శ్రీ బండి ముత్యాలమ్మ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని తిరుమని పూజ శ్రీ ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు పెనుమత్స రామరాజు సోమవారం తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో నరసాపురంలో నిర్వహించిన క్విజ్ వకృత్వం వ్యాచారచనలతో ప్రతిభ కనబరిచిందన్నారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు పుష్పరాజ్యం సాయిరాం సామ్యూల్ జాన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , పాల్గొన్నారు.

## టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడిగా పుల్లారావు



చాట్రాయి, నవంబర్ 3, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ చాట్రాయి మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా చిమటబోయిన పుల్లారావును రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి నియమించారు. నిజాయితీ నిబద్ధత గల కార్యకర్తగా తెలుగుదేశం పార్టీలో పనిచేసిన పుల్లారావు గత పంచాయతీ ఎన్నికలలో కృష్ణారావు పాలెం సర్పంచ్ గా పోటీ చేసి ఘనవిజయం సాధించారు. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినటువంటి చురుకైన పాత్ర వహిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పదంలో పయనింపజేసేందుకు ఆయన వంతు కృషి చేస్తున్నారు. మంత్రి పార్థసారథి సహకారంతో నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పుల్లారావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పార్థసారథి తనపై ఎంతో నమ్మకంతో మండల బీసీ సెల్ నాయకత్వాన్ని అప్పగించారని మండలంలోని బీసీలను కలుపుకుంటూ పార్టీని మరింత పటిష్టం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తోందని దీన్ని మండలంలో ప్రచారం చేసి పార్టీని మరింత బలోపేతం చేస్తానని చెప్పారు. తనకు బాధ్యత అప్పగించిన మంత్రి పార్థసారథికి, మండలంలోని ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## సమస్యలను నాణ్యతతో పరిష్కరించి, పెండింగు లేకుండా చూడాలి.

దశలో నాణ్యతా పరీక్షలు ఖచ్చితంగా చెయ్యాలని, రైతులకు స్పష్టమైన సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వద్దని అన్నారు. జిల్లాలో 108 రైసు మిల్లులో 85 లక్షలు గోనెసంచులలో 60 లక్షలు గోనెసంచులు బాగున్నాయని, మిగతా 25 లక్షల గోనె సంచులు కూడా ఒకటి రెండు సార్లు పరిశీలించుకుని చిన్న చిన్న చిరుగులు ఉంటే కుట్టిసిద్ధం చెయ్యాలని అన్నారు. రైతులకు నాణ్యమైన గోనే సంచులను మాత్రమే ఇవ్వాలని స్పష్టం చేశారు. బ్యాంకు గ్యారంటీలు సిద్ధం చేసుకోవాలని, అలాగే హమాలీలు, రైతులకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా వెనువెంటనే అన్లోడింగు పూర్తిచేయాలని అన్నారు. ధాన్యం రవాణాలో లారీ ట్రాన్స్ పోర్టు అసోసియేషన్లు ఏటువంటి ఇబ్బందులు రాకుండా, ధాన్యం కొనుగోలులో తమపాత్రను సమర్ధవంతంగా నిర్వహించి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. పిడిఎస్ బియ్యం స్మగ్లింగు అరికట్టడం లో రైసు మిల్లర్లు ప్రభుత్వంకు తోడుగా నిలవాలని అన్నారు. గతేడాది అనుభవంతో తేమశాతం కొలిచే యంత్రాలు రైతు సేవా కేంద్రాలలో, రైసుమిల్లులలో ఒకే కంపెనీ తయారుచేసినవి ఉండాలని జిల్లా జాయింటు కలెక్టరు స్పష్టం చేశారు.రైసు మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ట్రాన్స్ పోర్టు గురించి లారీ యజమానులతో చర్చించి సకాలంలో రవాణా అయ్యేలా చూడాలని, మా రైసు మిల్లులు తరపున కూడా లారీలు ఇవ్వగలమని తెలిపారు. 2024– 25 రభీపంట కాలంలో జిపియస్ తో ఉన్న టెక్నికల్ ప్రాబ్లం వలన కొన్ని లారీలకు ట్రాన్స్ పోర్టు చార్జీలు చెల్లింపు జరగలేదని వాటికి పేమెంటు అయ్యేలా చూడాలని కోరారు. ధాన్యం కొనుగోలులో దళారీ వ్యవస్థను అరికట్టేందుకు, మా టార్గెట్లు పూర్తిఅయ్యేలా అధికారులు సహకరించాలని కోరారు. లారీ ట్రాన్స్ ప్రతినిధులు గతంలో ఉన్న పెండింగు చెల్లింపులు పూర్తి చెయ్యాలని, ఇప్పుడు జరగనున్న ధాన్యం కొనుగోలుకు ట్రాన్స్ పోర్టుకు చెల్లింపులు సజావుగా జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టరు యల్.దేవకీదేవి, సివిల్ సప్లై జిల్లా మేనేజరు పి.శివరామమూర్తి, జిల్లా డియస్ వో ఇ.బి.విలియమ్స్, డిసివో ఆరిమిల్లి శ్రీనివాసు, జిల్లా రైసు మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు యన్.వి.యస్.ప్రసాద రావు, కార్యదర్శి పైడిపాటి శ్రీనివాసరావు, జిల్లా ట్రాన్సుపోర్టు అసోసియేషన్ ప్రతినిధులు, రైసు మిల్లర్స్, లారీ ట్రాన్స్ పోర్టు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## నార్వే చేరుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ఏలూరు/ఢిల్లీ/ఓస్లో, నవంబర్ 03 ప్రభాతవార్త : వారం రోజుల అధికారికహా పర్యటన కోసం నార్వే రాజధాని ఓస్లో చేరుకున్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. భారత కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో ఓస్లో గార్డెర్మోన్ విమానాశ్రయం (%ూుూ%) కు చేరుకున్న భారత ఎంపీల బృందానికి నార్వే ప్రభుత్వ ప్రతినిధులు, ఎంబసీ అధికారులు స్వాగతం పలికారు. లింగ సమానత్వం, మహిళా సాధికారతపైహా ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నార్వే ప్రభుత్వ సహకారంతో, ఆ దేశ రాజధాని ఓస్లో, ట్రోంసో నగరాల్లో నవంబర్ 2నుంచి 8వరకూ జరగబోయే సదస్సులు, నార్వే ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరవుతున్నారు. ఈ పర్యటన కోసం భారతదేశం తరపున ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా ఏడుగురు ఎంపీల బృందాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన విషయం తెలిసిందే.హా"నాలెడ్జ్ ఎక్స్చేంజ్" ప్రోగ్రాంలో భాగంగా జరిగే ఈ పర్యటనలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా భారత ప్రతినిధి బృందం వారం రోజులపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొననుంది. ప్రపంచంలోనే లింగ సమానత్వం ఎక్కువగా ఉన్న దేశాల్లో నార్వే ఒకటి అనేది తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా నార్వే పార్లమెంట్ తో పాటు, వివిధ ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం అయ్యే భారత ఎంపీల బృందం ఆ దేశంలో లింగ సమానత్వం, మహిళ సాధికారత అమలవుతున్న తీరును పరిశీలించనుంది. వీటితో పాటు ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల పెంపునకు సంబంధించి కూడా చర్చలు జరగనున్నాయి.

## దివ్యాంగుడు నరసింహ మూర్తికి బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్

భీమవరం నవంబర్ 3 ప్రభాతవార్త : దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా భీమవరం 13వ వార్డుకు చెందిన దివ్యాంగుడైన గెడ్డం నరసింహ మూర్తికి 45 వేల రూపాయలు విలువచేసే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్ ను సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందజేశారు. దివ్యాంగుడైన నరసింహ మూర్తి భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తుంటారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అమ్మవారి దర్శనార్థం వెళ్లిన సందర్భంలో నరసింహ మూర్తి జిల్లా కలెక్టర్ వారిని ట్రై సైకిల్ ని ఇప్పించవలసిందిగా అభ్యర్థించి ఉన్నారు. వారి అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా బ్యాటరీ ఆపరేటడ్ ట్రైసైకిల్ ను నేడు అందజేయగా నరసింహ మూర్తి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



అత్తిలి/ ఇరగవరం– నవంబర్ 3 (ప్రభాతవార్త): మోంథా తుఫానుతో వరి పంట పాడైపోయిన ప్రతి రైతు నష్టపోకుండా చూడాలని లేదంటే రైతులతో కలిసి ఉద్యమం చేపడతామని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. ఇరగవరం మండలం ఓగిడి, పేకేరు గ్రామాల్లో నేలకొరిగిన వరిచేలను ఆయన పరిశీలించారు. నియోజకవర్గంలో తుఫాను కారణంగా చేతికందే సమయంలో పంట పాడైపోయి చాలామంది రైతులు అల్లాడిపోతున్నారని వారందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. స్వర్ణ పంట పూర్తిగా నేలకొరగి నష్టం కనిపిస్తున్నా, 1318 రకం మాత్రం వర్షాలకు ఈనిక దశలోనే పాడైపోయాయని తాలుగింజ, ఊక వచ్చిపాడైపోయి పంట సగం కూడా దక్కని స్థితిలో ఉందని అన్నారు. అంతేకాకుండా నష్టం నమోదుచేస్తే ఇక సంచి ఇవ్వమని వ్యవసాయాధికారులు చెబుతుండడం బాధాకర మని, అదేమని అధికారులను నిలదీస్తే మాకు ప్రభుత్వ గైడ్‌లైన్స్ అలానే ఉందని చెబుతున్నారని విమర్శించారు. అసలు రైతుకు ఒక రూపాయి ఎక్కువ ఇస్తే ప్రభుత్వ ఖజానాకు నష్టం వస్తుందా అని ప్రశ్నించారు. అన్నం పెట్టే రైతుకు కష్టాన్ని, నష్టాన్ని అధిగమించేలా చేస్తే వచ్చే డబ్బును బీరువాల్లో దాచుకోడని, తిరిగి భూమిపైనే పంటకే ఖర్చుచేస్తారనే విషయం కూటమి నేతలు తెలుసుకోవాలని హితవు పలికారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇన్‌పుట్ సబ్సిడీ అందించారని, రైతుకు తెలియకుండానే ఇన్సూరెన్స్ కట్టేసి పంట నష్టం జరిగినప్పుడు ఆ పంట సమయంలో ఇన్సూరెన్స్ సొమ్ము అందేలా చర్యలు తీసుకోవడమే కాకుండా రైతు భరోసా పేరుతో రూ. 15వేలు ఏడాదికి అందచేసి పెట్టుబడి సాయంగా నిలబడ్డారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం, వ్యవసాయాధికారుల తీరు రైతుల్లో ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. . ఈ కార్యక్రమంలో ఇరగవరం మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, నాయకులు గంటా అప్పారావు, ఎంపీటీసీ భారతి, ఉప్పులూరి జితేంద్ర, సత్తి వెంకటరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, చింతా బాపిరెడ్డి, బెల్లంకొండ సురేష్, ఎంపీటీసీ దొమ్మేటి శ్రీనివాస్, కృష్ణారెడ్డి, సత్తి సత్తిబాబు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు



అత్తిలి –నవంబర్ 3( ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా 32 వ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి,జక్కం శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా మహాసభలు నవంబర్ 10,11న అత్తిలి షాదీ ఖానా భవనంలో జరుగుతుందని తెలిపారు. మహాసభలు జయప్రదం చేయాలని అత్తిలి పురవీధుల్లో ప్రజల నుండి వ్యాపారుల నుండి విరాళాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కౌరు పెద్దరాజు సహాయ కార్యదర్శి బళ్ల చిన్న వీరభద్రరావు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ కూలీల సమస్యలపై నిరంతరం సంఘం పోరాటం చేస్తుందని తెలిపారు. ఉపాధి హామీలో కొత్త కొత్త యాప్ల ద్వారా కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు. ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు. జక్కం శెట్టి వెంకటలక్ష్మి. సహాయ కార్యదర్శిలు యడ్ల చిట్టిబాబు. శేషపు ఆశ్రయ్య. వనం రాంబాబు. కె వి పీ ఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్. జిల్లా కమిటీ సభ్యులు షేక్ పాదుషా ముడే మోజెష్ యడ్ల మోహన్ రావు. కావాడ మరియమ్మ . కండెల్లి రమేష్. బందారు వెంకటేశ్వరావు . పెచ్చెట్టి నరసింహమూర్తి పాల్గొన్నారు.

## గిరిజనుల ఆత్మగౌరవం దెబ్బతీయొద్దు

**ఆయుధ డిపో పోరాటంలో గిరిజనులకు అండగా ఉంటాం!**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు,**
**సిపిఐ కేంద్ర కమిటీ సభ్యురాలు వనజ,**



జీలుగుమిల్లి, అక్టోబర్–03, ప్రభాతవార్త: గిరిజనుల ఆత్మగౌరవం దెబ్బతీయవద్దని, వారి అభిప్రాయానికి గౌరవం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ కేంద్ర కమిటీ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. సోమవారం మండలంలోని వంకావారిగూడెం పంచాయతీలో నిర్మించబోవు నేవీ ఆయుధ డిపో నిర్మాణం వద్దని, ప్రజాభిప్రాయం గౌరవించాలని కోరుతూ వామపక్షాల నాయకులు మడకం వారి గూడెం, చీమలవారిగూడెం, దాట్లవారిగూడెంలో పర్యటించారు. అనంతరం దాట్లవారిగూడెంలో జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఆయుధ కర్మాగార నిర్మాణంలో సొంత ప్రయోజనం తప్ప మరొకటి లేదని విమర్శించారు. గత వైకాపా ప్రభుత్వంలో ఆయుధ డిపో నిర్మాణం ఎందుకు వద్దన్నారు, ఇప్పుడు ఎందుకు కావాలంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం నిర్మించిన ఇళ్లల్లో నేటికీ మౌలిక వసతులు అత్యంత దారుణంగా ఉన్నాయని విమర్శించారు. ఆయుధ డిపో నిర్మాణంలో ప్రభుత్వాలు నిర్ణయం కుదరదని, అంతిమంగా గిరిజన చట్టాల ప్రకారం 1/70 చట్టం, పీసా చట్టం తీర్మానాలదే నిర్ణయం అన్నారు. గిరిజనులకు మోసపూరితమైన మాటలు చెప్పవద్దని అన్నారు. ఇక్కడి గిరిజనులు ఆత్మగౌరవన్ని దెబ్బతీయొద్దని అన్నారు. ఈ డిపో నిర్మాణం వల్ల గిరిజనులు అంత కూలీలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుధం డిపో నిర్మాణం నిలుపుదల కోసం గిరిజనులు అంతా సంఘటితంగా ఉండాలని, మీ వెనుక కమ్యూనిస్టులు ఉన్నారని గుర్తుంచుకోవాలని, మీకు ఈ విషయంలో పూర్తి అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రవి, సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎంఎస్ నాగరాజు, రాఘవన్న సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ నాయకులు హరినాథ్, ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు మడకం వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు కారం ధారయ్య, కొప్పుల నాగరాజు, సిపిఎం మండల కార్యదర్శి దుర్గారావు,తెల్లం రామకృష్ణ, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ తగరం బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవంలు చేసారు. తొలుత తాడిపల్లిగూడెం ఎస్.వి.ఆర్ హౌసింగ్ బోర్డు వద్ద నూతన రైతు బజార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆరుగొలను గ్రామం ప్రత్తిపాడు వంతెన నుండి ఆరుగొలను మీదుగా, కొత్తూరు గ్రామం వరకు 2 కోట్ల 97 లక్షల విలువగల రోడ్డు ప్రారంభించారు. అనంతరం ఆరుగొలనులో డొక్కా సీతమ్మ విగ్రహాన్ని మంత్రి మనోహర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, సర్పంచ్ పీతల బుచ్చిబాబు, సొసైటీ అధ్యక్షుడు ఉప్పలపాటి సత్యనారాయణ, కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు సక్రమంగా పనిచేయండి
### -ఎండిఓ సత్యనారాయణమూర్తి

చాట్రాయి, నవంబర్ 3, ప్రభాతవార్త : సచివాలయ ఉద్యోగులు సక్రమంగా పని చేసి ప్రజలకు సేవలు అందించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి సత్యనారాయణమూర్తి చెప్పారు. మండలంలోని బూరుగు గూడెం సచివాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగం మరింత చేరువ చేరువ కావాలని ఆయన కోరారు. ప్రజలకు గ్రామాల్లో ఉన్న సమస్యలను సచివాలయాలలోనే పరిష్కారం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సచివాలయానికి వచ్చిన ప్రజలకు సిబ్బంది జవాబుదారీగా పనిచేస్తే ప్రజలు మండల కేంద్రానికి వచ్చే అవసరం ఉండదని చెప్పారు. సచివాలయాల్లో పనులు జరగటం లేదని ఫిర్యాదులు వస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్:9704502377

హొటళ్ల ను తనిఖీ చేసిన ఆహార తనిఖీ అధికారులు.



అత్తిలి –నవంబర్ 3( ప్రభాత వార్త ): కుళ్ళిన నిల్వ ఉన్న మాంసాన్ని హొటళ్ళలో విక్రయిస్తున్నారనే ఆరోపణపై ఆహార తనిఖీ అధికారులు కోనా వెంకట్,శ్రీధర్ రెడ్డి అత్తిలిలోని హొటళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తనిఖీ అధికారి వెంకట్ మాట్లాడితే అత్తిలిలోని శ ర్వ ణా గ్రాండ్ హొటల్ ను తనిఖీ చేయగా అక్కడ ఉన్న రంగు డబ్బాల నుండి శాంపిల్స్ సేకరించినట్లు తెలిపారు. వాటి పరీక్ష నిమిత్తం హైదరాబాద్ పంపినట్లు తెలిపారు. ప్రజారోగ్యానికి భంగం కలిగించే విధంగా ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. హొటళ్ల వారు ఆహార భద్రత నియమాలను పాటించాలని, సురక్షితమైన నీటిని వాడాలని,టేస్టీ సాల్ట్ ను వాడ రాదని, హొటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఆహార పదార్థాలను విక్రయించేవారు ఆహార భద్రతా పరిరక్షణ చట్టం ప్రకారం లైసెన్స్ పొందాలని, రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. లేకుంటే పది లక్షల వరకు జరిమానా విధిస్తారని తెలిపారు. కొన్ని హొటల్ లో పరిశుభ్రత లోపం కనిపించిందని అన్నారు.



వంగవీటి రాధాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ నాయకుడు దాసరి శ్రీనివాస్. చిత్రంలో న్యాయవాది ఎర్రం శెట్టి ఫనికర్ తదితరులు. నరసాపురం ప్రభాతవార్త

## 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తాం

నుండి పదో తేదీ వరకు బియ్యం పంచదార ఇస్తున్నారని అవకాశాన్ని బట్టి కందిపప్పు కూడా ఇస్తామని చెప్పారు. ఈ క్రప్ నమోదు విషయంలో రైతులు కౌలు రైతులు ఇబ్బందులు పడవద్దు అని సమస్యలు వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తారని మంత్రి ప్రకటన చేశారు. ప్రతి రైతు కేంద్రంలో 30 తార్పాలిన్ ఇచ్చామని అవి రైతు భరోసా కేంద్రాల్లో ఉన్నాయని చెప్పారు త్వరలో రైతులకు సబ్సిడీపై వాటిని అందజేస్తామని చెప్పారు 12 వేల మంది రైతు భరోసా కేంద్రంలో సిబ్బందికి రెండు నెలలుగా సెక్షన్ ఇస్తున్నామని రైతులకు సిబ్బంది మర్యాద ఇవ్వాలని త్యామశాత విషయంలో పొరపాటు జరగకూడదని మంత్రి మనోహర్ సిబ్బందిని హెచ్చరించారు. ఈ ఏడాది మిల్లర్లు మంచిగా స్పందించారని కితాపించారు. రైతులు విషయంలో ఎటువంటి అలజడి సృష్టించవద్దని రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని మంత్రి ప్రకటించారు. ఇటీవల సంభవించిన తుఫానులో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని చెబుతూ ధాన్యం కొనుగోలు విషయంలో దళారులను ప్రోత్సహించవద్దని హెచ్చరించారు. ప్రతినెల 2700 వందల కోట్ల రూపాయలు నగదు పింఛన్లు పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. త్వరలో గ్రామాల అభివృద్ధి పై కార్యాచరణ రూపొందిస్తున్నామని చెబుతూ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ రోడ్ల విషయంలో ఆవేదన చెందడం సమంజసమని ఈ విషయం ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావిస్తామని తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో అభివృద్ధి విషయంలో తమ మద్దతు పలుకుతామని చెప్పారు. కూటమిలో ఉన్న నాయకులు చిన్న విషయాల్లో మనస్పర్ధలు రాకుండా చూసుకోవాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని చెబుతూ గత వైసిపి ప్రభుత్వం లో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన రోడ్ల విషయంలో నిర్లక్ష్యం చూపడం వల్ల ఆ పార్టీ ఓటమికి గురైందని మీకు కూడా అదే గతి పడుతుందని పలువురు విమర్శిస్తున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్పుట్ సబ్సిడీ ఇప్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో పవన్ కళ్యాణ్ చేసిన శపథం నెరవేరిందని చెప్పారు. ఈ నియోజకవర్గ ప్రజలు 63 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చారని వారి కనీసంవత్సరాలు చేర్చలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని విమర్శించడం లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ధాన్యం అమ్మిన రైతులకు ఏ విధమైన జాప్యం లేకుండానే 24 గంటల్లోనే వారికి డబ్బు జమ కావడం జరుగుతుందని రైతుల తరపున నేను ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలును నిర్ణయించడం జరిగిందని, అంచనాలకు మించి దానం కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే దాన్ని కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ విసి అండ్ ఎండి ఢిల్లీ రావు, డైరెక్టర్ ఆర్.గోవిందరావు, చైర్మన్ తోట మెహర్ సీతారామ సుధీర్, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, సిరి బాలరాజు, సొంగ రోషన్ కుమార్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జెఎస్పీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, బిల్డింగ్ అసోసియేషన్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వలవల బాబ్జ, ఆరుగొలను సర్పంచ్ పి బుచ్చిబాబు, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, అగ్రికల్చర్ జెడి జెడ్ వెంకటేశ్వరరావు, డీఎస్ఓ సరోజ, డి సి ఓ ఎస్ మురళీకృష్ణ, ఏడిఏ ఆర్ గంగాధర్ రావు, స్థానిక నాయకులు, తదితరులు

# కేంద్రం రూ. 2 లక్షల పరిహారం

### క్షతగాత్రులకు రూ. 50 వేలు ఆర్థిక సాయం

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** చేవెళ్ల బస్సు ప్రమాద సంఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధిక ప్రాణనష్టం కలుగడం బాధాకరమని అన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. పీఎంఎన్‌ఆర్‌ఎఫ్ కింద మృతులకు రూ.2 లక్షల చొప్పున గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ప్రధాని ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. చేవెళ్ల బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ సంఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వారికి ఆగిన ఆర్థిక సహాయంతో పాటు గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేయాలని సీఎస్, డీజీపీలను ఆదేశించారు. ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. మంత్రులు, ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ వారికి అందుబాటులో ఉండాలన్నారు. సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పరిస్థితిని సమీక్షించేందుకు ఆర్టీసీ ఎండీ, రవాణా కమిషనర్, అగ్నిమాపక డీజీలను సంఘటనా స్థలానికి వెళ్లాలని ఆదేశించారు. ఇలా ఉండగా సంఘటనా స్థలానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు, విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, యాదయ్య, మనోహర్‌రెడ్డి వెళ్లారు. బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం నుంచి తగిన సహాయ సహకారాలు అందజేస్తామని భరోసా ఇచ్చారు.

# రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

**చేవెళ్ల, నవంబరు 3, ప్రభాతవార్త :** చేవెళ్ల ఆసుపత్రిలో ప్రమాదంలో మృతి చెందిన క్షతగాత్రులను మృతి చెందిన వారిని రాష్ట్ర ఐటి శాఖ,పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల శ్రీధర్‌బాబు, వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రవాణ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్లు ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, రాంమోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డిలు పరామర్శించారు, చేవెళ్ళ రోడ్డు ప్రమాదం దురదృష్టకరమని ప్రభుత్వం మృతుల కుటుంబాలకు 7లక్షల రూపాయలు అందిస్తామన్నారు. గాయపడినవారికి మెరుగైన వైద్యం అందిస్తామన్నారు, ప్రమాదవిషయం తెలిసిన వెంటనే సిఎం రేవంత్ రెడ్డి స్పందించి రాష్ట్ర యంత్రాంగాన్ని మంత్రులను అప్రమత్తం చేశారన్నారు, వెంటనే ప్రమాదస్థలంకు వెళ్లాలని సిఎం ఆదేశాలిచ్చారన్నారు, ప్రభుత్వ యంత్రాంగం మొత్తం సహాయచర్యలు ముమ్మురంగా చేస్తుందన్నారు, ప్రమాదానికి గల కారణాలను తెలుసు కోనేందుకు శాఖపరమైన విచారణకు ఆదేశించామన్నారు. ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్యం అందిస్తామని వెల్లడించారు.

# మమ్మీ బస్ ఎక్కాను..

### అదే అఖిలారెడ్డి ఆఖరు కాల్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** 'మమ్మీ బస్ ఎక్కాను..' ఆ కూతురు తల్లికి చేసిన ఆఖరు ఫోన్ ఇది. బస్సు దిగిన తర్వాత కూడా ఫోన్ చేసే అలవాటు ఉన్న ఆమె గొంతు శాశ్వతంగా మూగబోయింది. చేవెళ్ల బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన అఖిలారెడ్డి స్వగ్రామం యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్. బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసిన అఖిలారెడ్డి మంచి అవకాశాల కోసం హైదరాబాద్‌లో ఎంబీఏ చదువుతోంది. ఇటీవల ఆమె కోసం తల్లిదండ్రులు మొబైల్ ఫోన్ కొనుగోలు చేశారు. ఫోన్ తీసుకువెళ్లాలని సూచించడంతో శనివారం స్వగ్రామానికి వచ్చిన అఖిల సోమవారం ఉదయం హైదరాబాద్ బస్సు ఎక్కింది. తాను బస్సు ఎక్కానని తల్లికి చెప్పింది. ఉదయం 8 గంటలకు హైదరాబాద్‌లో బస్సు దిగిన తర్వాత మళ్లీ తల్లికి ఫోన్ చేసే అలవాటు ఉంది. కానీ ఈరోజు అఖిల నుంచి ఫోన్‌రాలేదు. అప్పటికే చేవెళ్ల ప్రమాదంలో అఖిలారెడ్డి ప్రాణాలు కోల్పోయింది. బస్సు ప్రమాద సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈరోజు ప్రయాణం మానుకోవాలని చెప్పినా ఆమె వినలేదని, కాలేజీలో స్పోర్ట్స్ వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. ప్రమాదాలు తగ్గాలంటే ఈ ప్రాంత రోడ్డు బాగు పడాలని బాధిత కుటుంబీకులు అన్నారు. తరచూ డ్రంక్ అండ్ డ్రైవ్ రైడ్స్ జరగాలని డిమాండ్ చేశారు.



అఖిలారెడ్డి

# ఆది నుంచీ ఉల్లంఘనుడే!

### కంకర టిప్పర్‌కు పెండింగ్ చలానాలు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** చేవెళ్ల బస్సు ప్రమాదానికి కారణమైన కంకర్ టిప్పర్ పలుమార్లు నిబంధనలు ఉల్లంఘించినట్టు తెలుస్తున్నది. ఆర్టీసీ హైర్ సర్వీసు బస్సును ఢీకొట్టిన టిప్పర్ టీజీ06టీ3879 నెంబర్‌పై రిజిస్టర్ చేశారు. ఈ టిప్పర్ రెండుసార్లు నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలంగాణ పోలీసులు చలానా విధించారు. కానీ ఇప్పటి వరకు ఒక్క చలానా కూడా చెల్లించకపోవడం యాజమాని బాధ్యతారాహిత్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఈ యేడాది ఫిబ్రవరి 18న రామచంద్రాపురం, సెప్టెంబరు 10న మియాపూర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో చలానాలు విధించారు. భారీ వాహనాలకు అనుమతి లేని ప్రదేశంలో టిప్పర్ ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ రెండుసార్లు నిబంధనలను ఉల్లంఘించగా రూ.1600 చొప్పున రూ.3200 చలానాలు పెండింగ్‌లో ఉన్నాయి. యూజర్ ఛార్జీలతో కలిపి రూ.3270 చెల్లించాల్సి ఉన్నా ఇప్పటి వరకు వాటి గురించి యజమానులు పట్టించుకోలేదు. నిత్యం చేవెళ్ల మార్గంలో నడిచే ఈ టిప్పర్‌ను రవాణా, పోలీసు యంత్రాంగాలు తనిఖీ చేయకపోవడం విడ్డూరమని అంటున్నారు. తాజాగా ఈ సంఘటనతోనైనా అధికారులు మేల్కొంటారా లేదా వేచి చూద్దాం. ఇలా ఉండగా ప్రమాదానికి టిప్పర్ డ్రైవర్ కారణమే కాకుండా ఓవర్‌లోడ్ ఉన్నట్లు భావిస్తున్నారు.




# చేవెళ్ల రహదారి రక్తసిక్తం

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్

## 19 మంది దుర్మరణం.. 25 మందికి గాయాలు

## మృతుల్లో పసికందుతో పది మంది మహిళలు



**చేవెళ్ల, నవంబరు 3, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల వద్ద ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సును వేగంగా వచ్చిన కంకర టిప్పర్ ఢీకొట్టడంతో 19 మంది మృత్యువాత పడ్డారు. మరో 25 మంది గాయాల పాలయ్యారు. ఈ విషాద సంఘటన సోమవారం హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. తాండూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న తాండూర్ డిపో బస్సు (టిఎస్34టిఎ 6354)ను ఎదురుగా రాంగ్‌రూట్‌లో వస్తున్న కంకర టిప్పర్ (టిజి06టి.3879) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందారు.

అదేసమయంలో వెనక నుంచి మరో బస్సులో వస్తున్న మహిళా పోలీసు బృందం వారిని కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. మృతదేహాలను బయటకు తీసుకునేందుకు మూడు గంటల సమయం పట్టింది. పటాన్‌చెరు నుండి వికారాబాద్ వైపు వెళ్తున్న కంకర టిప్పర్ చేవెళ్ల మండలం మీర్జాగూడ మలుపు వద్ద బస్సును ఢీకొట్టింది. రోడ్డుపైన గుంత ఉండడంతో టిప్పర్ డ్రైవర్ గుంతను తప్పించబోయి ఎదురుగా వస్తున్న బస్సు ను అతివేగంగా ఢీకొట్టాడు. టిప్పర్‌లో ఉన్న కంకర మొత్తం బస్సులోపలికి పడి ప్రయాణికులను కప్పేసింది. ఒకవైపు టిప్పర్, మరోవైపు కంకరమీద పడ టంతో ప్రయాణికులు ఆర్తనాదాలు మిన్నంటాయి. ఊపిరి ఆడక 19 మంది అక్కడికక్కడే మరణించారు.

**మృతులు..**

1.కల్పన(45)-బోరబండ, 2.తారిఫ్‌బాయ్-ధన్నారం తండా, 3.అఖిలా రెడ్డి- యాలాల, 4.నాగమణి- కర్ణాటక, 5.గున్నమ్మ-బోరబండ, 6.మాగల హనుమంతు- నీటూర్, 7.షేఖ్ కాలేద్ హుసేన్-తాండూర్, 8.తబస్సుమ్ జాహ - తాండూర్, 9.నందిని - తాండూర్, 10.డ్రైవర్ దస్తగిరి బాబా-మంతటి, 11. తళియాబేగం- తాండూర్, 12.బందప్ప-హాజీపూర్, 13.లక్ష్మి- హాజీపూర్, 14.ముస్కన్ బేగం-తాండూర్, 15.ఆకాష్ కమ్లే -తాండూర్, 16.సాయిప్రియ- తాండూర్, 17.తనూష - తాండూర్, 18.40 రోజుల పసికందు (తాండూర్), 19.కె.వెంకటమ్మ - తాండూర్.

**గాయపడిన వారు..**

వెన్నెల (మల్కాజిగిరి), రవి (వికారాబాద్), మహమద్ యూనిస్(తాండూర్), అన్సూజ (గోంగుపల్లి),సుజాత (అస్తెపూర్), రాజా(తాండూర్), వెంకటయ్య (వికారాబాద్), అబ్దులల్ రజాక్(వికారాబాద్), బుజ్జిభాయ్ (దన్నారం), అశోక్ కుమార్ రెడ్డి(దౌల్తాబాద్), నవీన్ (యాలాల్), నందిన(దారుర్), శ్రీను (తాండూర్),బస్వరాజ్ (కోకట్), ప్రేరణ (వికారాబాద్), శ్రీసాయి(తాండూర్), అక్రమ్ (తాండూర్), అస్లామ్ (తాండూర్), జయసుధ (కేరెల్లి),జగదీష్ (బీరారెడ్డిపల్లి), అబ్దుల్‌వాజిత్ (తాండూర్).

## టిప్పర్ దూకుడును ముందే గమనించాం

### మా బస్సును డ్రైవర్ రోడ్డు కిందకు దింపాడు

### అయినా టిప్పర్ వచ్చి ఢీకొట్టింది



బస్సు ప్రమాదం ఉదయం 6:40 నుంచి 7 గంటల మధ్యలో జరిగింది. మేము ప్రయాణించే బస్సు నెమ్మదిగానే వెళుతోంది. టిప్పర్ చాలా వేగంగా దూసుకొచ్చింది. అది గమనించిన బస్సు డ్రైవర్ మా బస్సును రోడ్డు కిందకు దింపాడు. అయినా టిప్పర్ వచ్చి ఢీకొట్టింది. చిట్టెంపల్లి దగ్గర ఓ ప్రయాణికురాలికి టికెట్ ఇచ్చి ఇలా కూర్చున్నాం అంతే. ప్రమాదం జరిగిపోయింది. అది జరుగుతది అనే విషయం కూడా తెలియకుండా వేగంగా జరిగిపోయింది. కొంతమంది పోలీసులు కూడా సిటీకి వెళ్లడానికి బస్సు ఎక్కారు. ప్ర యా ణికుల తో పాటు ఉద్యో గులు, విద్యా ర్థులు కూడా ఉన్నారు.

– రాధ, బస్సు కండక్టర్

# ప్రమాదంపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి.. కీలక ఆదేశాలు

### హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో గాంధీ, ఉస్మానియాలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఉత్తర్వులు

### ప్రమాదంపై ప్రధాని మోడీ సంతాపం, రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

### ఘటనా స్థలానికి వెళ్లిన మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు, ఎపి సిఎం చంద్రబాబు, పవన్, లోకేశ్, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, కెటిఆర్ స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** రంగారెడ్డి జిల్లాలో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదవార్త తెలియగానే ఆయన తక్షణమే స్పందించి, సహాయక చర్యలను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని ఉన్నతాధికారులను సూచించారు. క్షతగాత్రుల ప్రాణాలు కాపాడటమే ప్రథమ కర్తవ్యమని సీఎం స్పష్టం చేశారు. గాయపడిన వారిని వెంటనే హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు తరలించి, అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీలను ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని కోరారు. బాధితుల కోసం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పరిస్థితి విషమంగా ఉన్న వారిని కాపాడేందుకు నిపుణులైన వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనను ఒక హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో పరిగణించి, అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. అదేవిధంగా గాయపడిన వారికి రూ. 50 వేల పరిహారం అందిస్తామని వెల్లడించారు. ఈ ప్రమాదంపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంటనే ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. ఆర్టీసీ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకోవాలని ఆదేశించారు. చేవెళ్లలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 19 మంది మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు, ఈ దుర్ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని పవన్ కల్యాణ్ కోరారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు నారా లోకేశ్ పేర్కొన్నారు.



**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కెసిఆర్, కెటిఆర్**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు మృతి చెందడం పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేసీఆర్ స్పందిస్తూ... ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ప్రమాదంపై విచారణకు ఆదేశం: మంత్రి పొన్నం

**చేవెళ్ల నవంబరు 3, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం పై విచారణకు ఆదేశించామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు, ప్రమాదం తెలిసిన వెంటనే ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి ప్రమాదసంఘటన స్థలం ను పరిశీలించారు, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు, మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అప్పగించాలని ఆదేశించారు, మంత్రి ఆదేశాల మేరకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి హైద్రాబాద్ ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆసుపత్రుల నుండి హుటాహుటిన వచ్చిన డాక్టర్లు, మృతదేహాలను పోస్టుమార్ట చేసారు, తాండూర్ నుండి హైద్రాబాద్‌కు వెళ్తున్నటువంటి ఆర్టీసీ బస్సును టిప్పర్ రాంగ్‌రుట్లో వచ్చి బస్సును ఢీ కోట్టడం వల్లనే ప్రమాదం జరిగిందన్నారు, టిప్పర్‌లో కంకర ప్రయాణికుల పై పడి కప్పడంతో ప్రయాణికులు ఊపిరాడక మరణించారన్నారు, వెంటనే సంఘటన స్థలం నుండి క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు తరలించారని, మరణించిన 19 మంది కుటుంబాలకు ప్రభుత్వం తరుపున ఏడు లక్షల రూపాయలు సహాయం అందిస్తుందని, గాయాలైనవారికి మెరుగైన వైద్యం, రెండు లక్షలు అందిస్తామని తెలిపారు, మృతదేహాలను పరిశీలించి ఆసుపత్రిలో ఉన్న క్షతగాత్రులను రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య, అడిషినల్ డిజిపి మోహన్ భగవత్. సైబరాబాద్ కమిషనర్ మహంతి. జిల్లా గ్రంధాలయ చైర్మెన్ మధుసుదన్ రెడ్డి మాజి ఎమ్మెల్యే రత్నం సబితా ఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పరామర్శించారు,



# మృతుల్లో 13 మంది తాండూరు ప్రాంతీయులే

### జిల్లా అంతటా విషాధం

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి/తాండూరు:** మీర్జాగూడ రోడ్డు ప్రమాదం జిల్లాను విషాధ ఛాయల్లో ముంచేసింది. బస్సులో ప్రయాణిస్తున్న 70 మంది లో 19 మంది మృత్యువాత పడ్డారు. అందులో తాండూరు పరసర ప్రాంతానికి చెందినవారే 13 మంది ఉన్నారు. ఆర్టీసీ (టీజీ 34టీఏ 6354)ను రాంగ్ రూట్‌లో వచ్చిన కంకర టిప్పర్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

**ముగ్గురు అక్కా చెల్లెళ్లు..**

తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలం పేర్కంపల్లికి చెందిన ఎల్లయ్యగౌడు తాండూరులో నివసిస్తున్నారు. ఆయనకు ఐదుగురు సంతానం. వారిలో నలు0గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. ట్రావెల్ ఏజెన్సీ నడుపుతున్న ఎల్లయ్య ఇటీవల పెద్ద కూతురు అనూష వివాహం చేశారు. రెండో కుమార్తె తనూష ఎంబీఏ చదువుతూ ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. మూడు కూతురు సాయిప్రియ కోఠీ ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ చదువుతోంది. నాలుగవ కుమార్తె నందిని అదే కాలేజీలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ అభ్యసిస్తోంది. కుమారుడు టెన్త్ చదువుతున్నాడు. గత నెల 15న అనూష వివాహం కోసం వచ్చిన కుమార్తెలను సోమవారం తాండూరులో తండ్రి బస్సు ఎక్కించాడు. పెళ్లి సందర్భంగా ఆనందంగా గడిపిన తనూష, సాయిప్రియ, నందిని చేవెళ్ల వద్ద బస్సు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఒకేసారి ముగ్గురు అక్కాచెల్లెళ్లు ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబంలోనే కాకుండా పట్టణంలో విషాధఛాయలు అలముకున్నాయి. స్వగ్రామం పేర్కంపల్లిలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.



**మెట్టినింటికి వెళ్తూ..**

తాండూరు పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన వెల్డర్ ఖాలేద్‌కు కుమార్తె సలేహా (20) వివాహం జరిపించాడు. ఆమె కాన్పు కోసం పుట్టింటికి వచ్చి మూడు నెలల క్రితం పాపకు జన్మనిచ్చింది. వారిద్దరినీ అత్తగారింటికి పంపేందుకు బస్సులో బయలుదేరారు. ప్రమాదంలో ఖాలేద్ సహా తల్లీ కూతురు ప్రాణాలు కోల్పోయారు. ఒకే కుటుంబంలో ముగ్గురు చనిపోవడంతో తాండూరులో విషాధఛాయలు అలముకున్నాయి. వారి కుటుంబీకులను ఓదార్చడం స్థానికులకు సాధ్యం కాలేకపోయింది. ఇలా ఉండగా పట్టణంలోని విశ్వంభర కాలనీకి చెందిన అబ్దుల్ మాజీద్ బేకరీలో పనిచేస్తుంటారు. తన భార్య తబస్సుమ్ (35)తో పాటు ముగ్గురు పిల్లలతో కలిసి హైదరాబాద్ బయలుదేరారు. ప్రమాదంలో కంకరలో చిక్కుకున్న తబస్సుమ్ ప్రాణాలు వదిలింది. ఆమె పిల్లలు సురక్షితంగా బయటపడ్డారు. కర్నాటక రాష్ట్రం ముదేళ్లికి చెందిన నాగమణి (45) కూడా ప్రమాదంలో మృత్యువాతపడింది.

**పర్‌ఫెక్ట్ డ్రైవర్‌కు ఆఖరి డ్యూటీ..**

మంచి డ్రైవర్‌గా గుర్తింపు పొందిన బస్సు డ్రైవర్ దస్తగిరి బాబా ఈ ప్రమాదంలో చనిపోయారు. బషీరాబాద్ మండలం మంతట్టికి చెందిన దస్తగిరి (45) ఇరవై ఏండ్లుగా తాండూరులో నివాసం ఉంటున్నారు. ఇద్దరు భార్యలు, సంతానం ఉన్నారు. గతంలో టిప్పర్, లారీ డ్రైవర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. పదేండ్లుగా ఆర్టీసీ బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. హైర్ సర్వీసు బస్సుకు డ్రైవర్‌గా ఇటీవల విధుల్లో చేరాడు. రోజూ హైదరాబాద్‌కు తాండూరు నుంచి బయలుదేరే మొదటి బస్సు సర్వీసు ఇదే. ఈ ప్రమాదంలో ఆయన సక్రమంగా నడిపించినా ఎదురుగా కంకర టిప్పర్ కబలించింది. గతంలో అనంతగిరి ఘాట్ వద్ద బస్సు బ్రేకులు ఫేయిలైతే చాకచక్యంగా వ్యవహరించి అందరి ప్రాణాలు కాపాడిన దస్తగిరి ఇలా ప్రాణాలు కోల్పోవడం పట్ల డిపోలో విషాధఛాయలు అలుముకున్నాయి.

**దవాఖానాకు వెళ్లిన భార్యభర్త మృతి**

ఆసుపత్రి నిమిత్తం హైదరాబాద్ వెళ్లిన యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు లక్ష్మీ, బందెప్ప కూడా ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. లక్ష్మి ఆరోగ్యం బాగాలేక హైదరాబాద్‌లో చికిత్స చేయించుకుందామని బస్సులో బయలుదేరి ఇలా మృత్యువాత పడ్డారు.

# చేవెళ్ల ప్రమాదానికి టిప్పర్ ఓవర్‌స్పీడ్, ఓవర్‌లోడ్ కారణమని నిర్ధారణ

### టిప్పర్ డ్రైవర్ మద్యం తాగినట్లు లభించని ఆధారాలు, ప్రమాదంపై కేసు నమోదు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** నగర శివార్లలోని చేవెళ్లలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదానికి కంకర లోడ్‌తో వెళుతు న్న టిప్పర్ ఓవర్ స్పీడ్‌తో పాటు ఓవర్ లోడ్ కారణమని పోలీసుల విచారణలో తేలింది. టిప్పర్ డ్రైవర్ ఆకాష్ కమ్లే మద్యం తాగినట్లు ఆధారాలు లభించలేదు. ఈ దుర్ఘటనలో 19 మంది మరణించగా 25 మంది గాయపడ్డారు. చేవెళ్ల.. తాండూరు మార్గంలో ఉదయం ఏడు గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. టిప్పర్ సామర్థ్యం 30 టన్నులు కాగా 60 టన్నుల వరకు కంకరను నింపుకుని చేవెళ్ల నుంచి తాండూరు వైపు వెళుతో ంది. ఇదే సమయంలో తాండూరు నుంచి 70 మందికి పైగా ప్రయాణీకులతో తాండురు డిపో బస్సు హైదరాబాద్ వస్తోంది. మిర్జాగూడ వద్ద రహ దారిపై గుంత వుండగా, ఇక్కడ రహదారి చిన్నదిగా వుంది. ఈ సమయంలో సుమారు వంద కిలోమీటర్ల వేగంతో వెళుతున్న టిప్పర్ రహదారిపై వున్న గుంతను తప్పించపోయి ఎదురుగా వస్తున్న బస్సును కుడివైపు భాగంలో ఢీకొంది. బస్సును టిప్పర్ ఢీకొన్న తరువాత ఒక్కసారిగా బస్సుపై ఒరిగి పోవడంతో అందులోని కంకర బస్సు కుడివైపు కూర్చున్న ప్రయాణీకులపై పడింది. ఇదే సమయంలో టిప్పర్ బరువుకు బస్సు కుడివైపు భాగ ం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో టిప్పర్ డ్రైవర్‌గా వున్న ఆకాష్ కమ్లే (34)తో పాటు బస్సు డ్రైవర్ దస్తగిరి బాబా సహా బస్సులోని 17 మం ది ప్రయాణీకులు మరణించారు. మరో 25 మంది గాయపడ్డారు. గాయపడ్డ వారిలో టిప్పర్ యజమాని లక్ష్మణ్ కూడా వున్నాడు. ఇతన్ని నిమ్స్‌కు తరలించారు. ప్రమాదంలో మరణించిన వారి భౌతిక కాయాలకు చేవెళ్ల ఆసుపత్రిలో పోస్టుమార్ట ం నిర్వహించారు. ఇందులో ఆర్టీసీ బస్సు డ్రైవర్, టిప్పర్ డ్రైవర్‌ల మృతదేహాలపై వున్న గాయాలను వైద్యులు పరిశీలించి నివేదిక రూపొందించారు. టిప్పర్ డ్రైవర్ మద్యం తాగినట్లు వార్తలు రావడం తో ఆ కోణంలోనూ వైద్యులు పరిశీలించగా దీనిపై ఎలాంటి ఆధారాలు లభించలేదు. అయినప్పటి కీ శరీరంలోని కొన్ని భాగాలను తదుపరి పరీక్షల కోసం ఫోరెన్సిక్ లాబ్‌కు పంపారు. ఇక్కడ జరిగే పరీక్షలకు సంబంధించిన ఫలితాలు రావడానికి కొంత సమయం పట్టే వీలుందని పోలీసులు తెలి పారు. కాగా ఘటన జరిగిన ప్రాంతాన్ని శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, సైబరాబా ద్ పోలీసు కమిషనర్ అవినాష్ మొహంతి సహా పలువురు అధికారులు సందర్శించి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించారు. బస్సుపై ఒరిగిన టిప్పర్‌ను జెసిబి సహాయంతో పక్కకు తీసి న తరువాత దానిని పరిశీలించారు. ఘటనా స్థలిని ఆర్టీసీ అధికారులతో పాటు రవాణా శాఖ అ ధికారులు కూడా పరిశీలించారు. ఈ ఘటనలో ఆ ర్టీసీ బస్సు పూర్తిగా నుజ్జు నుజ్జుగా మారింది. ఈ దుర్ఘటన కారణంగా చేవెళ్ల...తాండూరు మార్గంలో కొన్ని గంటల పాటు ట్రాఫిక్ నిలిచి పోయిం ది. కాగా ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో ఎడమ వైపు వున్న ప్రయాణీకులు ఈ దుర్ఘటనపై పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సుతో పాటు, టిప్పర్ కూడా వేగంగానే వున్నాయని తెలిపారు. టిప్పర్ డ్రైవర్ మితిమీరిన వేగంతో వస్తున్నట్లు, రోడ్డుపై గు ంతను తప్పించబోయి ఒక్కసారిగా అదుపుతప్పి బస్సును ఢీకొన్నట్లు వారు తెలిపారు. ఈ ఘటనపై బస్సు కండ క్టర్ రాధ ఇచ్చిన ఫి ర్యాదుపై టిప్పర్ డ్రైవర్ ఆకాష్ కమ్లేపై కేసు నమోదు చేశారు.

# ప్రాణాలు తీసిన గుంత

### యమపురికి పిలుపు చేవెళ్ల రోడ్డు మలుపులు

**చేవెళ్ల నవంబరు 3, ప్రభాతవార్త :** రోడ్డుమధ్యలో ఉన్న గుంతను తప్పించబోయి ఎదురుగా వస్తున్న ఆర్టీసి బస్సును టిప్పర్ ఢీకోనడంతో ప్రమాదం జరిగింది. రోడ్డుపై ఉన్న గుంతనే 19 మంది ప్రాణాలు బలిగోంది. చేవెళ్ల రోడ్డు మలుపులు యమపూరికి పిలుపులుగా మారుతున్నాయి బస్సు డ్రైవర్ వెనుకాల కూర్చున్నవారందరు మృతి చెందగా కండక్టర్ వెనుకవైపున కూర్చున్న వారందరు, ప్రాణాలతో భయటపడ్డారు. రాంగ్‌రూట్లో టిప్పర్ ఢీకోట్టడంతో మీర్జాగూడవద్ద ప్రమాదం జరిగింది. మహారాష్ట్రాకు చెందిన ఆకాష్ కామ్లే నిర్లక్ష్యం కారణంగానే రోడ్డు ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. చేవెళ్ల బీజాపూర్ రహదారిలో ఎప్పుడు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. అప్పాజెంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు పనులు జాప్యం కావడంతో రోడ్డు ఇరుకుగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం జరగుతున్న ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు చేవెళ్ల మండలం మిర్జాగూడ వద్ద జరిగిన ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోవడం ప్రతి ఒక్కరిని ఉక్కిరి బిక్కిరి చేసింది.

# మహిళా డాక్టర్లే మేలు !



వివిధ కారణాలతో అత్యవసర సేవల కోసం హాస్పిటల్‌లో చేరిన 7.5లక్షల మందికి డేటాను పరిశీలించారు అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధకులు. ఫిజీషియన్లుగా మహిళలు ఉంటే. పేషెంట్లు చనిపోవడం, తిరిగి హాస్పిటల్‌లో చేరడం లాంటివాటికి ఆస్కారం తక్కువని పేర్కొన్నారు. ఇది మహిళ లూ, పురుషులూ ఇద్దరి విషయం లోనూ వాస్తవమని తేలింది. మహిళా పేషెంట్ల విషయంలో ఇంకాస్త మెరుగైన ఫలితాలున్నా యట. డాక్టర్ల జెండర్ ఎందుకు వైద్య నిపుణులు కచ్చితంగా చెప్పకపోయినా, మహిళా వైద్యులు మహిళా పేషెంట్లతో బాగా మాట్లాడి వివరాలు ఎక్కువగా తెలుసుకుంటారనీ, దీనివల్ల వ్యాధి నిర్ధారణ, మెరుగ్గా ఉంటాయనే అంచనాకు వచ్చారు.

## అటుకుల జంతికలు



**కావాల్సినవి :** బియ్యప్పిండి, అటుకులు-కప్పు చొప్పున, కారం-టీస్పూన్, నువ్వులు-రెండు టీస్పూన్లు, వాము-టీస్పూన్, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత.

**తయారీ :** అటుకుల్లో నీళ్ల పోసి కాసేపు నానబెట్టి నీటిని వంచేయాలి. తర్వాత వీటిని మెత్తని పేస్టులా చేయాలి. గిన్నెలో బియ్యప్పిండి, అటుకుల పేస్టు, మిగతా పదార్థాలన్నీ వేయాలి. కొద్దిగా నీళ్లు పోస్తూ ఈ మిశ్రమాన్ని ముద్దలా కలపాలి. జంతికల గొట్టంలో కాస్త నూనె రాసి, పిండి మిశ్రమాన్ని పెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి జంతికలు వేయాలి. వీటిని మధ్యస్థంగా ఉండే మంట మీద రెండు వైపులా వేయించి తీయాలి. కొన్ని జంతికలను సన్నగా, మరికొన్నింటిని కాస్త లావుగానూ వేసుకోవచ్చు.

# మహిళా ప్రపంచ కప్ స్వప్నసాకారం



ఎత్తు తక్కువ, బక్క పలచని శరీరం. కానీ ఇంట్లో క్రీడల వాతావరణం, పొరుగింట్లో సచిన్ నివాసం... దానితో తన బలహీనతల గురించి కాకుండా క్రికెటర్ కావడం గురించి బలంగా ..ఆలోచించింది జెమీమా రోడ్రిగ్స్. తన అసాధారణ బ్యాటింగ్ టీమ్ ఇండియాను ప్రపంచ కప్ స్వప్నం నెరవేరింది. మీమా... తన కెరియర్, ఇష్టాలు, అలవాట్ల గురించి ఏం చెబుతుందంటే..

చిన్నప్పుడు క్రికెట్‌తో పాటు బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, హాకీ ఆడేదాన్ని. 11 ఏళ్లకే హాకీలో మహారాష్ట్ర అండర్17కి ఎంపికయ్యా. క్రికెట్‌లో వెస్టజోన్ అండర్ 17కి ఆడాను. ఏదో ఒకటి వక్తాత్రమే అన్నప్పుడు... క్రికెట్‌లో ఒక అడుగు ముందున్నానని హాకీని వదిలేశా. అది కష్టమైన నిర్ణయమే. భిన్న క్రీడల నేపథ్యం నన్ను శారీరకంగా, మానసికంగా దృఢం చేశాయి. ఏ జట్టులోకి వెళ్లినా అందరిలోకి నేనే చిన్నదాన్ని. అందరూ నన్నొక బేబీలా చూసేవారు. ఆటేదైనా దేశానికి ఆడాలనే లక్ష్యంతోనే ఉండేదాన్ని. ఇప్పటికీ హాకీలోనూ దేశానికి ప్రాధాన్యం వహించాలని ఉంది. అన్నయ్యలతో కలిసి క్రికెట్ చూసేదాన్ని. అలా సచిన్ తెందూల్కర్ ఆటను చూస్తూ పెరిగా. ముంబయిలో సచిన్ ఇంటి వెనకాలే మా ఫ్లాట్ 2011 ప్రపంచకప్ గెలిచిన తర్వాత మా వీధిలో ఆయన్ని చూసేందుకు పెద్ద మొత్తంలో అభిమానులు ఇచ్చారు. నేను మా బాల్కనీ నుంచి చూశా. రోహిత్ శర్మ. మిథాలీ రాజ్‌లకు అభిమానిని. ఇతర క్రీడాకారుల్లో పివి సింధు ఇష్టం. స్మృతి అక్కలాంటిది: ఎప్పుడూ అండగా మనకు ఉండే ఒక వ్యక్తి అవసరం. నా విషయంలో ఆమె స్మృతి మంధాన. మంచి స్నేహితురాలు. తననో అక్కలాగా. నేను తుంటరి పనులు చేస్తే హెచ్చరిస్తుంది. ఆమె భుజంమీద తలపెట్టి ఏడ్చిన సందర్భాలు చాలా ఉన్నాయి. అరుంధతి (రెడ్డి) కూడా మంచి స్నేహితురాలు. అవకాశాలకు సిద్ధం: టీమ్ నుంచి తప్పించుకున్నప్పుడు కుంగి పోకూడదని ఓ సందర్భంలో సచిన్ చెప్పాడు.



అవకాశం రావాలంటే ఏం చేస్తావో అది చెయ్యి. మైదానంలో అడుగుపెట్టి బ్యాటింగ్ ప్రాక్టీసు, రన్నింగ్... ఇలా ఏదో ఒకటి చెయ్యి అంటూ సూచించారు. రోహిత్ భామిని అడిగితే... తర్వాత నిల్వ దక్కించుకోవడానికి, దాన్ని సద్వినియోగం చూడాలి' అని సలహాలు పాటిస్తా. క్రికెట్‌లో నా ప్రదర్శన, ప్రతిభ పరంగా ఇప్పటిదాకా 8085 శాతానికే చేరుకున్నా. త్వరలోనే 100 శాతానికి చేరుకుంటా.

**డబ్ల్యూపీఎల్:** మనదేశంలో మహిళల క్రికెట్ లీగ్(డబ్ల్యూపీఎల్) రావడం... ఎంతో సంతృప్తినిచ్చింది. ఐపీఎల్ వచ్చినప్పట్నుంచీ దీని గురించి చర్చ నడుస్తోంది. మేం టీమ్‌లో ఉండగా డబ్ల్యూపీఎల్ రావడం గొప్ప విషయం. ఇది ఎంతోమంది కల. ఫ్రీగా ఆడటానికైనా రెడీ, అన్నట్లుగా ఉండేది మాకు. లీగ్కు స్పందన కూడా అద్భుతం.

**గిటార్ ఉండాల్సిందే:** ఆటవిడుపు కోసం గిటార్ వాయిస్తా. సంగీతం వింటా. నాతోపాటు ప్రతి పర్యటనకు ఒక చిన్న గిటార్ తీసుకువెళ్తా. తీరిక దొరికినప్పుడు దాన్ని ప్లే చేస్తూ ఫ్రెండ్స్‌లో కాలక్షేపం చేస్తా.

**షవర్మ తినాల్సిందే:** మ్యాచ్‌కు ముందు చీజ్ ఆమ్లెట్, జ్యూస్లు తీసుకుంటా. నేను ఎక్కువగా పర్యటనల్లో ఉంటా. ఇంట్లో ఉంటే బాంద్రాలోని కార్టర్ రోడ్‌లో షవర్మ తినడానికి అన్నయ్యలు, కాజిన్స్‌తో వెళ్తారు. నా కళ సాకారం అయినందుకు సంతోషగా ఉంది.

## బఫే ల్యాడర్

కొన్నిసార్లు బంధు మిత్రులను పిలిచి విందు ఇస్తుంటాం. అలాంటప్పుడు. కూర, చారు, పచ్చడి, రసం.. ఇలా ఒక్కో పాత్రనూ విడివిడిగా తెచ్చే బదులు.. అన్నీ ఒక స్టాండ్‌లో ఉన్నాయనుకోండి. వీలుగా ఉంటుంది కదూ! ఈ ఆలోచనతో రూపొందించే 'బఫే ల్యాడర్'. ఇందులో అన్నం, కూరలే కాదండోయ్. పండ్లు, స్వీట్లు, డ్రైఫ్రూట్స్ ఇలా వేటినైనా అమర్చవచ్చు. అదివ్వు, ఇదివ్వు.. అంటూ ఎవరూ, ఎవర్నీ అడగాల్సిన అవసరం లేకుండా.. ఈ స్టాండ్‌లో ఉంచామంటే ఎంచక్కా అందరూ కలిసి ఆనందంగా ఆరగించవచ్చు.

## బిల్వంతో శివపూజ

'త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం త్రియాయుధం త్రిజన్మ పాపసంహారమ్ ఏకబిల్వం శివార్పణం" అంటూ మహా దేవుడిని పూజిస్తారు. ఈ త్రిదళ బిల్వ పత్రంలో కుడివైపు విష్ణువు, ఎడమవైపు బ్రహ్మ, మధ్యలో శివుడు కొలువై ఉంటారట. హిందూ ధర్మంలో బిల్వ పత్రానికి అత్యంత విశిష్ట స్థానం ఉంది. దీనిని మారేడు దళం అని కూడా అంటారు. బిల్వపత్రం మహాదేవుడికి అత్యంత ప్రీతిపాత్రమైనది. సాధారణంగా ప్రతి శివాలయంలో బిల్వ వృక్షం ఉంటుంది. వ్యాస మహర్షి రచించిన శివమహాపురాణం ప్రకారం కార్తికమాసంలో బిల్వ దళంతో శివుని అర్చిస్తే మూడు జన్మల్లో చేసిన పాప దోషాలు తొలగిపోతాయని తెలుస్తోంది. యుద్ధంలో గెలవడానికి ఆయుధాలు ఎంత అవసరమో, పాపాలను తొలగించు కోవడానికి బిల్వ దళంతో శివారాధన చేయడం కూడా అంతే ముఖ్యం. పరమశివునికి ప్రీతికరమైన బిల్వ వృక్షానికి ఎంతో విశిష్టత ఉంది. సాధారణంగా అన్ని వృక్షాలు మొదట పువ్వు పూచి, తర్వాత అది కాయగా మరుతుంది. కానీ బిల్వ వృక్షం మాత్రం మొదట కాయగానే మనకు కనిపిస్తుంది. హిందూ సంప్రదాయం ప్రకారం కాడ లేని పుష్పాలు, కాయలు, ఆకులు మాత్రమే దేవుని పూజలో ఉపయోగిస్తాం. కానీ బిల్వ దళాలను మాత్రం కాడ తోనే బిల్వ వృక్షం నుంచి సేకరించి శివున్ని ఆరాధిస్తే శుభ ఫలితాలు అందు తాయని శివ పురాణం ద్వారా తెలుస్తోంది. కోటికన్యా మహాదానం ఏకబిల్వం శివార్పణమ్ సాధారణంగా పూలు కానీ, ఆకులు కానీ ఎండితే పూజకు పనికిరావు కానీ మారేడు దళం ఆకులు ఎండినా కూడా పూజకు ఉపయోగి స్తారు. కోటి ఏనుగుల దాన ఫలం, నూరు యజ్ఞాల ఫలం, కోటి కన్యాదానాల వల్ల కలిగే ఫలం ఒక్క బిల్వపత్రం శివపూజకు సమర్పించడం వల్ల లభిస్తుందని శాస్త్రవచనం.

## వాల్‌నట్స్‌తో ఆరోగ్య రక్షణ



గింజధాన్యాలతో చాలా లాభాలుంటాయని తెలుసుకదా! వాటిలో వాల్నట్స్ మహిళల ఆరోగ్యానికి మరింత మేలు చేస్తుంది. ఎలాగంటే.. వీటిలో వృక్ష ఆధార ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాలు. అధిక మోతాదులో ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు. బరువు నియంత్రణకూ సాయపడతాయి.

◆ క్యాన్సర్ నిరోధంలో వీటి కీలక పాత్ర. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ ముప్పును నిలువరిస్తుంది.

◆.వాల్నాట్స్ ఆరోగ్యకరమైన కొవ్వులు, సూక్ష్మ పోషకాలు.. శరీరంలోని అతి పెద్ద అవయవమైన చర్మ ఆరోగ్యానికి సాయపడతాయి.

◆.ఆఫీసులో, ఇంటి దగ్గర రెండు షిఫ్టుల్లో పనిచేసే మహిళలకు నిద్ర తక్కువ. దీనికి నిద్రలేమి సమస్య తోడైతే ప్రమాదం. నిద్ర సరిగ్గా పట్టనివాళ్లు వాల్నట్ను రాత్రి భోజనం తర్వాత స్నాక్స్‌గా తీసుకుంటే సులభంగా నిద్రలోకి జారుకుని, హాయిగా నిద్రపోతారు.

◆ జీర్ణ వ్యవస్థ సరిగ్గా పనిచేయకపోతే, ఆ ప్రభావం ఆరోగ్యంపైన పడుతుంది. ముఖ్యంగా మహిళల్లో ఇది సంతాన సాఫల్యతపైన ప్రభావం చూపుతుంది. వాల్నట్స్ జీర్ణవ్యవస్థకు కారణంగా ఆరోగ్యానికీ మేలు చేస్తుంది.

## అపూర్వ స్నేహబంధం



బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో 1975 లో నారాయణగూడ రెడ్డి కాలేజీలో చదువుకున్న స్నేహితులు రాధ 70వ పుట్టిన రోజు సందర్భంగా కలుసుకున్న శశి, ఉమా శశి, అనురాధ మరియు మోహిలరాణిలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# 'ఆంధ్ర కింగ్ తాలూకా' షూటింగ్ పూర్తి



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన ప్రమోషనల్ మెటీరియల్‌తో ఈ సినిమా భారీ బజ్‌ను సృష్టించింది. టైటిల్ గ్లింప్స్, పాటలు, టీజర్ ప్రతి ప్రమోషనల్ కంటెంట్ ఉత్సాహాన్ని పెంచింది. తాజాగా సినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేసుకుంది. చివరి పాట చిత్రీకరణతో సినిమా నిర్మాణ పనులు పూర్తయ్యాయి. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో హైదరాబాద్‌లోని సెట్‌లో రామ్, భాగ్యశ్రీ బోర్స్ పై దీనిని చిత్రీకరించారు.

ఈ సందర్భంగా హీరో రామ్ ఒక స్పెషల్ నోట్ షేర్ చేశారు. షూటింగ్ పూర్తయింది. నేను గర్వపడే సినిమా. మనమందరం గర్వపడే సినిమా..! నా కెరీర్‌లో ఈ అందమైన సినిమా ఇచ్చిన మహేష్ కి ధన్యవాదాలు. నవంబర్ 28న ఆంధ్ర కింగ్ తాలూకా మీ ముందుకు వస్తోంది. ఇప్పుడు సినిమా టీమ్ మొత్తం పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ప్రమోషనల్ క్యాంపైన్‌పై ఫోకస్ చేస్తోంది. రామ్‌తో పాటు మొత్తం టీం ఈ చిత్రం కోసం చాలా ఉత్సాహంగా పనిచేశారు. కొన్ని సన్నివేశాలు చిత్రీకరించడానికి చాలానే సవాళ్లు ఎదురైనా, వారు ఆ ప్రాసెస్ ఆస్వాదించారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో సూపర్‌స్టార్‌గా కనిపించనున్నారు. రావు రమేశ్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వివేక్ మర్విన్ సంగీతం అందిస్తుండగా, సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు.

'ఆంధ్ర కింగ్ తాలూకా' నవంబర్ 28న థియేటర్లలో విడుదల కానుంది.

తారాగణం: రామ్ పోతినేని, ఉపేంద్ర, భాగ్యశ్రీ బోర్సే, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్.సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్ ప్లే దర్శకత్వం: మహేష్‌బాబు

నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ప్రొడక్షన్ హౌస్: మైత్రీ మూవీ మేకర్స్

సమర్పణ: గుల్షన్ కుమార్, భూషణ్‌కుమార్ గిసిరీస్ ఫిలిమ్స్ సిఇఒ: చెర్రీ, సంగీతం: వివేక్ , మెర్విన్

సినిమాటోగ్రఫీ: సిద్ధార్థనుని, ఎడిటర్: శ్రీకర్‌ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా,

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరితుమ్మల, పిఆర్ఓ: వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

# తెర




కృతిశెట్టి

# మోస్ట్ స్టైలిష్ క్లైమాక్స్ ఫైట్ 'మన శంకర వరప్రసాద్ గారు'



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. వెంకటేష్ ఇటీవలే ఈ సెట్ లో జాయిన్ అయ్యారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈరోజు నుండి చిరంజీవి గారు, ఫైటర్స్ బృందం పాల్గొనే స్టైలిష్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను హైదరాబాద్‌లో చిత్రీకరించడం ప్రారంభించారు. ఇది ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా విజువల్‌గా అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాస్టర్ పర్యవేక్షణలో ప్రతి సన్నివేశం గ్రాండ్ గా రూపొందుతోంది. చిరంజీవి గారి చరిష్మా, గ్రేస్, అనిల్ రావిపూడి టచ్ కలిసిన ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందించనుంది. ప్రస్తుతం చిత్ర నిర్మాణ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, వి.టి.వి. గణేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సమకూర్చిన ఫస్ట్ సింగిల్ "మీసాల పిల్ల" దేశవ్యాప్తంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ సమీర్ రెడ్డి, ఎడిటింగ్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్షన్ ఏ.ఎస్. ప్రకాష్. ఎస్.కృష్ణ, జి.ఆది నారాయణ సహారచయితలు. ఎస్.కృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. 2026 సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ప్రేక్షకులు ముందుకు రానుంది.

# 'ప్రేమంటే ఫన్' ఫుల్ టీజర్



స్ట్రాంగ్ కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తున్న ప్రియదర్శి రిఫ్రెషింగ్ రొమాంటిక్ కామెడీ మూవీ ప్రేమంటే తో రాబోతున్నారు. ఆనంది హీరోయిన్‌గా నటిస్తోంది. సుమకనకాల ఒక ముఖ్యమైన పాత్ర చేస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నారు. పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వీ నరంగ్ నిర్మాణంలో, శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది. దివంగత నారాయణ్ దాస్ నారంగ్ ట్రిబ్యూట్ గా నిలిచే ఈ చిత్రానికి ఆదిత్య మెరుగు సహ నిర్మాత. ఈ చిత్ర టీజర్‌ను ఈ రోజు లాంచ్ చేశారు. టీజర్‌లో కొత్త పెళ్లి జంట జీవితంలోని సరదా, ప్రేమ, గిల్లికజ్జాల మేళవింపు హిలేరియస్‌గా చూపించారు. పెళ్లి తర్వాత కలల ప్రపంచంలో ఊహించిన ప్రేమకథ, వాస్తవ జీవితంలోని చిన్న చిన్న సమస్యలతో ఎలా మలుపులు తిరుగుతుందో ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశారు. ప్రియదర్శి, ఆనంది జంటగా కనిపించి, కొత్త దంపతుల జీవితంలో జరిగే సన్నివేశాలని అలరించేలా చూపించారు. సుమ కనకాల పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌గా ఎంట్రీ ఇవ్వడంతో కథలో కొత్త మలుపు వస్తుంది. ఆమె పాత్ర హ్యూమర్ ని మరింత ఎలివేట్ చేసింది. డైరెక్టర్ నవనీత్ శ్రీరామ్ ఈ చిత్రాన్ని సిట్యువేషనల్ హ్యూమర్, మనసుని హత్తుకునే ఎమోషన్స్ తో అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ప్రేమంటే అనే టైటిల్‌కు తగ్గట్లుగానే, ప్రేమలోని కలలు, వాస్తవాల మధ్య తేడాను చూపిస్తూ టీజర్ ప్రేక్షకులను ఇన్స్టంట్ గా కనెక్ట్ అయ్యింది. ప్రియదర్శి-ఆనంది జంట మధ్య కెమిస్ట్రీ సహజంగా, చూడముచ్చటగా వుంది. సుమ కనకాల ప్రజెన్స్ కట్టిపడేసింది. వెన్నెల కిషోర్ తన సిగ్నేచర్ టచ్‌తో నవ్వులు పంచారు.

# 'ది గర్ల్ ఫ్రెండ్'



రాహుల్

ఈ సినిమాలో విక్రమ్ క్యారెక్టర్ ఎలా ఉండాలో దర్శకుడు రాహుల్ కు పూర్తి క్లారిటీ ఉంది. విక్రమ్ ఎలా ఉంటాడు, అతని బాడీ లాంగ్వేజ్ ఏంటి, ఎలా మాట్లాడుతాడు అనేది రాహుల్ వివరంగా చెప్పేవారు. ఆయనకు ఉన్న క్లారిటీ వల్ల విక్రమ్ క్యారెక్టర్‌ను పర్ ఫార్మ్ చేయడం నాకు ఈజీ అయ్యింది. అనేక లేయర్స్ ఉన్న ఈ పాత్ర కోసం చాలా ప్రిపేర్ అయ్యాను. విక్రమ్ క్యారెక్టర్ లో ఏదో నెగిటివ్ ఉంది, ఇతను టాక్సిక్ బాయ్ ఫ్రెండ్ అనే ఇంప్రెషన్ ట్రైలర్ రిలీజ్ తర్వాత అందరిలో కలుగుతోంది. అయితే విక్రమ్ నెగిటివ్ క్యారెక్టర్ అనేది ఎప్పుడూ ఫీల్ కావొద్దని రాహుల్ చెప్పేవారు. నేను స్టేజ్, ఫిలిం స్కూల్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చాను కాబట్టి ఈ పాత్రకు ఎలా సన్నద్ధమవ్వాలో అలా అయ్యాను. ఏ సినిమా చేసినా స్క్రిప్ట్ నాకు పర్సనల్ గా నచ్చాలని భావిస్తా. ఇప్పటిదాకా మనం ఒక తరహాలో సాగే ప్రేమ కథా చిత్రాల్ని చూసి ఉంటాం. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ప్రేమ కథని మరో కోణంలో చూపిస్తుంది. మనం ఎంటర్ టైన్ మెంట్ కోసం సినిమాలు చూస్తుంటాం. కానీ కొన్ని సినిమాల్లోని ఫీల్ మనతో పాటే క్యారీ అవుతుంది. మనం ఆ సినిమా నుంచి ఏదో ఒకటి తీసుకెళ్తాం. అలాంటి సినిమా ఇది. లార్జర్ దేన్ లైఫ్ మూవీస్ చూడటానికి బాగుంటాయి కానీ వాటిని మన రియల్ లైఫ్ తో రిలేట్ చేసుకోలేం. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాలోని పాత్రలు, సందర్భాలు మనం మన లైఫ్ లో రిలేట్ చేసుకునేలా ఉంటాయి. రశ్మిక ఈ సినిమా కోసం ఇచ్చిన ఇంటర్వ్యూస్ లో "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి సినిమా కొన్నేళ్ల కిందట తాను చూసి ఉంటే తన జీవితం పట్ల తన దృక్పథం మరోలా ఉండేది అని చెప్పారు. 18 నుంచి 25 ఏళ్ల యూత్ ఈ సినిమా చూస్తే తమ లైఫ్ లో కొన్ని విషయాలు నేర్చుకుంటారు. రశ్మిక పర్ ఫార్మెన్స్ చూశాక "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాకు మరో నాయిక న్యాయం చేయలేదేమో అనిపించింది. తను అంత బాగా పర్ ఫార్మ్ చేసింది. మీరు మూవీ చూస్తున్నంత సేపు రశ్మిక కనిపించదు, భూమా అనే పాత్రనే కనిపిస్తుంది.




## మహిళల వరల్డ్ కప్‌లో.. రన్నింగ్ హీరోయిన్స్

### అగ్రస్థానంలో న్యూజిలాండ్ హోక్లీ

### రెండో ప్లేస్‌లో భారత్ మిథాని

**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల ప్రపంచ కప్ అంటేనే అద్యాంతరం ఉత్కంఠ. పరుగులు, ఫోర్లు, సిక్స్‌లు. ఈ వరల్డ్ కప్ టోర్నీలో అద్భుతమైన బ్యాటింగ్, బౌలింగ్ ప్రదర్శనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహిళల వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్ 10లో భారత్ నుండి ఇద్దరికే అవకాశం లభించింది. వీరిలో మిథాలీ రాజ్ రెండో ప్లేస్‌లో ఉండగా, హర్మన్ ప్రీత్ కౌర్ 9వ స్థానంలో ఉంది. ప్రపంచ కప్ చరిత్రలో న్యూజిలాండ్‌కు చెందిన డిఎ హోక్లీ అత్యధిక పరుగులు సాధించి అగ్రస్థానంలో ఉంది. మహిళల క్రికెట్ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన పేర్లలో డెబ్బీ హోక్లీ ఒకరు. హోక్లీ 45 ప్రపంచ కప్ మ్యాచ్‌ల్లో పాల్గొని, 42.88 సగటు మరియు 57.16 స్ట్రైక్ రేట్‌తో 1501 పరుగులు చేసింది. ఆమె రెండు సెంచరీలు చేయగా, అత్యధిక స్కోరు అజేయంగా 100. ఆమె 1500 కంటే ఎక్కువ పరుగులు చేసిన మరియు 40 కంటే ఎక్కువ ప్రపంచ కప్ మ్యాచ్‌లలో కనిపించిన మొదటి మహిళగా నిలిచింది. రెండో స్థానంలో ఉన్న మిథాలీ రాజ్ వన్డే ప్రపంచ కప్‌లలో 38 మ్యాచ్‌ల్లో 47.17 సగటుతో 1321 పరుగులు చేసి, 67.67 స్ట్రైక్ రేట్ కలిగి ఉంది. 109 పరుగుల అత్యధిక స్కోరు మరియు బహుళ మ్యాచ్ విన్నింగ్ హాఫ్ సెంచరీలతో సహా రెండు సెంచరీలతో, ఆమె కీలక టోర్నమెంట్లలో భారత బ్యాటింగ్‌కు గుండెకాయగా నిలిచింది.

ముఖ్యంగా, 2005, 2017 లో భారతదేశాన్ని రెండు ఒఐడి ప్రపంచ కప్ ఫైనల్స్‌కు నడిపించిన ఏకైక భారత కెప్టెన్ (పురుష లేదా మహిళా) మిథాలీ. 2017 ప్రపంచ కప్‌లో, ఆమె 409 పరుగులు చేసి, భారతదేశపు టాప్ స్కోరర్‌గా, టోర్నమెంట్‌లో మొత్తం మీద రెండవ అత్యధిక పరుగులు సాధించిన క్రీడాకారిణిగా నిలిచింది. ఇక 9వ స్థానంలో ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ వన్డే ప్రపంచ కప్‌లలో భారత్ తరపున అతిపెద్ద మ్యాచ్ విన్నర్లలో ఒకరు. ఆమె 26 మ్యాచ్‌లు ఆడి 22 ఇన్నింగ్స్‌లలో 51.52 సగటుతో 876 పరుగులు చేసింది. ఆమె స్ట్రైక్ రేట్ 94.39 ఆమె ఎంత త్వరగా స్కోర్ చేస్తుందో చూపిస్తుంది. ఆమె మూడు సెంచరీలు మహిళల క్రికెట్‌లో అత్యంత ప్రసిద్ధ నాక్‌లలో ఒకటి.

## ఫుట్‌బాల్ పిఎల్.. మాంచెస్టర్ సిటీపై హాలండ్ డబుల్ పవర్



**న్యూఢిల్లీ:** ప్రీమియర్ లీగ్ 2025-26లో బోర్న్‌మోత్‌ను ఓడించి మాంచెస్టర్ సిటీపై హాలండ్ డబుల్ పవర్‌ను సాధించింది. ఈ మ్యాచ్‌లో ఎర్లింగ్ హాలండ్ రెండు గోల్స్‌తో కరిమెను ముగింపులో మరో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. మాంచెస్టర్ సిటీ 3-1 తేడాతో బోర్న్‌మోత్‌ను ఓడించి ప్రీమియర్ లీగ్‌లో రెండవ స్థానానికి చేరుకుంది. ఎతిహాద్ స్టేడియంలో జరిగిన మొదటి అర్ధభాగంలో విరామ సమయానికి ఈ నార్వేజియన్ రెండుసార్లు గోల్ చేసి, పెప్ గార్డియోలా జట్టుపై 19 పాయింట్లతో ఆధిక్యంలో నిలిచింది. దీంతో ప్రీమియర్ లీగ్ స్కోరింగ్ చార్టులో 10 ఆటల్లో 13 గోల్స్‌తో అగ్రస్థానంలో ఉన్న హాలండ్, 17వ నిమిషంలో ప్రతిష్టంభనను ఛేదించింది. హాఫ్‌వే లైన్ దాటి బంతిని ముందుకు తీసుకెళ్లి, ఆపై గోల్‌పై బారెల్ చేసి జోర్జే పెట్రోవిక్‌ను దాటుకుని గోల్ చేశాడు. 25వ నిమిషంలో బోర్న్‌మోత్ టైలర్ ఆడమ్స్ ద్వారా తిరిగి కొట్టాడు. సిటీ గోల్ కీపర్ జియాన్‌లుయిగి డొన్నరుమ్మ బంతిపై క్లీన్ పంచ్ కొట్టలేకపోవడంతో అది ఆడమ్స్ చేతిలో గోల్‌గా నిలిచింది. ఎనిమిది నిమిషాల తర్వాత హాలండ్ సిటీ గోల్‌తో ఆధిక్యంలోకి వచ్చింది. 60వ నిమిషంలో ఫిల్ ఫోడెన్ ఇచ్చిన పాస్‌ను అందుకున్న నికో ఓఖిరైల్లీ, బాక్స్ లోపలి నుంచి గోల్ కొట్టి సిటీ తరపున మూడో గోల్ చేశాడు.

## ఫిడే ప్రపంచ కప్.. తొలి రౌండ్‌లో దివ్య ఓటమి



**న్యూఢిల్లీ:** ఫిడే ప్రపంచ కప్ 2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్ మొదటి రౌండ్‌లోనే ఓటమిపాలయింది. వైల్డ్‌కార్డ్ ఎంట్రీ పొందిన దివ్య గోవాలో జరిగిన ప్రపంచ కప్ నుండి మొదటి రౌండ్‌లో వరుసగా రెండో ఓటమితో నిష్క్రమించింది. తొలి గేమ్‌లో తెల్లటి పావులతో ఓడిపోయిన 19 ఏళ్ల దివ్య మహిళల ప్రపంచ కప్ ఛాంపియన్‌కు దాదాపు దూరమైనట్లే. ప్రపంచ కప్ ఛాంపియన్‌లో సజీవంగా ఉండాలంటే గ్రీకు గ్రాండ్ మాస్టర్ స్టామాటిస్ కౌర్కౌలోస్ ఆర్డిటిస్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో విజయం తప్పనిసరి. దేశ్‌ముఖ్ స్టామాటిస్‌ను అధిగమించడానికి తన శాయశక్తులా ప్రయత్నించినా కానీ చివరికి 73మూవ్‌ల మారథాన్ గేమ్‌లో ఓటమిని అంగీకరించాల్సి వచ్చింది, ఎండ్‌గేమ్‌లో ఆమె ప్రత్యర్థి అదనపు బంటు తేడాను తెచ్చిపెట్టింది.

మరోపక్క అనుభవజ్ఞులైన సూర్య శేఖర్ గంగూలీ, గ్రాండ్ మాస్టర్ రౌనక్ సాధ్వానీ, గ్రాండ్ మాస్టర్ కార్తీక్ వెంకట్రామన్ సునాయాస విజయాలు సాధించగా, ఎం ప్రాణేష్ డ్రాగా ఆడి రెండవ రౌండ్‌కు చేరుకున్నాడు. అలాగే ఐఎం అరోన్యక్ ఘోష్ పోలాండ్‌కు చెందిన గ్రాండ్ మాస్టర్ మాటియుజ్ బార్టెల్‌ను ఓడించి మొదటి రౌండ్‌లో టైబ్రేకర్‌ను సాధించాడు. 42 ఏళ్ల గంగూలీ తిరిగి ఆడుతున్నప్పుడు, తొలి ఆటలో ఓడిపోయిన తర్వాత అహ్మద్‌జాదా స్కోరును సమం చేయడానికి రిస్క్‌లు తీసుకోవాల్సి వచ్చింది. కేవలం 28 కదలికల తర్వాత ప్రత్యర్థిని ఓడించి రెండవ రౌండ్‌కు చేరిన మొదటి భారతీయుడు అయ్యాడు.

## చెన్నై ఓపెన్ విజేత జానిస్



**న్యూఢిల్లీ:** చెన్నై ఓపెన్ 2025 విజేతగా జానిస్ ట్జెన్ తొలి డబ్ల్యూటిఎ టైటిల్ గెలుచుకుంది. ఓపెన్ చెన్నైలో జానిస్ తన తొలి డబ్ల్యూటిఎ టూర్ సింగిల్స్ ట్రోఫీతో తన బ్రేక్ అవుట్ సీజన్‌ను ముగించింది. 2002లో పట్టాయా సిటీలో ఏంజెలిక్ విడ్జాజా విజయం తర్వాత ఈ స్థాయిలో మొదటి ఇండోనేషియా ఛాంపియన్‌గా నిలవడం ఇదే మొదటిసారి. సరిగ్గా రెండు గంటల్లో నాల్గవ సీడ్ జెన్ 6-4, 6-3 తేడాతో ఏడో సీడ్ ఆస్ట్రేలియన్ కింబర్లీ బిరెల్‌పై గెలిచింది. 3 గంటల 24 నిమిషాల పాటు సెమీఫైనల్‌లో బిరెల్ చైనీస్ తైపీకి చెందిన జోవన్నా గార్లాండ్‌ను అధిగమించి, నాలుగు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుంది. థాయిలాండ్‌కు చెందిన లాన్లానా తరారుడీని రెండు గంటల 24 నిమిషాల్లో ఓడించిన జెన్, తన డబుల్స్ డ్యూటీని తన స్వదేశానికి చెందిన అల్దిలా సుట్జియాడితో కలిసి తెల్లవారుజామున 1 గంటలకు పూర్తి చేసింది. ఫైనల్ మొదటి సెట్‌లో, బిరెల్ యొక్క దారుణమైన బ్రేక్ పాయింట్ మార్పిడి -12 లో 1 మాత్రమే కావడం విశేషం. ఆమె వెంటనే సర్వ్‌ను వదులుకున్నా కానీ ట్జెన్ ప్రారంభ సర్వీస్ గేమ్‌లో ఆమెకు రెండు బ్రేక్ పాయింట్లు ఉండటంతో వెంటనే సమం చేసే అవకాశం లభించింది. అత్యంత కీలకమైన దశలో ఆమె ట్జెన్‌ను 0-40 నుండి 18 నిమిషాల పాటు సాగిన డ్యూస్‌లోకి లాగింది. ట్జెన్ నుండి డ్రాప్ షాట్‌ను బిరెల్ ఏకైక బ్రేక్ పాయింట్‌ను గోల్‌గా మార్చి 3-3తో సమం చేసింది. అయితే 65 నిమిషాల తొలి సెట్‌ను ముగించిన తర్వాత, ట్జెన్ రెండవ సెట్‌లో 4-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మ్యాచ్‌లో నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసిన ట్జెన్ ఎనిమిదో గేమ్‌లో రెండు కీలకమైన మొదటి సర్వ్‌లను కనుగొని బ్రేక్ పాయింట్‌ను కాపాడుకుని 5-3తో విజయం సాధించింది.

## అఫ్ఘానిస్థాన్ విజయం.. జింబాబ్వేపై 3-0తో సిరీస్ కైవసం

**న్యూఢిల్లీ:** ఆఫ్గనిస్తాన్ జట్టు జింబాబ్వేను వారి సొంత గడ్డపై ఊడ్చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0 తేడాతో కైవసం చేసుకుంది. జింబాబ్వేలో జరిగిన నామమాత్రపు మూడో మ్యాచ్‌లో 9 పరుగుల తేడాతో ఆఫ్గన్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 210 పరుగులు చేసింది. ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ (92), ఇబ్రహీం జద్రాన్ (60) చెలరేగారు. ఆఖర్లో సెదిఖుల్లా అటల్ (35, నాటౌట్) సైతం మ ఎరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జింబాబ్వే బౌలర్లలో ఈవాన్స్ 2, నగరవ ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో జింబాబ్వే సైతం అద్భుతంగా పోరాడింది. నిర్ణీత ఓవర్లు బ్యాటింగ్ చేసి 201 పరుగులకు ఆలౌట్ అయింది. సికందర్ రజా (51), బ్రియాన్ బెన్నెట్ (47), ర్యాన్ బర్ల్ (37), ముసేకివా (28) పోరాడారు. ఆఫ్గనిస్తాన్ బలర్లలో అహ్మద్ జాయ్ 3, ఫజల్ హాక్ ఫరూఖీ, ఫరీద్ అహ్మద్ మాలిక్ తలో 2 వికెట్లు, ముజీబ్, నబీ చెరో వికెట్ తీశారు. కాగా ఈ సిరీస్‌కు ముందుకు ఇరు జట్లు మధ్య జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో జింబాబ్వే ఇన్నింగ్స్ 73 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.





## తులం బంగారం రూ.1.23 లక్షలు!

### అదేదారిలో వెండి ధరలూ తగ్గుముఖం



**ముంబయి, నవంబరు 3:** బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. డాలర్ విలువ బలపడటం, అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు తగ్గడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై సానుకూల సంకేతాలు వంటి అంశాలు పసిడి ధరల పతనానికి కారణమయ్యాయి. తులం (10 గ్రాములు) 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1.25 లక్షలు దాటి రికార్డు సృష్టించగా, ప్రస్తుతం అది రూ.1.23 లక్షల వద్ద స్థిరపడింది. అక్టోబర్ నెలలో ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరిన తర్వాత ఈ తగ్గుదల నమోదైంది.

రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గడం, ట్రంప్-జిన్‌పింగ్ చర్చలు సానుకూలంగా సాగడం, దేశంలో పండుగల సీజన్ ముగియడం వంటి పరిణామాలు స్వల్పకాలంలో బంగారంపై ప్రతికూల ప్రభావం చూపాయని పీఎల్ క్యాపిటల్ డైరెక్టర్ సందీప్ రైచురా విశ్లేషించారు. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర గరిష్ట స్థాయి నుంచి 4,000 డాలర్ల స్థాయికి పడిపోయిందని వెల్త్ ట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ సీఈఓ స్నేహ జైన్ తెలిపారు. డిసెంబర్ నాటికి ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా తగ్గాయి. రెండు వారాల పాటు ఒడిదుడుకులకు లోనైన వెండి, ఇప్పుడు స్థిరత్వం దిశగా పయనిస్తోంది. అక్టోబర్‌లో కేజీ వెండి ధర రూ.2 లక్షలు దాటగా, ప్రస్తుతం రూ. 1.66 లక్షలకు తగ్గింది. ఈ ధర మరింత తగ్గే అవకాశం ఉందని స్నేహ జైన్ అభిప్రాయపడ్డారు. అయితే, భవిష్యత్తులో ధరల తగ్గుదల అనేది స్థూల ఆర్థిక డేటాపై ఆధారపడి ఉంటుందని ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు లోహాల మార్కెట్‌ను ప్రభావితం చేశాయని వెంచురా కమోడిటీస్ హెడ్ ఎన్ఎస్ రామస్వామి పేర్కొన్నారు. అందువల్ల, పసిడి ధరలలో ఊహించని మార్పులు జరిగే ఆస్కారం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా కీలక నిర్ణయం తీసుకుంది. బంగారం, వెండి బేస్ దిగుమతి ధరలను తగ్గించింది. బంగారం దిగుమతి ధరను 10 గ్రాములకు 42 డాలర్లు, వెండి దిగుమతి ధరను కేజీకి 107 డాలర్ల చొప్పున తగ్గించింది. అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా దేశీయ మార్కెట్లో ధరలను స్థిరంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.


## ఐటి రిటర్నులు జాప్యం అయితే జరిమానాతో చాన్స్




**న్యూఢిల్లీ, నవంబరు 3:** ఆదాయపన్ను రిటర్నుల (ఐటీఆర్) దాఖలు గడువు ముగిసింది. సాంకేతిక కారణాల వల్ల ప్రభుత్వం గడువును సెప్టెంబర్ 16 వరకు పొడిగించినప్పటికీ, చాలామంది ఆ సమయానికి రిటర్నులు సమర్పించలేకపోయారు. అయితే, అలాంటి వారికి ఆదాయపన్ను శాఖ మరో అవకాశం కల్పిస్తోంది. జరిమానాతో కూడిన బిలేటెడ్ రిటర్న్ దాఖలు చేయడానికి ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు గడువు ఉంది. ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేసేవారు తప్పనిసరిగా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 234ఎఫ్ ప్రకారం, పన్ను చెల్లింపుదారుడి వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉంటే రూ.1,000, అంతకు మించితే రూ.5,000 జరిమానా విధిస్తారు. కేవలం జరిమానా మాత్రమే కాకుండా, చెల్లించాల్సిన పన్ను బకాయిలపై సెక్షన్ 234ఏ కింద నెలవారీగా 1 శాతం చొప్పున వడ్డీ కూడా కట్టాల్సి ఉంటుంది. గడువు ముగిసిన నాటి నుంచి రిటర్నులు దాఖలు చేసే తేదీ వరకు ఈ వడ్డీని లెక్కిస్తారని పన్ను నిపుణులు చెబుతున్నారు. జరిమానా, వడ్డీలే కాకుండా ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేయడం వల్ల మరికొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. గడువులోగా ఫైల్ చేస్తే పన్ను చెల్లింపుదారులు తమకు అనుకూలమైన పాత లేదా కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. కానీ గడువు దాటితే తప్పనిసరిగా కొత్త పన్ను విధానంలోనే రిటర్నులు సమర్పించాల్సి ఉంటుంది. వ్యాపార, మూలధన నష్టాలను తర్వాతి ఆర్థిక సంవత్సరాలకు బదిలీ (క్యారీ ఫార్వర్డ్) చేసుకునే అవకాశాన్ని కూడా కోల్పోతారు. ఇప్పటికే రిటర్నులు దాఖలు చేసి, అందులో ఏవైనా తప్పులు దొర్లినా లేదా కొన్ని ఆదాయ వివరాలను పొరపాటున పేర్కొనకపోయినా వాటిని సరిదిద్దుకునేందుకు రివైజ్డ్ రిటర్న్ దాఖలు చేయవచ్చు. వీటికి కూడా డిసెంబర్ 31 వరకే గడువు ఉంది. ఈ సవరణ రిటర్నులను ఎన్నిసార్లయినా దాఖలు చేసుకోవచ్చు మరియు దీనికి ఎలాంటి జరిమానా ఉండదు. ఈఫైలింగ్ పోర్టల్‌లో లాగిన్ అయి ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఒకవేళ డిసెంబర్ 31 గడువును కూడా అందుకోలేకపోతే అప్‌డేటెడ్ రిటర్న్ (ఐటీఆర్‌యూ) ఒక్కటే మార్గం. అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన 48 నెలల వరకు దీన్ని దాఖలు చేయవచ్చు. అయితే, దీనికి చెల్లించాల్సిన అదనపు పన్ను, జరిమానాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఏదేమైనా, ఆలస్యమైనప్పటికీ రిటర్నులు దాఖలు చేయడం తప్పనిసరి. ఎందుకంటే రుణాలు, వీసా ప్రాసెసింగ్ వంటి వాటికి ఐటీఆర్ పత్రాలు కీలకమైన రుజువుగా పనిచేస్తాయి. రిటర్నులు దాఖలు చేయని వారికి ఆదాయపన్ను శాఖ నుంచి నోటీసులు వచ్చే అవకాశం కూడా ఉంటుంది.

## మిల్లీనియల్స్‌లో కృత్రిమ మేధ భయాలు!

**న్యూఢిల్లీ, నవంబరు 3:** దేశవ్యాప్తంగా కార్యాలయాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) వాడకం పెరుగుతున్న నేపథ్యంలో, ఉద్యోగుల్లో కొత్త ఆందోళన మొదలైంది. రానున్న మూడు నుంచి ఐదేళ్లలో ఏఐ కారణంగా తమ ఉద్యోగాలు కోల్పోతామని దేశంలోని దాదాపు 50 శాతం మంది మిల్లీనియల్స్ భయపడుతున్నట్లు గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సోమవారం ఒక నివేదిక విడుదలచేసింది. పని ప్రదేశాల్లో ఏఐ ప్రభావం, దానికి భారత ఉద్యోగులు ఎలా అలవాటు పడుతున్నారనే అంశంపై ఈనివేదిక సమగ్రంగా విశ్లేషించింది. ఆందోళనలు ఉన్నప్పటికీ, ఉత్పాదకతను, ఆవిష్కరణలను పెంచే సాధనంగా ఏఐను ఉపయోగించుకోవడానికి ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని, వారిలో సానుకూల దృక్పథం పెరుగుతోందని కూడా ఈ నివేదిక పేర్కొంది. ప్రస్తుతం దేశంలోని 54 శాతం ఉద్యోగులు పనిచేస్తున్న సంస్థలు ఏఐను పైలట్ లేదా మధ్యంతర దశలో అమలు చేస్తున్నాయని నివేదిక తెలిపింది. ఇది సాంకేతికత ఆధారిత సమర్థవంతమైన పని వాతావరణం వైపు సాగుతున్న ప్రగతిని సూచిస్తోంది. అయితే, ప్రతి పది మంది ఉద్యోగులలో నలుగురు (40శాతం) తమ ఉద్యోగాలను ఏఐ భర్తీ చేయగలదని భావిస్తున్నారు. ఈ భయం కేవలం యువతకే పరిమితం కాలేదని, అనుభవంతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ఉద్యోగులలోనూ కనిపిస్తోందని నివేదిక స్పష్టం చేసింది. మరో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఏఐ వల్ల ఉద్యోగం పోతుందని భయపడుతున్న వారిలో 40 శాతం మంది తమ ప్రస్తుత కంపెనీని విడిచి వెళ్లాలని ఆలోచిస్తున్నట్లు తేలింది. ఇది హెచ్‌ఆర్ విభాగాలకు, కంపెనీల ఉన్నత యాజమాన్యాలకు ఒక తీవ్రమైన సమస్యగా మారుతోంది. ఈ నివేదికపై గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సీఈఓ బల్బీర్ సింగ్ మాట్లాడుతూ, "సంస్థలు ఏఐ అమలులో ముందుకు సాగుతున్నప్పుడు, మానవ సామర్థ్యాలను దెబ్బతీయకుండా, వాటిని మరింత మెరుగుపరిచే వ్యూహాలను నాయకులు రచించాలి. సంస్థాగత ప్రతిఘటన, ఉద్యోగుల సంసిద్ధత ప్రస్తుతం ఎదురవుతున్న ప్రధాన అడ్డంకులని వివరించారు.



ఆసక్తికరంగా ఏఐను ఇంకా ఏమాత్రం అవలంబించని కంపెనీలలో పనిచేస్తున్న 57 శాతం మంది ఉద్యోగులు అభద్రతాభావంతో ఉన్నట్లు నివేదిక గుర్తించింది. అదే సమయంలో ఏఐ వినియోగంలో ఆధునిక దశలో ఉన్న కంపెనీలలో కేవలం 8 శాతం మంది మాత్రమే అభద్రతతో ఉన్నట్లు తేలింది. "సంస్థలు తమ కార్యకలాపాల్లో ఏఐ కోసం వాస్తవ వినియోగాలను గుర్తించి, ఆ కార్యక్రమాలలో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి. వారి నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలపై పెట్టుబడి పెట్టాలి. అప్పుడే ఈ మార్పును తట్టుకుని నిలబడగలరుని బల్బీర్ సింగ్ సూచించారు.



## టాటాట్రస్ట్ సభ్యునిగా మెహ్లీమిస్త్రీకి ఉద్వాసన

### న్యాయపోరాటానికి దిగిన మిస్త్రీ

**ముంబయి, నవంబరు 3:** టాటా గ్రూప్ దాతృత్వ సంస్థ టాటా ట్రస్ట్స్‌లో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటా అత్యంత సన్నిహితుల్లో ఒకరైన మెహ్లీ మిస్త్రీకి టాటా ట్రస్ట్స్ నుంచి తొలగించిన విషయం తెలిసిందే. టాటా గ్రూప్‌నకు చెందిన మూడు కీలక దాతృత్వ ట్రస్ట్‌లకు జీవితకాల ట్రస్టీగా మెహ్లీ మిస్త్రీని పునర్నియమించేందుకు చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించలేదు. టాటా ట్రస్ట్స్ చైర్మన్ నియోల్ టాటా, మరో ఇద్దరు ట్రస్టీలు మిస్త్రీ పునర్నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో మిస్త్రీ న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. ముంబై ఛారిటీ కమిషనర్ వద్ద కేవియట్ దాఖలు చేసినట్లు తెలిసింది. రతన్ టాటా అత్యంత సన్నిహితుల్లో ఒకరైన మెహ్లీ మిస్త్రీ 2022లో టాటా ట్రస్ట్స్‌కు ట్రస్టీగా నియమితులయ్యారు. అయితే, ఆయన మూడేండ్ల పదవీకాలం గతనెల 28తో ముగిసింది. దీంతో ట్రస్టీగా మెహ్లీ మిస్త్రీ మూడేండ్ల పదవీకాలం ముగుస్తుండటంతో ఆయన పునర్నియామకం చేపట్టారు. ఇందుకోసం అనుమతిని కోరుతూ ఇతర ట్రస్టీలకు టాటా ట్రస్ట్స్ సీఈఓ ఇటీవలే ఒక సర్క్యులర్ పంపారు. అయితే, ఈ ప్రతిపాదనను ట్రస్టీలు నోయల్ టాటా, టీవీఎస్ మోటర్ కంపెనీ చైర్మన్ ఎమిరేట్స్ వేణు శ్రీనివాసన్, రక్షణ శాఖ మాజీ కార్యదర్శి విజయ్ సింగ్‌లు వ్యతిరేకించారు. ఇదేసమయంలో సిటిబ్యాంక్ ఇండియా మాజీ సీఈవో ప్రమిత్‌ఝవేరి, ముంబైకి చెందిన న్యాయవాది డారియస్ ఖంబాట, పుణెకు చెందిన ఫిలంత్రోఫిస్ట్ జహంగీర్ హెచ్‌సీ జహంగీర్‌లు మిస్త్రీకి మద్దతు పలికారు. అయినప్పటికీ మిస్త్రీపునర్నియామకానికి ఆమోదం లభించలేదు.

## వరుస నష్టాలకు బ్రేక్

### బ్యాంకులు, రియాల్టీల మద్దతుతో సెన్సెక్స్, నిఫ్టీ ర్యాలీ

**ముంబయి, నవంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు రెండ్రోజుల వరుస నష్టాలకు సోమవారం బ్రేకులు వేశాయి. తీవ్ర ఒడుదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో చివరికి స్వల్ప లాభాలతో గట్టెక్కాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు, రియాల్టీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో నష్టాలనుంచి సూచీలు కోలుకున్నాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈసెన్సెక్స్ 39.78 పాయింట్లు లాభపడి 83,978.49 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 41.25 పాయింట్ల లాభంతో 25,763.35 వద్ద ముగిసింది. ట్రేడింగ్ ప్రారంభంలో నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్, ఆ తర్వాత కోలుకుని ఒక దశలో 84,127 గరిష్ఠ స్థాయిని కూడా తాకింది. నిఫ్టీ రోజంతా 25,700 నుంచి 25,800 పాయింట్ల శ్రేణిలో కదలాడింది. 25,66025,700 స్థాయి వద్ద బలమైన మద్దతు లభించడంతో నష్టాల నుంచి బయట పడింది. కీలక అంతర్జాతీయ గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో మార్కెట్ సానుకూలంగానే ఉందని వారు విశ్లేషించారు. సెన్సెక్స్ స్టాక్స్‌లో మారుతీ సుజుకీ 3 శాతానికి పైగా నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. టైటాన్ కంపెనీ, బీఈఎల్, టీసీఎస్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్ వంటి షేర్లు కూడా నష్టపోయాయి. మరోవైపు, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా మోటార్స్, హెచ్‌సీఎల్ టెక్ ప్రధాన లాభాల్లో కొనసాగాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.77 %, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.72 చొప్పున లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.92 % పెరిగి ర్యాలీకి నాయకత్వం వహించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా 5 % మేర లాభపడగా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా లాభాల్లో ముగిశాయి. మెటల్, రియాల్టీ సూచీలు కూడా 2% వరకు పెరిగాయి. దేశీయంగా కొత్త సానుకూల అంశాలు ఏవీ లేకపోవడంతో అధిక స్థాయిల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారని, అయినప్పటికీ కొన్ని రంగాలలో కొనుగోళ్ల మద్దతుతో మార్కెట్లు గ్రీన్‌లో ముగిశాయని నిపుణులు అభిప్రాయపడ్డారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.